అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 04-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

31 నుంచి పార్లమెంట్ సమావేశాలు



తొలిరోజు పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే

- ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- కొత్త పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి ప్రసంగం

వివరాలు 5లో..

సంపుటి : 9 సంచిక : 4 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

సంఘర్ష్ యాత్ర షురూ

రవాణా రంగ సమస్యలపై ఖమ్మం కాలువ ఒడ్డున ప్రారంభం

- ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ నాయకులకు స్వాగతం
- యాత్రలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. వీరయ్య, పి.శ్రీకాంత్
- జీపు యాత్రను ప్రారంభించిన సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ కార్పొరేషన్

రవాణారంగ కార్మికుల పరిస్థితుల్లో మార్పులు, సంక్షేమ బోర్డు స్థాపన, పెంచిన ఫైన్లను తగ్గించాలని, అనువైన స్థలాల్లో అడ్డాలను ఏర్పాటు చేయాలనే.. డిమాండ్లతో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ) ఆధ్వర్యంలో రవాణారంగ కార్మికుల సంఘర్ష్ (జీపు) యాత్రను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఖమ్మం కాల్వొడ్డులో మంగళవారం ప్రారంభించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. వీరయ్య, పి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఇక్కడ ప్రారంభమైన యాత్ర జనవరి 11న సంగారెడ్డిలో ముగుస్తుందన్నారు. 12 లక్షల మందికి పైగా పనిచేస్తున్న రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే చిన్న ప్రమాదం జరిగినా సహాయం అందదన్నారు. ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ఆలిండియా కమిటీ 2006లో అప్పటి ప్రధానికి ఇచ్చిన విపతిపత్రం మేరకు 'వి.వి. గిరి నేషనల్ ఇనిస్టిట్యూట్' రవాణారంగ కార్మికుల్లో అధ్యయనం చేసి 1,200 పేజీల నివేదికను 2007లోనే ప్రభుత్వానికి నివేదించిందని తెలిపారు. దేశవ్యాప్త సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ఒక్క కార్మికుడు పనిచేస్తున్న చోట కూడా ఆ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నదన్నారు. తెలంగాణలో కూడా ఆ తరహా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం రవాణా రాష్ట్రాల పరిధిలో ఉన్నదని, కానీ కేంద్ర ప్రభుత్వం ఎం.వి. యాక్ట్-2019ని తీసుకువచ్చి, మొత్తం రవాణారంగాన్ని తన పరిధిలోకి తీసుకుంటున్నదని చెప్పారు. కేంద్రం పర్మిట్స్ సరళతరం చేస్తే ప్రమాదాల రేటు ...5లో

అబద్ధాల పాలన గణాంకాల గారడీ..

సంఘటిత రంగంలో ఉద్యోగాలు పెరిగాయంటూ మోడీ సర్కార్ ప్రచారం

- ఈపీఎఫ్‌వో నెలవారీ 'పే రోల్' గణాంకాల ఆధారంగా వెల్లడి
- నెలవారీ కాదు.. వార్షిక డేటాతో వాస్తవాలు తెలుస్తాయి : ఆర్థిక నిపుణులు
- 2019-20లో చందాదారులు 4.92 కోట్లమంది
- 2021-22లో ఈపీఎఫ్‌వో చందాదారులు 4.63కోట్లమంది
- తగ్గుదల 5.3శాతం



ఈపీఎఫ్‌వో చందాదారుల సంఖ్య పెరిగింది.. చూశారా? దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతోంది.. అని మోడీ సర్కార్ నిస్సిగ్గిగా 'గణాంకాల్ని వక్రీకరిస్తోంది'. నెలవారీ ఈపీఎఫ్‌వో పే రోల్ సంఖ్యను ఆధారంగా చేసుకొని నిరుద్యోగ సమస్య తగ్గుతోందని కేంద్రం నమ్మించడానికి సిద్ధమైంది. ఎన్నికలకు ముందు మాటల గారడీతో ప్రస్తుత పాలకులు కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. పాలనలోనూ అదే ఒరవడితో ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఉద్యోగాలు పోతున్నాయి. నిరుద్యోగ సమస్య పరిష్కరించరా? అని ప్రతిపక్ష నాయకులు మోడీ సర్కార్‌ను నిలదీస్తున్నారు. దీనిని ఎదుర్కొనేందుకు 'ఈపీఎఫ్‌వో' పే రోల్‌ను కేంద్రం అడ్డుపెట్టుకుంటోంది.

న్యూఢిల్లీ : ఈపీఎఫ్‌వో చందాదార్లు, యాజమాన్యాల కంట్రిబ్యూషన్‌పై కేంద్రం మొదట అంచనాలు విడుదల చేస్తోంది. అటు తర్వాత అనేకమార్లు ఆ గణాంకాల్ని సవరిస్తోంది. ఉదాహరణకు మే 2021 అంచనాలకు, జులై 2021లో సవరింపులు విడుదలవుతున్నాయి. ఇదీ కేంద్రంలోని పాలకులు చేస్తున్న 'గణాంకాల గారడీ'. ముందు విడుదల చేసిన గణాంకాలతో ప్రజల్ని పాలకులు మభ్య పెడుతున్నారనేది ఇక్కడ స్పష్టంగా తెలుస్తోంది. ఏప్రిల్‌లో విడుదల చేసిన గణాంకాల్లో క్రితం నెలలకు సంబంధించి 11 సవరింపులు వేశారు. మే నెలలో 10 సవరింపులు, జూన్‌లో 9 సవరింపులు చేశారు. ఇలా ఆర్థిక సంవత్సరం మార్చి ముగిసే వరకూ గణాంకాల్ని సవరించుకుంటూ పోతున్నారు. దీంతో ఈ గణాంకాలపై విశ్వసనీయత దెబ్బతిన్నదని 'సీఎంఐఈ' ఎండీ, సీఈవో మహేశ్ వ్యాస్ తెలిపారు.

మూతపడుతున్న సంస్థలు

కరోనా తర్వాత రెండేండ్లలో ఉపాధిరంగంలో ఎన్నో సంస్థలు మూతపడ్డాయని ఈపీఎఫ్‌వో గణాంకాల్ని ప్రస్తావిస్తూ ఆంగ్ల దినపత్రిక ఒకటి వార్తాకథనం రాసింది. ఉద్యోగుల ఈపీఎఫ్‌వోకు యాజమాన్యాల తరఫున కంట్రిబ్యూషన్ అందుతుంది. కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్న యాజమాన్యాల సంఖ్య 2019-20లో 6,60,204 ఉండగా, 2021-22నాటికి ఆ సంఖ్య 5,91,184కు తగ్గింది. దాదాపు 10.5శాతం సంస్థలు మూతపడ్డాయని వార్తాకథనం విశ్లేషించింది. ఈపీఎఫ్‌వో నెలవారీ డాటాకు..వార్షిక డాటాకు పొంతన ఉండటం లేదనీ ఆ వార్తా కథనం ఆరోపించింది. ప్రతినెలా చందాదార్ల సంఖ్య పెరిగితే, రెండేండ్లలో చందాదార్ల సంఖ్య కూడా రెండు కోట్లు పెరగాలి. కానీ పార్లమెంట్‌లో విడుదల చేసిన నివేదిక ప్రకారం చందాదార్ల సంఖ్య 26లక్షలు తగ్గింది.

గణాంకాల్ని మార్చితే పోలా?

నిరుద్యోగం, ఉపాధి..ఇవి రెండూ నేడు దేశాన్ని తీవ్రంగా వేధిస్తున్న ప్రధాన సమస్యలు. మోడీ సర్కార్ కరోనా సంక్షోభ సమయంలో ఏకపక్షంగా చేపట్టిన లాక్‌డౌన్, కరోనా నియంత్రణ చర్యల ఫలితంగా ఎన్నో కోట్లమంది రోడ్డున పడ్డారు. ప్రయివేటు రంగంలో ఉన్న ఉద్యోగాలు పోయాయి. అటు తర్వాత దేశంలో ఆర్థికరంగం మాంద్యంలోకి కూరుకుపోయింది. పోయిన ఉద్యోగాలు మళ్లీ రాలేదు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు మోడీ సర్కార్ ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. సంఘటిత రంగంలో ఎంతమంది పనిచేస్తున్నారు? వారి వేతనాలు ఎంతున్నాయి? అనేది అంచనావేసేందుకు 'ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్' (ఈపీఎఫ్‌వో)ను ఒక సూచికగా తీసుకుంటారు. ఈపీఎఫ్‌వో పే రోల్ డాటా 2018 వరకు వార్షిక పద్ధతిలో విడుదలయ్యేది. 2018 నుంచి నెలవారీగా విడుదల చేస్తూ వస్తున్నారు.

నెలవారీ గణాంకాలతో మోసం

సీఎంఐఈకు చెందిన మహేశ్ వ్యాస్ ...5లో

మహిళా భాగస్వామ్యంతోనే విజ్ఞానరంగంలో సాధికారత : ప్రధాని మోడీ





న్యూఢిల్లీ : మహిళల భాగస్వామ్యంతో విజ్ఞాన రంగం సాధికారతను సాధిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. వైజ్ఞానిక పరిశోధనల్లో మహిళల ప్రమేయం, ప్రాముఖ్యత పెరగడమే సమాజ, శాస్త్ర పురోగతికి ప్రతిబింబమని అన్నారు. 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్‌సీ) సమావేశంలో ప్రధాని మోడీ మంగళవారం వర్చువల్‌గా పాల్గొన్నారు. సైన్స్, రీసెర్చ్‌లకు నూతన ఉత్తేజం ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రయోగశాల నుంచి క్షేత్రస్థాయికి తీసుకువెళ్లినపుడే ఫలవంతమవుతాయని అన్నారు. ఈ రోజు భారత్ స్టార్టప్‌లలో మొదటి మూడు దేశాల్లో ఒకటని ప్రశంసించారు. 2015లో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ స్థానంలో ఉన్న భారత్... 2022లో 40 స్థానానికి ఎగబాకిందని గుర్తుచేశారు. దేశాన్ని ఆత్మనిర్భర భారత్‌గా మార్చడంలో సైన్స్ ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు.

భారత దేశం వైజ్ఞానిక రంగంలో అగ్రదేశాలలో ఒకటిగా దూసుకుపోతుందనీ, రాబోయే 25 ఏండ్లలో భారత్ ఏ స్థానంలో ఉంటుందో అంచనావేయలేమని అన్నారు. దేశానికి సేవ చేయాలనే దఢ సంకల్పంతో పాటు సైన్స్‌పై ఉన్న ఆసక్తిని కూడా జతచేస్తే... అద్భుతమైన ఫలితాలు వస్తాయని సూచించారు.

గ్రామాల్లో కంటి పరీక్షల క్యాంపులు

నిర్వహణ తేదీలు తెలిపేలా రేషన్ షాప్స్, పంచాయతీ ఆఫీసుల వద్ద బోర్డులు

- ఈ నెల 12లోగా జిల్లాల్లో సమావేశాలు పూర్తి చేయాలి
- పంచాయతీ, మున్సిపల్ ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలి : మంత్రి హరీశ్‌రావు
- కంటి వెలుగు క్యాంపుల వివరాల బుక్‌లెట్ అవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరంచేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరి భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని ఆదేశించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా స్థానిక సంస్థలు, ఇతర ప్రజా ప్రతినిదులందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల్లోని అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలనీ, ఎక్కడా నిర్లక్ష్యం ...2లో

మరోమారు బీజేపీ వస్తే..

రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం పదాలు మాయం

- వామపక్షాల పోరాట ఫలితమే సంక్షేమపథకాలు
- సమస్యలపై నిరంతరం స్పందించే గొప్పవిధానమే కమ్యూనిజం : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / సిరిసిల్లటౌన్

దేశాన్ని మతోన్మాదంగా మారుస్తున్న బీజేపీ మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగంలోని పీఠిక నుంచి సెక్యులరిజం, సోషలిజం పదాలు మాయం అవుతాయని రాష్ట్ర ...5లో

సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం

- మహనీయుల చరిత్రను అధ్యయనం చేయాలి : ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి చీఫ్ గార్డెనర్ వై సత్యనారాయణ



వివరాలు 5లో..

అదే ధర.. అక్కడే ఊగిసలాట!

నెలలు గడుస్తున్నా పత్తి ధరలో కనిపించని మార్పు

- ప్రయివేటు కంటే తక్కువగానే నిర్ణయించిన సీసీఐ
- ఇండ్లల్లోనే పత్తి నిల్వలు
- కాలయాపనతో అన్నదాతల్లో ఆందోళన



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పత్తి పంట దిగుబడితోపాటు ధర సైతం అమాంతం పడిపోయింది. మొదట్లో కొంత ఆశాజనకంగా ఉన్న పత్తి ధర... ఆ తర్వాత ఊగిసలాడుతున్నది. కొద్దిరోజుల తర్వాతైనా ధర పెరగకపోతుందా అని రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ నెలలు గడుస్తున్నా ధరలో ఏమాత్రం పెరుగుదల లేకపోవడంతో రైతుల ఇండ్లల్లోనే పత్తి నిల్వలు పేరుకుపోయాయి. పత్తి పైరు చివరి దశకు వచ్చినా ధర పెరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. క్వింటాళ్ల కొద్దీ పత్తిని ఇంట్లో నిల్వ చేసుకొని ఇబ్బందులు పడుతున్నారు. ప్రయివేటులో ధర లేకపోవడం.. సీసీఐ వాణిజ్య కొనుగోళ్ల రంగంలోకి దిగినా ఎలాంటి ప్రయోజనమూ కనిపించడం లేదు. ప్రయివేటు ధర కంటే తక్కువగానే నిర్ణయిస్తున్న సీసీఐ వ్యవహారంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు వ్యాపారులు, సీసీఐ అధికారులు కుమ్మక్కు కావడంతోనే ధరలో ఎలాంటి మార్పులూ ఉండటం లేదని రైతు సంఘాల నేతలు, రైతులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాన పంట పత్తి. దీనికి మార్కెట్‌లో మంచి ధర వస్తేనే రైతులకు ప్రయోజనం. కానీ ...5లో



ప్రాజెక్టులకు తొందరగా అనుమతులివ్వాలి...

గోదావరి, కావేరి నదుల అనుసంధానానికి వ్యతిరేకం కాదు

- పోలవరం బ్యాక్‌వాటర్‌పై సర్వే చేయాలి : స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్
- గోదావరిపై శాస్త్రీయ అధ్యయనం చేయాలి : ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి
- వాడివేడిగా జీఆర్ఎంబీ భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నది యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) చైర్మెన్ ఎంకే సింగ్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం మంగళవారం వాడీవేడీగా జరిగింది. ఆయా అంశాలపై తెలంగాణ, ఏపీ అధికారులు తమ తమ వాదనలు గట్టిగా వినిపించారు. భేటికి తెలంగాణ ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ కుమార్, తెలంగాణ ఈఎన్సీ సి.మురళీధర్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి, ఇతర నీటిపారుదల శాఖ అధికారులు హాజరయ్యారు. గోదావరి నదిపై గూడెం, మొండికుంట ప్రాజెక్టుల డీపీఆర్‌లు, సీడ్ మనీ, టెలీమెట్రిల ఏర్పాటు, బోర్డు ఉద్యోగులు తదితర అంశాలపై చర్చించారు. భేటీ అనంతరం సాగునీటి శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ బోర్డు మీటింగ్‌లో పలు అంశాలపై చర్చ జరిగిందన్నారు. ప్రాజెక్టుల డీపీఆర్‌లు స్టడీ చేస్తారనీ, ఆంధ్రప్రదేశ్‌తో ఇంటర్ స్టేట్ జల వివాదాలున్నాయనీ, వాటిని సీడబ్ల్యూసీ పరిశీలిస్తున్నదన్నారు. తెలంగాణ ప్రాజెక్టులను ఏపీ అంగీకరించదనీ, సహజంగానే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నదన్నారు. మొండికుంట వాగు, గూడెం ప్రాజెక్టుల డీపీఆర్‌లు చర్చ జరిగిందనీ, సాంకేతిక అనుమతుల విషయంలో ఏపీ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నదన్నారు. అయితే, ఇవాళ్టి మీటింగ్‌లో క్లియరెన్స్ వస్తుందని భావిస్తున్నట్టు చెప్పారు. గోదావరిలో తెలంగాణకు 900 టీఎంసీల వాటా ఉందంటూ ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారనీ, గోదావరిలో నీటి లభ్యత ఎక్కువని, మూడు వేల టీఎంసీల మేర అధికంగా నీరు ఉందని తెలిపారు. ప్రాజెక్టుల ఖర్చు పెరుగుతున్నదనీ, తొందరగా అనుమతులు ఇస్తే పనులు పూర్తి చేస్తామన్నారు. గోదావరి విషయంలో టెలీమెట్రిక్ విధానాన్ని ఏర్పాటుచేస్తామని చెబుతున్నారనీ, ఆ విషయంలో తమకు అభ్యంతరం లేదన్నారు. కృష్ణాలో శ్రీశైలం నుంచి దొడ్డిదారిన ఏపీ నీటిని తరలిస్తున్నదనీ, అక్కడ కూడా టెలీమెట్రీలు ఏర్పాటుచేయాలని డిమాండ్ ...5లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఆర్థిక వ్యవస్థకు పీఎస్‌యూలే అండ

సర్కార్ ఖజానాకు రూ.5 లక్షల కోట్లు

- అదరగొట్టిన లాభాలు
- డివిడెండ్‌లోనూ 58% వృద్ధి
- 2021-22లో మెరుగైన ప్రగతి..
- ప్రభుత్వ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థలు దన్నుగా నిలిచాయి. లాభాలను ఆర్జించడంతో పాటుగా డివిడెండ్ చెల్లింపులు, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో మెరుగైన ప్రగతని కనబర్చాయి. ఓఎన్‌జీసీ, ఇండియన్ ఆయిల్, పవర్ గ్రిడ్, సెయిల్ కంపెనీలు అధిక లాభాలు సాధించి.. మెరుగైన ప్రగతిని కనబర్చిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 2021-22లో ఈ నాలుగు కంపెనీల నిర్వహణ నికర లాభాలు ఏకంగా రూ.2.49 లక్షల కోట్లుగా నమోదయ్యాయని ప్రభుత్వ సర్వేలో వెల్లడయ్యింది. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరంలో రూ.1.65 లక్షల కోట్ల లాభాలు నమోదయ్యాయి. కాగా.. 2021-22లో నష్టాల్లోని పలు సిపిఎస్‌ఇల నికర నష్టాలు రూ.15వేల కోట్లకు తగ్గాయి. 2020-21లో వీటి నష్టం రూ.23 వేల కోట్లుగా నమోదయ్యింది. దీంతో పోల్చితే గడిచిన ఆర్థిక సంవత్సరంలో నష్టాలు 37.82 శాతం తగ్గాయి. ముఖ్యంగా బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్, ఎయిర్ ఇండియా అసెట్ హోల్డింగ్, ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్, అలయన్స్ ఎయిర్ ఏవియేషన్ సంస్థలు నష్టాలు నమోదు చేశాయి.

2021-22లో మొత్తం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు స్థూల రెవెన్యూ రూ.31.95 లక్షల కోట్లకు ఎగిసింది. ఇంతక్రితం ఏడాది 2020-21లో రెవెన్యూ రూ.24.08 లక్షల కోట్లుగా ఉంది. ఇదే ఏడాది రూ.73వేల కోట్ల డివిడెండ్‌ను ప్రకటించగా.. గడిచిన 2021-22లో 57.58 శాతం పెరుగుదలతో రూ.1.15 లక్షల కోట్ల డివిడెండ్‌ను అందించాయి. మొత్తం రెవెన్యూలో పెట్రోలియం, ట్రేడింగ్, మార్కెటింగ్, విద్యుత్ ఉత్పత్తి కంపెనీల వాటా 69.08 శాతంగా ఉండటం విశేషం. అన్ని సీపీఎస్‌ఈల నికర లాభాలు 2020-21లో రూ.1.89 లక్షల కోట్లుగా ఉండగా.. గడిచిన 2021-22లో రూ.2.64 లక్షల కోట్లకు పెరిగాయి. పెట్రోలియం (రిఫైనరీ మరియు మార్కెటింగ్), ముడి చమురు, రవాణా, లాజిస్టిక్స్ విభాగాల మెరుగైన పనితీరు కారణంగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరగడానికి దోహదం చేశాయని ఈ సర్వే పేర్కొంది. తయారీ, ప్రాసెసింగ్, ఉత్పాదక, మైనింగ్ రంగాలు మెరుగైన ప్రగతిని కనబర్చాయి. 2021-22లో సీపీఎస్‌యూలు అన్నీ కలిసి ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్ డ్యూటీ, కార్పొరేట్ పన్ను, కేంద్ర ప్రభుత్వ రుణాలపై వడ్డీ, డివిడెండ్‌లు, ఇతర సుంకాలు, పన్నుల రూపంలో మొత్తంగా రూ.5.07 లక్షల కోట్లు అందించాయి. ఈ రూపంలో 2020-21లో రూ.4.97 లక్షల కోట్ల మొత్తాన్ని కేంద్రానికి ముట్టజెప్పాయి.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ ఒమన్ రిఫైనరీస్ లిమిటెడ్, చెన్నయ్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కేంద్ర ఖజానాకు అత్యధికంగా పన్నులు అందిస్తున్న మొదటి ఐదు సంస్థల్లో టాప్‌లో ఉన్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లోనూ పీఎస్‌యూలు ముందంజలో ఉన్నాయి. 2021-22లో పీఎస్‌యూలు సీఎస్ఆర్ కింద రూ.4,600 కోట్లు వ్యయం చేశాయి. ఇంతక్రితం ఏడాది 2020-21లో రూ. 4,483 కోట్లు వితరణ చేశాయి. సీఎస్ఆర్ సేవల్లో ఓఎన్‌జీసీ, ఎన్‌టీపీసీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్ఎండీసీ, పవర్ గ్రిడ్‌లు టాప్‌లో ఉన్నాయి.

మహారాష్ట్రలో విద్యుత్ సమ్మెకు సంపూర్ణ మద్దతు

- సీఐటీయూ ప్రకటన



న్యూఢిల్లీ : మహారాష్ట్రలో విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలో 86వేల మందికి పైగా ఉన్న ఉద్యోగులు, కార్మికులు నేటి అర్ధరాత్రి నుంచి 72 గంటలపాటు సమ్మెకు దిగారు.

విద్యుత్ ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా తలపెట్టిన ఈ సమ్మెకు మద్దతు పలుకుతున్నామని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదానీ గ్రూప్ ప్రవేశపెట్టిన హేయమైన పన్నాగాలకు మహారాష్ట్ర విద్యుత్ బోర్డు బలవుతోందని, దాంతో సమ్మెకు వెళ్లటం తప్ప కార్మికులకు మరో మార్గం లేదని తపన్‌సేన్ అన్నారు.

మహారాష్ట్ర విద్యుత్ రంగ వ్యాపారంలో సగం వాటాను పొందాలనే లక్ష్యంతో టొరంటో పవర్, టాటా పవర్ అడుగులు వేస్తున్నాయి. మొత్తంగా విద్యుత్ రంగంపై అన్ని వైపుల నుంచి దాడులు మొదలయ్యాయి. ప్రయివేటీకరణ కొనసాగితే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 2.8 కోట్ల మంది విద్యుత్ వినియోగదార్లు అదానీ కంపెనీ సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఎంతోమంది రైతులు, గ్రామీణ పేదలపై తీవ్ర ప్రభావం పడుతుందని సీఐటీయూ ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర విద్యుత్ బోర్డ్ నిర్దేశించిన సగటు టారిఫ్ కన్నా ఎక్కువ అదానీ ఎలక్ట్రిసిటీ టారిఫ్ వసూలు చేస్తుందని తెలిపింది. దీనిని అడ్డుకునేందుకు కార్మికులు, ఉద్యోగులు ఐక్య సంఘటనగా ఏర్పడి సమ్మెకు పిలుపునిచ్చారని, వారిపై మహారాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు దిగటం దారుణమని పేర్కొంది. సమ్మెలో పాల్గొంటున్న కార్మికులకు సీఐటీయూ అండగా నిలబడుతుందని తెలిపింది.

వేతనాల కోసం మెట్రో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

- ఐదేండ్లుగా వేతనాలు పెంచడం లేదని ఆవేదన
- విధులు బహిష్కరించి మెట్రో స్టేషన్ల ఎదుట నిరసన
- ఎల్బీనగర్-మియాపూర్ స్టేషన్‌లో టిక్కెటింగ్ వ్యవస్థపై సమ్మె ఎఫెక్ట్
- ఉద్యోగులతో హెచ్ఎంఆర్ మేనేజ్‌మెంట్ చర్చలు.. సమ్మె తాత్కాలిక విరమణ



నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్ టికెట్ కౌంటర్లలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు వేతనాల కోసం రోడ్డెక్కారు. ఐదేండ్లుగా వేతనాలు పెంచడం లేదని ఎల్బీనగర్-మియాపూర్ కారిడార్‌లోని మెట్రో స్టేషన్లలో సమ్మె చేపట్టారు. టికెటింగ్ ఉద్యోగుల ఆందోళనతో మెట్రో స్టేషన్‌లోని టికెటింగ్ వ్యవస్థపై కొన్ని గంటలపాటు సమ్మె ప్రభావం పడింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులు కొంతకాలంగా తమకు సరైన జీతభత్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. దాదాపు ఐదేండ్లుగా 11 వేల రూపాయల వేతనం మాత్రమే కంపెనీ ఇస్తోందని.. 15 వేల నుంచి 18 వేల రూపాయల వరకూ వేతనం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగంలో సరైన సమయం లేదని.. ఒకరు ఉద్యోగం చేస్తుంటే మరొక రిలీవర్ సరైన సమయానికి రాకపోయినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం భోజనం చేయడానికి కూడా సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు. వేతనాలు పెంచే వరకు విధులకు హాజరవ్వబోమని, దీనిపై కాంట్రాక్ట్ ఏజెన్సీ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు కలగజేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

మరోవైపు సిబ్బంది ఆందోళనపై కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థ కియోలిస్ ప్రతినిధులు స్పందించారు. టికెటింగ్ సిబ్బంది ఆరోపణలు అవాస్తవమని చెప్పారు. ట్రైన్ ఆపరేషన్ నిలిపివేసేందుకే సిబ్బంది విధుల్లోకి రాలేదన్నారు. సమయం ప్రకారమే మెట్రో రైళ్లు నడుస్తున్నాయని చెప్పారు. ఆందోళన చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. చర్చలు జరుపుతామని హామీ ఇచ్చినా టికెటింగ్ స్టాఫ్ ఆందోళన కొనసాగించారు.

దీంతో కియోలిస్ ప్రతినిధులు అమీర్‌పేట మెట్రోస్టేషన్‌లో వారితో చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన అనంతరం మెట్రో టికెటింగ్ సిబ్బంది మాట్లాడుతూ.. తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నామని.. మరోసారి చర్చలకు రావాలని యాజమాన్యం కోరిందని చెప్పారు. ప్రధానంగా వేతనాలు పెంచాలని తాము డిమాండ్ చేశామన్నారు. మరోసారి కియోలిస్ ప్రతినిధులతో చర్చించిన తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు. యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు.

టిక్కెటింగ్ సిబ్బంది ఆందోళన సహేతుకం కాదు
హెచ్ఎంఆర్ మేనేజ్‌మెంట్ ప్రకటన

మెట్రో రైల్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తూ ఉద్యోగులు సమ్మె చేపట్టడంపై హైదరాబాద్ మెట్రో రైలు(హెచ్ఎంఆర్) మేనేజ్‌మెంట్ స్పందించింది. కాంట్రాక్టింగ్ ఏజెన్సీ కింద పనిచేస్తున్న కొంతమంది టిక్కెటింగ్ సిబ్బంది సమ్మె సహేతుకం కాదని, ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కలిగించారని చెప్పింది. తమ స్వార్థ ప్రయోజనం కోసం తప్పుడు సమాచారం, పుకార్లను సైతం వ్యాప్తిచేస్తున్నారని వెల్లడించింది. సమ్మెపై వాదనలు తప్పని తెలిపింది. వారిపై కఠిన చర్యలను తీసుకోవాల్సిందిగా హెచ్ఎంఆర్ మేనేజ్‌మెంట్ కోరుతోందని వెల్లడించింది. సిబ్బందికి తగిన వసతులు, ప్రయోజనాలను మేనేజ్‌మెంట్ అందిస్తుందని, వారు మరింతగా ఏమి కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు తగిన చర్యలు జరపనున్నట్టు మేనేజ్‌మెంట్ ఒక ప్రకటన విడుదల చేసింది.

క్వింటాల్ పత్తికి రూ.12వేలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

క్వింటల్ పత్తికి రూ.12వేలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడు శోభన్ డిమాండ్ చేశారు. మార్కెట్లలో దోపిడీ అరికట్టాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. గత వారం రోజులుగా మార్కెట్లలో క్వింటాల్ పత్తికి రూ. 7వేలకు తగ్గించడం ద్వారా మధ్య దళారులు విపరీతంగా లాభాలు పొందుతున్నారని చెప్పారు. కనీసం మద్దతు ధర రూ. 6380 ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ ధరలను బట్టి ఈసారి రూ. 9,800లకు అక్కడ అమ్మకాలు సాగాయని చెప్పారు. అక్కడ మార్కెట్లో ఇప్పటికీ అదే ధర కొనసాగుతుందని వివరించారు. రాష్ట్రంలో వ్యాపారులు మిలాఖత్ అయి ధరను రూ. 7వేలకు తగ్గించారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పేరు చెప్పి రైతులను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారనీ, అధిక వర్షాలతో ఎనిమిది లక్షల ఎకరాలలో పత్తి పంట పూర్తిగా దెబ్బ తిన్నదని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒక క్యాండీ దూది ధర రూ. 90వేలుగా ఉందన్నారు. ఒక కిలో దూది ధర రూ 265గా ఉందని తెలిపారు. ఇక్కడ మాత్రం కిలో దూది ధర రూ. 150కు మించి ఇవ్వడం లేదన్నారు. ఈ క్రమంలో పత్తిని సీసీఐ కొనుగోలు చేసి, అంతర్జాతీయ మార్కెట్ ధరలను చూస్తే ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఈసారి రైతులు బాగా దివాళా తీశారని తెలిపారు. ఇలాంటి స్థితిలో వాళ్లకు ధరలు తగ్గిస్తే అప్పులపాలై ఆత్మహత్యలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి రైతుకు బోనస్‌ను ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలనీ, లేకపోతే రైతాంగాన్ని కదిలించి ఆందోళన, పోరాటాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

విద్య.. ప్రయివేటీకరణ కాకుండా చూడాలి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ- గోవిందరావుపేట/ములుగు

విద్య ప్రయివేటీకరణ కాకుండా చూడాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.మంగళవారం ములుగు జిల్లా ములుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధన ఉపకరణాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంఈఓ గొంది దివాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. బోధనో పకరణాలు విద్యా బోధనలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయివేటుకు దీటుగా సకల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ బోధనోపకరణాల కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని గుర్తించి బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లవడియా లక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి ప్రధానోపాధ్యా యులు రాజేశ్వరరావు కాంతారావు ఖలీల్ జ్యోతి మండల కో ఆప్షన్ సభ్యుడు బాబర్ ఎమ్మార్సీలు విష్ణు రజిత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు ఐక్య ఉద్యమాలు చేయాలి

ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేసి సాధించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన డైరీ, క్యాలండర్‌ను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏండ్లుగా పరిష్కారం కానీ విద్యారంగ సమస్యలు, నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం డీఈఓ పాణినీ మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ డైరీ.. ఉపాధ్యాయులకు కరదీపిక లాంటిదన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొప్ప సమ్మారావు, రెడ్డి వాసుదేవరెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కంటి పరీక్షల క్యాంపులు

(మొదటిపేజీ తరువాయి)

వహించకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. కంటి వెలుగు సన్నద్ధతపై మంగళవారం మంత్రుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు జగదీష్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సీఎస్ సోమేష్ కుమార్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, టీఎస్ఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతా మహంతి, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల నుంచి ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు, పంచాయతీ, మున్సిపల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపుల నిర్వహణ ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో అవసరం ఉన్న వారందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహిస్తు న్నట్టు చెప్పారు. పరీక్షలతో పాటు ఉచితంగా, మందులు, కండ్లద్దాలు ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లాల్లో ప్రభావవంతంగా నిర్వహించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వంద పని దినాల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం 1,500 బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు క్యాంపులు నిర్వహణ ఉంటుందన్నారు. మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఒక అప్టో మెట్రిస్ట్, ఒక సూపర్ వైజర్, ఇద్దరు ఏఎన్ఎం, ముగ్గురు ఆశా, 1 డీఈవో పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఇందులో 30 లక్షల రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఉంటాయని, కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే అవసరమైన అద్దాలు ఆయా జిల్లాలోకి పంపిణీ చేస్తామని తెలిపారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లోపే ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఈనెల 12లోగా అన్ని జిల్లాల్లో మంత్రుల నేతృత్వంలో కంటి వెలుగు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లోనూ షెడ్యూల్‌ను పూర్తి చేయాలని కోరారు. రేషన్ షాపుల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో క్యాంప్స్ నిర్వహణ తేదీలు ప్రచురించాలని ఆదేశించారు. మండల, జిల్లా, పురపాలక సంఘం మీటింగ్‌లలో కంటి వెలుగుపై చర్చించి ప్రజా ప్రతినిధులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలన్నారు.

స్త్రీ, శిశు సంక్షేమ అధికారి పోస్టులకు పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో స్త్రీ, శిశు సంక్షేమ అధికారి పోస్టుల భర్తీకి మంగళవారం నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 17 జిల్లాల్లో 75 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ పోస్టులకు 19,812 మంది దరఖాస్తు చేసుకుంటే, 16,763 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -1 పరీక్షకు 11,274 (56.90 శాతం) మంది, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 పరీక్షకు 11,499 (58. 04 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. ఈ పరీక్షను టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్ధన్‌రెడ్డితోపాటు సభ్యులు పర్యవేక్షించారని తెలిపారు.

వెబ్‌సైట్‌లో సూపర్‌వైజర్ అభ్యర్థుల హాల్‌టికెట్లు

రాష్ట్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టులకు ఈనెల ఎనిమిదిన రాతపరీక్ష నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాల్‌టికెట్లను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 181 ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టులకు గతేడాది ఆగస్టు 27న నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల ఎనిమిదిన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్ష ఉంటుందని వివరించారు. హాల్‌టికెట్ల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వరద బాధితులకు సాయమేది?:వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గోదావరి వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహాయం అందించక పోవడంపై ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్‌ను వైఎస్ఆర్ టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అకాల వర్షాలకు గోదారి ఉగ్రరూపం దాల్చినప్పుడు, 26వేల కుటుంబాలు, లక్షల ఎకరాల పంటలు నీటి మునిగాయని గుర్తు చేశారు. వరద బాధితులకు రెండు వేల ఇండ్లు, గోదావరి కరకట్టకు వెయ్యి కోట్లు, ములుగు జిల్లాకు రూ.2.50కోట్లు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రూ.2.30కోట్లు కేటాయిస్తున్నట్టు సీఎం అప్పట్లో వాగ్దానం చేశారని తెలిపారు. ఇది జరిగి ఆర్నెలయియినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు.

సామాజిక చైతన్యమూర్తి సావిత్రీబాయి పూలే

- సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా హక్కులను సాధించడం ద్వారానే మానవ హక్కుల సాధన సంపూర్ణమవుతుందనే విశ్వాసంతో జీవితాంతం పోరాడి.. ఆ దిశగా భావజాలవ్యాప్తిని కొనసాగించిన సామాజిక చైతన్యమూర్తి సావిత్రీబాయి పూలే అని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు తెలిపారు. సోమవారం ఆమె జయంతి సందర్భంగా భారత జాతికి ఆ మహనీయురాలు అందించిన సామాజిక సమానత్వ జ్ఞానాన్నీ, చారిత్రక కృషిని సీఎం స్మరించుకున్నారు. కుల, లింగ వివక్షలతో కూడిన విలువలు, మూఢ విశ్వాసాలతో కునారిల్లుతున్న నాటి సమాజాన్ని, సమ సమాజం దిశగా నడిపించేందు కోసం సావిత్రీబాయి తన జీవితాన్నే ధారపోసారని పేర్కొన్నారు. ఈ క్రమంలో భర్త జ్యోతిరావు పూలే ఆమెకు అందించిన ప్రోత్సాహం మహోన్నతమైందని వివరించారు. వారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నివాళలర్పించారు.

అణగారిన వర్గాల కోసం విశేష కృషి మంత్రి గంగుల

సమాజంలో అణగారిని వర్గాల కోసం సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఆమె 192వ జయంతి సందర్భంగా మంత్రి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిభాపూలే ఆశయాలను అనుసరిస్తూ ఆమె స్త్రీ సాధికారత కోసం ఎనలేని కృషి చేసారని స్మరించుకున్నారు.

సావిత్రిబాయి స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలి

- ప్రయివేటు టీచర్లు, లెక్చరర్లకు టీపీటీఎల్ఎఫ్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ప్రయివేట్ టీచర్లు, లెక్చరర్లు హక్కులను సాధించుకోవాలని తెలంగాణ ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) కన్వీనర్ ఎ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సావిత్రి బాయి 192వ జయంతి ఉత్సవాలను టీపీటీఎల్ఎఫ్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని బర్కత్‌పురాలోని రెడ్డి ఉమెన్స్ కాలేజ్‌తోపాటు చిక్కడపల్లిలోని న్యూ ఎరా కాలేజ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ అచ్యుతా దేవి మాట్లాడుతూ దేశంలో మహిళలకు మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి చదువు లేని వాళ్ళకు చదువు విలువను చెప్పిన గొప్ప వీరవనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. బడి నుండి బహిష్కరణకు గురైన బలహీన వర్గాలకు, దళితులకు పాఠశాల పెట్టి చదువే ఆయుధంగా అందించిందని గుర్తు చేశారు. ఇంగ్లీష్ విద్య ప్రాముఖ్యతను గుర్తించి శూద్రులకు అవసరమంటూ ఆనాడే నొక్కి చెప్పారని అన్నారు. మహిళల విద్య కోసం ఎంతో పాటుపడ్డారనీ, త్యాగాలు చేశారని చెప్పారు. అందుకే ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని అన్నారు. వితంతు వివాహాలు జరిపి మూఢాచారాలకు ముగింపు పలకారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, న్యూ ఎరా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రావణ్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావేద్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు కె విజయ్, హైదరాబాద్ నాయకులు నిరంజన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి మొదటి క్రాంతిదర్శిని సావిత్రిబాయి పూలే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతదేశానికి మొదటి చదువుల తల్లి, క్రాంతిదర్శిని సావిత్రిబాయి పూలే అనీ, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి ముందుకుతీసుకుపోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఉన్న రాజ్‌బహదూర్ గౌర్ హాల్లో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ చదువు ప్రధానమైన ఆయుధమంటూ ఆనాడే ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ చదువు కోసం పరితపించిన మొట్టమొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా పూనేలో బాలికలకోసం పాఠశాల స్థాపన జరిగిందన్నారు. కులాలకతీతంగా బాలికలను పాఠశాలల్లో చేర్పించి, మహిళల హక్కులే మానవహక్కులంటూ ఆమె చేసిన నినాదం స్త్రీలపై చాలా ప్రభావం చూపిందని గుర్తు చేశారు. మహిళలపై జరిగే మూఢాచారాలపై ఆమె గళం విప్పారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి ఆర్‌పి రంగాచార్యులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పశ్య పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, కలవేణి శంకర్, భాగం హేమంత్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాస్ రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, గోదా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ప్రగతి

- బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యా ద్వారానే మహిళల జీవితాల్లో మార్పు వస్తుందని విశ్వసించి, బాలికల విద్యకోసం జీవితకాలం పోరాడిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మల్లయ్యబట్టు కొనియాడారు. సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను నిజం చేస్తూ బీసీలకు ఉన్నత విద్యను అందిస్తున్నదని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా మహిళల కోసం రెండు వ్యవసాయ డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. బాలికలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని తాము చదువుకోవడమే కాకుండా తమ చుట్టూ ఉన్న సమాజంలోని ఆడపిల్లలందరూ చదువుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.


ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఐదుగురికి బెయిల్

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో రౌజ్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు ఐదుగురు నిందితులకు బెయిలు మంజూరు చేసింది. సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటుపై మంగళవారం జస్టిస్ ఎంకె నాగ్‌పాల్ విచారించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్ళై, సమీర్ మహేంద్రులకు రూ. 50 వేలు చొప్పున వ్యక్తిగత పూచీకత్తుతో మధ్యంతర బెయిలు మంజూరు చేశారు. మరోవైపు నిందితుల రెగ్యులర్ బెయిల్‌పై కౌంటరు దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించిన ధర్మాసనం తదుపరి విచారణ ఈనెల 24కు వాయిదా వేసింది.

డయాలసిస్ సేవలో దేశానికే దిక్సూచి

తెలంగాణలో వైద్య విద్య దేశానికే ఆదర్శం

- డయాలసిస్ కేంద్రాలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు దేవుడిచ్చిన వరం
- నల్లగొండ ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పుల శాతం పెరగాలి
- శిశువుకు తల్లిపాలే అమృతం : ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు


డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

నవతెలంగాణ-చౌటుప్పల్/ మర్రిగూడ

తెలంగాణ రాష్ట్రం డయాలసిస్ సేవలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని మంగళవారం విద్యుత్తుశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రం వైద్య, విద్యలో దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి నియోజకవర్గంలోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న చికిత్సను పరిశీలించిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్.. ఆ రాష్ట్రంలోనూ ఇదే తరహా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాకముందు మన రాష్ట్రంలో మూడు డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వాటిని 102కు పెంచి ఉచిత డయాలసిస్ సేవలను అందిస్తున్నామని చెప్పారు. ఏడాదికి వంద కోట్ల రూపాయలు డయాలసిస్ కేంద్రాలకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. మునుగోడులో కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన పిల్లలు వైద్య విద్య కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, 33 జిల్లాల్లో 33 ప్రభుత్వ కళాశాలలను త్వరలో ప్రారంభించుకోబోతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అప్పుడే పుట్టిన శిశువుకి మొదటిగంటలో వచ్చే తల్లిపాలే అమృతమని చెప్పారు. ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పు ఆపరేషన్ల శాతం తగ్గాలని, నార్మల్ డెలివరీకే వైద్యులు మొగ్గు చూపాలని సూచించారు. ఆపరేషన్ల వల్ల తల్లి, పిల్లలకి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. దానిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులను కోరారు. ఇతర జిల్లాలతో పోలిస్తే నల్లగొండ జిల్లా ప్రభుత్వాస్పత్రుల్లో డెలివరీ శాతం తక్కువగా ఉన్నదని దానిని మెరుగు పర్చుకోవాలని అధికారులకు సూచించారు. కొత్తగా 41 మంది డాక్టర్స్‌ను ఒక్క నల్లగొండ జిల్లాకే అత్యధికంగా రిక్రూట్‌మెంట్ చేసినట్టు చెప్పారు. వారం రోజుల్లోనే శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తామన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం వైపు ప్రస్తుతం భారతదేశం మొత్తం చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, వైద్యవిధాన పరిషత కమిషనర్ డాక్టర్ అజయ్‌మిశ్రా, కలెక్టర్లు పమేలా సత్పతి, వినయ్‌కృష్ణారెడ్డి, యాదాద్రి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, నల్లగొండ జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎస్సీ కమిషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆస్పత్రుల సూపరింటెండెంట్స్ డాక్టర్ అలివేలు, డాక్టర్ రాజేష్, ఆరోగ్య మిత్ర రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోతేదీన స్కీమ్‌వర్కర్ల నిరసనలు

- పథకాల నిర్వహణ ప్రయివేటీకరణను రాష్ట్ర సర్కారు అడ్డుకోవాలి
- వారిని పర్మినెంట్ చేసి రూ.26 వేల వేతనమివ్వాలి : స్కీమ్‌వర్కర్ల సమస్యలపై స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ కమిషనర్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల ఆరోతేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని స్కీమ్ వర్కర్లకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.పద్మ పి.జయలక్ష్మి, కోశాధికారి కె.సునీత పిలుపునిచ్చారు. స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... 72 పథకాల్లో దేశవ్యాప్తంగా కోటిమంది స్కీమ్ వర్కర్లు పనిచేస్తున్నారనీ, మన రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సేవలను పేదలకు అందించడంలో వారిది కీలకపాత్ర అని తెలిపారు.

వారికి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండటం, మరోవైపు చాలీచాలని గౌరవ వేతనాలతో స్కీమ్‌వర్కర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. సీఐటీయూ పోరాటాల ఫలితంగా 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలివ్వాలనీ, ప్రయివేటీకరణను ఆపి ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానించిన విషయాన్ని గుర్తుచేశారు. మన పాలకులు దాన్ని ఎనిమిదేండ్లయినా అమలు చేయట్లేదని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పథకాలకు నిధులను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు.

పథకాల నిర్వహణను ప్రయివేటుకు అప్పగిస్తే స్కీమ్‌వర్కర్లు ఉపాధి కోల్పోవడంతో పాటు పేదలకు వారు అందించే సేవలు దూరమవుతాయని తెలిపారు. కేంద్రం నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు. డిజిటల్ హెల్త్ మిషన్‌ను కేంద్రం ఉపసంహరించుకోవాలనీ, పథకాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. స్కీమ్‌వర్కర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. రూ.10వేల పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలను కలించాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లోనూ స్కీమ్ వర్కర్లకు ఒకే సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు.

ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి

- కులాంతర వివాహాలు కులవ్యవస్థ నిర్మూలనకు దోహదం : ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయకుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

కులాంతర, మతాంతర వివాహాల ప్రోత్సాహం వల్ల సమాజంలో కులవ్యవస్థ నిర్మూలనకు బాటలు వేసినట్టు అవుతుందని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్, టీపీఎస్‌కే రాష్ట్ర కార్యదర్శి జి.రాములు అన్నారు. మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్లో కేవీపీఎస్, పీఎన్ఎం ఆధ్వర్యంలో రూప- శేఖర్ ఆదర్శ వివాహం జరిగింది. ఈ వివాహానికి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.దశరథ్ అధ్యక్షత వహించగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. రూప-శేఖర్ పూలదండలు మార్చుకున్నారు. ప్రమాణ పత్రాలపై సంతకాలు చేశారు.వినయకుమార్, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, జి.రాములు మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులపరమైన కట్టుబాట్లు, అణచివేతలు మనదేశంలోనే ఉండటం వల్ల సాటి మనుషులను పశువుల కంటే హీనంగా చూస్తున్నారన్నారు. ప్రకృతి సహజసిద్ధంగా ప్రేమలు ఉంటాయని, వాటికి కులమెందుకుని ప్రశ్నించారు. కులాంతర, మతాంతర ఆదర్శ వివాహాలను నేటితరం తప్పక చేసుకోవాలన్నారు. కులాంతర వివాహాలు సామాజిక మార్పునకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, సామాజిక కార్యకర్త జగదీష్, వేల్పూరి కామేశ్వర్, కామేశ్వరరావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, కేవీపీఎస్, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

జనవరి 3న ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి



నవతెలంగాణ-ముషీరాబాద్

"బ్రాహ్మణీయ సమాజం అనేక ఆటంకాలను సృష్టించినప్పటికీ మొక్కవోని దీక్షతో పేదలకు చదువునేర్పిన దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే.. ఆమె పుట్టిన రోజు జనవరి 3న దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి" అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఫూలే జయంతి, విద్యారంగం.. సామాజిక న్యాయం' అంశంపె కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.దశరథ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయకుమార్, టీపీఎస్‌కే రాష్ట్ర కార్యదర్శి జి.రాములు, స్కైలాబ్ బాబు పూలమాలలు వేశారు.

అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. విద్య అందరికీ అందకుండా కుట్రపూరితంగా కేంద్రంలోని బీజేపీ సర్కార్ నూతన విద్యా విధానం తెచ్చిందన్నారు. కామన్ స్కూల్ విధానం రావాలన్నారు. జూపాక సుభద్ర మాట్లాడుతూ.. మూడువేల ఏండ్ల మనుస్మృతి దాస్యసుంకలాలను తెగ నరికిన తొలి వీర వనిత సావిత్రిబాయి ఫూలే అన్నారు. దేశంలో నేటికీ 64 శాతం మాత్రమే అక్షరాస్యత ఉందన్నారు. నాడు ఫూలే దంపతులు శూద్రులకి, మహిళలకు, పేదలకు చదువు నేర్పి ఉండకపోతే ఈరోజు ఈ దేశంలో మెజారిటీ ప్రజలకు ఏ హక్కులూ ఉండేవి కావన్నారు. ఎస్.వినయకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్ట చూస్తున్నదన్నారు. దీనిని అడ్డుకుని కామన్ స్కూల్ విధానం తీసుకురావాలన్నారు. జి.రాములు మాట్లాడుతూ.. తరతరాల చీకటిని విద్య ద్వారా తరిమేసిన దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు టి.సుబ్బారావు, నాయకులు బి.పవన్, జగదీష్, కామేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేద్దాం

నాగర్ కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయటానికి సమష్టిగా కృషిచేద్దామని నాగర్ కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంత కుమారి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైస్ చైర్మెన్ బాలజి సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిరిసినగండ్ల సర్పంచ్ యాతం శీను, పొనుగోటి రవీందర్ రావు,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కొనుగోలుకు అనుమతివ్వాలి

మంత్రికి టీడీపీ వినతి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గొల్ల కురుమల ఖాతాలో ప్రభుత్వం జమా చేసిన నగదుతో గొర్రెలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతివ్వాలని రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు తెలుగుదేశం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిని వివరిస్తూ హైదరాబాదులో యాదవ సంఘం నాయకులతో కలిసి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల ముందు నియోజకవర్గంలోని 7600 మంది గొల్ల కురుమలకు గొర్రెల పథకంలో గొర్రెలకు బదులుగా రూ.1.58 లక్షలను జమ చేసి ఖాతాలను ఫ్రీజ్ చేశారనీ, దాన్ని ఎత్తేయాలని కోరారు. ఉప ఎన్నికలు ముగిసిన వెంటనే డబ్బులు డ్రా చేసుకొని కొనుగోలు చేసుకోవచ్చుని చెప్పి రెండు నెలలు అవుతున్నా,పట్టించుకోవడం లేదని చెప్పారు. నియోజక వర్గంలో ఎంపిక చేయబడి డీడీలు కట్టని వారికి కూడా గొర్రెలు కొనుగోలుకు అవకాశం ఇవ్వాలని సూచిం చారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ వెంటనే పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ రామచంద్రతోపాటు, ఇతర అధికారులను వెంటనే పిలిచి మాట్లాడారు. గొర్రెలకు కొనుగోలుకు చర్యలు చేపట్టాలనీ, ఈనెల 12వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడారు. ఇతర శాఖల డబ్బులను తీసుకునేందుకు ఫ్రీజింగ్‌ను తొలగించాలనీ, గొర్రెల కొనుగోలుపై గొల్ల కురుమల అభిప్రాయాలు తీసుకుని ఇతర రాష్ట్రాల్లో వారికి నచ్చిన చోట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు వంగూరు సత్తయ్య యాదవ్, ఈడుదుల ఐలయ్య, కట్ల నర్సింహ, బొచ్చెనగోని సుభాష్ , వంగూరి యాదయ్య జగన్ పాల్గొన్నారు.

పదిహేను రోజుల్లో గొర్రెలను కొనుగోలు చేయాలి

- అధికారులకు మంత్రి తలసాని ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నగదు బదిలీ పథకం కింద పదిహేను రోజుల్లో గొర్రెలను కొనుగోలు చేసి ఇవ్వాలంటూ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని తన కార్యాలయంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. పదిహేను రోజుల్లోగా నూరు శాతం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో లబ్దిదారులకు ఒక్కొక్కరికి ప్రభుత్వ వాటా ధనం రూ. 1.58 లక్షల చొప్పున వారి ఖాతాలకు నగదును బదిలీ చేసిందని వివరించారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలో 4,699 మంది లబ్ది దారుల ఖాతాలలో ప్రభుత్వ వాటాను జమ చేశామనితెలిపారు. ఉప ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆయా యూనిట్ల పంపిణీ ఆలస్యమైందని వివరించారు. ఈ క్రమంలో ఇప్పుడు 15 రోజుల్లో వారందరికీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా పశువైద్యాధికారులను మంత్రి ఫోన్‌లో ఆదేశించారు.

మత్స్యకారుల సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్

మత్స్యకారుల సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. మూడు నెలలపాటు నిర్వహించే ఆ కార్యక్రమంలో లక్షా 30వేల మందికి సభ్యత్వాలు కల్పించాలని కోరారు. మంగళవారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయం నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 18 ఏండ్లు పూర్తయిన ప్రతి మత్స్యకారుడికి సభ్యత్వాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నీటి వనరులో చేపపిల్లలు ఉండాలని ఆదేశించారు. ఉచితంగా చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ పేరుగాంచిందన్నారు.

వామినికామ్‌తో ఎన్ఐఆర్‌డీపీఆర్ ఎంఓయూ

- గ్రామాల్లో సహకార వ్యవస్థ బలోపేతానికి సెమినార్లు, శిక్షణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీలు, సహకార రంగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వైకుంఠ్ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామినికామ్)తో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూట్(ఎన్ఐఆర్‌డీపీఆర్) ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ మేరకు మంగళవారం ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ నరేంద్ర కుమార్, వామినికామ్ డైరెక్టర్ డాక్టర్ హేమ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా సహకార సంస్థలు, సంఘాలు, స్వయం సహాయక బృందాలకు సామర్థ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. సమకాలీన సమస్యలపై సెమినార్లు, వర్క్‌షాపులను నిర్వహిస్తారు. గ్రామీణ భారతదేశానికి సంబంధించిన సహకార నిర్వహణ సంబంధిత థీమ్‌లపై అధ్యయనాలను కూడా సంయుక్తంగా చేపట్టనున్నారు. సహకార పరిశోధన, సహకార రంగంలో శిక్షకుల శిక్షణ, పీజీ ప్రోగ్రామ్‌ల కోసం ఫ్యాకల్టీని రెండు సంస్థలూ పరస్పరం వినియోగించుకోనున్నాయి.

క్రమశిక్షణకు ప్రాధాన్యత :ద.మ.రైల్వే జీఎమ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైళ్ల రాకపోకల్లో భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ చెప్పారు. జోన్ పరిధిలో రైల్వే భద్రత, సమయపాలన, లోడింగ్ పనితీరుపై మంగళవారంనాడాయన సికింద్రాబాద్ రైల్‌నిలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు జనరల్ మేనేజర్ పీ ఉదయ్‌కుమార్‌రెడ్డితో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ సహా ఆరు డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన సిగ్నల్స్ వద్ద లోకో పైలెట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, రన్నింగ్ సిబ్బందిని క్రమం తప్పకుండా కౌన్సిల్ చేయాలనీ, షార్ట్‌కట్‌లు వెతకొద్దనీ చెప్పారు. దానికోసం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయపాలనను మెరుగుపర్చాలని సూచించారు. నాన్ ఇంటర్‌లాకింగ్ వర్కింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. గూడ్స్, ప్యాసింజర్ రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపర్చేందుకు సాధ్యమైన చోట్ల వేగనియంత్రణ సూచనలను తీసివేయాలని చెప్పారు. సిమెంట్,ఆహార ధాన్యాల, బొగ్గుతో పాటు ఇతర వస్తువుల లోడింగ్‌పై సమీక్ష నిర్వహించారు. జోన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్, ట్రిప్లింగ్, విద్యుదీకరణ, సిగ్నలింగ్ ఏర్పాట్ల పురోగతిపైనా చర్చించారు.

రేపువిద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల రాష్ట్ర 17వ మహాసభ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుకోడెపాక కుమారస్వామి, ముత్యంవెంకన్న తెలిపారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారితో పాటు సంఘం నాయకులు జీ బ్రహ్మేంద్రరావు, పి యాదగిరి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలో నూతన సంవత్సర డైరీ, కేలండర్ ఆవిష్కరణ జరుగుతుందనీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, రెండు డిస్కంల సీఎమ్‌డీలు, డైరెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.

సంపాదకీయం

'చట్ట'బండలు

'స్వేచ్ఛాఫలాలు సామాన్యులకూ అందాలి... అన్నింట్లో అందరికీ సమానావకాశాలు దక్కాలి... స్వతంత్ర భారతం సుసంపన్న, ప్రజాస్వామ్య, పురోగామి దేశం కావాలి!' తొలి స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో తొలి ప్రధాని నెహ్రూ అభిలాష ఇది. అటువంటి భారతావని కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ప్రవేశికలోనే ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక,

> రాజ్యాంగ సంస్థలపై కూడా ప్రజల విశ్వాసం అడుగంటిపోతోంది. చట్టం, ధర్మం అన్న మాటలకు ఉద్దేశపూర్వకంగానే తిలోదాకాలిస్తున్న నాయకులు సర్వత్రా అధర్మానికే అగ్రతాంబూలమిస్తున్నారు. డబ్బూ, అధికారమే పరమావధిగా రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న నేతలు ఎన్నికల వ్యవస్థలను కూడా అపహస్యం చేస్తున్నారు. అవినీతి అక్రమాలు వేయిపడగలతో బుసలుకొడుతుంటే చట్టబద్ధ పాలన సాధ్యమేనా? అన్న ప్రశ్న సర్వత్రా వేధిస్తోంది.

రాజకీయ న్యాయం అందాలని కాంక్షించారు. రాజ్యాంగంలోని అనేక ఆర్టికల్స్‌లో సామాజిక న్యాయ స్ఫూర్తి అంతర్లీనంగా ఉంటుంది. రాజ్యాంగంలోని 38(1)వ అధికరణం ప్రజలందరి సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని న్యాయబద్ధమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను నెలకొల్పాలని చెబుతోంది. చట్టం అందరికీ సమానమే అని రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజికంగా అందరూ సమానం అని చెబుతూ..17వ అధికరణతో అంటరానితనాన్ని నిషేధించింది. ఆర్థిక న్యాయం అందాలనే 24వ అధికరణతో వెట్టి చాకిరిని నిషేధించింది. రాజకీయాల్లో ప్రజలు స్వేచ్ఛగా పాల్గొంటేనే రాజకీయ న్యాయం సాధించినట్లు. అందుకే ఏ వ్యక్తీ రాజకీయ హక్కుల వినియోగంలో ఎలాంటి మత, జాతి, లింగ వివక్షకు గురికాకూడదని 325వ అధికరణాన్ని పొందుపరిచారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లల్లో.. చట్టాల అమలు మాత్రం చట్టబండలే అన్న విషయాన్ని ప్రపంచ చట్టబద్ధ పాలనా సూచీ (ఆర్‌ఓఎల్‌ఐ) -2022 కూడా ఇప్పుడు స్పష్టం చేస్తోంది.



నిరంకుశ అధికారాలకు తావివ్వని భారత రాజ్యాంగం 'పాలన చట్టబద్ధం'గా సాగాలని నిర్దేశిస్తోంది. కానీ, కేంద్రంలో అధికారాన్ని చలాయిస్తున్న పెద్దలు 'చట్టబద్ధ పాలన'ను ఎండమావిగా మార్చేశారన్న చేదువాస్తవానికి ఈ సూచీ తాజా ఉదాహరణ. ప్రభుత్వాధికారాలకు పరిమితులు, ప్రాథమిక హక్కులు, అందిరికి న్యాయం, అవినీతి లేని పాలన వంటి ఎనిమిది ప్రధానాంశాల ప్రాతిపదికన 140 దేశాల్లో మన దేశానికి 77వ స్థానం దక్కింది. వివక్షకు అతీతంగా అందరూ సమానమే అన్న విషయంలో నైతే భారత్‌ది 117వ స్థానం. అంటే దేశంలో వివక్షత ఏస్థాయిలో ఉందో అర్థమవుతోంది. కుల, మత, ప్రాంతీయ వివక్షత 'ఇందు కలదు అందు లేదు' అన్న చందంగా అన్ని రంగాల్లో కొనసాగుతోంది. అసలు దానిని పాలు పోసి మరీ సాదుతున్నది పాలకులే. ఆర్‌ఓఎల్‌ఐలో ఇండియాను మెరుగైన స్థానంలో నిలిపేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేసినట్టు కేంద్ర న్యాయశాఖ ప్రకటించింది. అదే నిజమైతే దానిని కచ్చితంగా స్వాగతించాల్సిందే. ఆ సంఘం పని చేసి ఉంటే ఫలితాలు ఇంత ఘోరంగా ఎందుకుంటాయన్న ప్రశ్నను కూడా తట్టుకునే స్థితిలో కేంద్రప్రభుత్వం లేదు. మరి చట్టబద్ధ పాలనా దీపాన్ని దేశవ్యాప్తంగా కొండెక్కిస్తోందెవరు? దేశవ్యాప్తంగా అధికారం చలాయించేందుకు పాకులాడుతున్నదెవరు?

కార్మిక చట్టాల అమలు విషయంలో ఈ దేశానిది 119 స్థానమంటే పాలకులకు కార్మికులపై ఎంత ప్రేమ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దేశంలో బాల్యవివాహాల నిరోధం మొదలు లైంగిక దాడుల నియంత్రణ దాకా చట్టాలకేమీ కొదవలేదు. అమలులోనే అసలు పేచీ అంతా. తరాలు గడుస్తున్నా సామాజిక దురాచారాలు అలాగే కొనసాగుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్లలో దేశానికి తలవంపులు తెచ్చిపెడుతున్న జుగుప్సాకర నేరాలూ అంతకంతకూ పెరుగుతూ దేశం అరాచకాలకు అడ్డాగా మారిపోయింది. అదే సమయంలో పాలనలో పారదర్శకతకు ఊపిరైన సమాచారహక్కు చట్టం సైతం నీరుగారిపోతోంది. ప్రజలకు జవాబు దారీగా మెలగాల్సిన ప్రభుత్వాలు చీకటి విధానాలను అపరిమితంగా పెంచిపోషిస్తున్నాయి. అధికారపక్షాల సొంత సేనలుగా రాజ్యాంగ సంస్థలు మారి పౌరహక్కులను కబళిస్తున్నాయి.

సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలన్నిటిపైనా రాజకీయ క్రీనీడలు దట్టంగా అలుముకుంటున్నాయి. రాజ్యాంగ వ్యవస్థల స్వతంత్రత, నిష్పాక్షికతలు ప్రశ్నార్థకాలవుతున్న వాతావరణం నేడు దేశమంతటినీ ఆవహిస్తోంది. తత్ ఫలితంగా రాజ్యాంగ సంస్థలపై కూడా ప్రజల విశ్వాసం అడుగంటిపోతోంది. చట్టం, ధర్మం అన్న మాటలకు ఉద్దేశపూర్వకంగానే తిలోదాకాలిస్తున్న నాయకులు సర్వత్రా అధర్మానికే అగ్రతాంబూలమిస్తున్నారు. డబ్బూ, అధికారమే పరమావధిగా రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న నేతలు ఎన్నికల వ్యవస్థలను కూడా అపహస్యం చేస్తున్నారు. అవినీతి అక్రమాలు వేయిపడగలతో బుసలుకొడుతుంటే చట్టబద్ధ పాలన సాధ్యమేనా? అన్న ప్రశ్న సర్వత్రా వేధిస్తోంది.



హిందూత్వ-కార్పొరేట్ పాలనను ఐక్యంగా ఎదుర్కోవాలి

ముగిసిన(2022) సంవత్సరాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి సావధానంగా అవలోకించినట్టయితే ఒక విషయం బోధపడుతుంది. అంతకు ముందు రెండేండ్లు 2020, 2021లో తీవ్ర పతనంలో కూరుకుపోయి, దాని నుండి బయటకు రావడానికి భారత ఆర్థికవ్యవస్థ పోరాటం సాగించిన సంవత్సరం ఇది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పారిశ్రామిక ప్రతిష్టంభన, ఆదాయం, సంపదల్లో పెరుగుతున్న అసమానతలు... ఇవన్నీ కూడా ఈ ఏడాదిలో స్పష్టమైన అంశాలుగా కనిపిస్తున్నాయి. ఏడాది ముగిసే సమయానికి, నిరుద్యోగుల సంఖ్య గతంలో కనీవినీ ఎరుగని స్థాయికి చేరుకుంది. ఏడాదిలో ఎక్కువ భాగం రిటైల్ ద్రవ్యోల్బణం 7శాతానికి పైగా నమోదైంది. దీనికి తోడు పారిశ్రామిక ప్రగతిలో ప్రతిష్టంభన కూడా నమోదైంది. 2022 అక్టోబరులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) అంతకుముందు ఏడాది అక్టోబరుతో పోలిస్తే 4 శాతం తక్కువగా ఉంది.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు మోడీ ప్రభుత్వం చేపట్టిన డ్రైవ్ కొనసాగింది. జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసి ఐపిఓకు వెళ్ళడం ఇందులో ఒక ప్రధాన చర్యగా ఉంది. ఈ చర్యతో అతి పెద్ద బీమా కంపెనీలో ప్రభుత్వ వాటా పలచబడిపోయింది. దేశంలో విద్యుత్ పంపిణీని ప్రయివేటీకరించేందుకు బిల్లును కూడా ప్రభుత్వం తీసుకు వచ్చింది. బడా కార్పొరేట్లకు బ్యాంక్ రుణాలు రద్దు చేయడమనే ప్రక్రియ కొనసాగింది. మొత్తంగా రూ.10.01 లక్షల కోట్ల మేరకు రుణాలను రద్దు చేశారు. 0ప్రభుత్వం అనుసరించిన ఈ విధానాల ఫలితంగా, అసమానతలు మరింత పెరిగిపోయాయి. దేశంలో అగ్ర స్థానంలో ఉన్న ఒక శాతం మంది జనాభా వద్ద మొత్తంగా దేశ సంపదలో 40.6శాతం సంపద పేరుకుపోయింది. 2000 సంవత్సరంలో ఇది 32శాతంగా ఉంది. 2022 సంవత్సరంలో గౌతమ్ అదానీ ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద సంపన్నుడుగా, ఆసియాలోనే అత్యంత సంపన్నుడుగా ఆవిర్భవించాడు. అభ్యంతరకరమైన స్థాయిలో సంపద పోగుపడడానికి స్పష్టమైన ఉదాహరణ ఇది.

భారతదేశానికి, భారత రాజకీయాలకు తిరిగి ఒక రూపునివ్వడానికి హిందూత్వ శక్తులు అదేపనిగా సాగించిన ప్రయత్నాలను కూడా ఈ సంవత్సరంలో చూశాం. కాశీ విశ్వనాథ్ కారిడార్ వంటి ఆలయ ఆవరణల పునరుద్ధరణ కార్యక్రమాలకు స్వయంగా ప్రధాని అధ్యక్షత వహించారు. వివిధ మత కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొన్నారు. శ్రీరామనవమి, కొత్తగా తలెత్తిన హనుమాన్ జయంతి ప్రదర్శనలు వంటి మతపరమైన పండుగల సందర్భంగా... మైనారిటీలను లక్ష్యంగా చేసుకునేందుకు నిరంతరంగా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. 'నూతన భారతదేశం' అన్న ఆలోచనను తెరపైకి తీసుకు వచ్చేందుకు భారత్ 75వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఉపయోగించుకున్నారు. ఇక్కడ నూతన భారతదేశం అంటే 'హిందూ మెజారిటీవాద దేశం' అన్న ఆలోచన తప్ప మరొకటి కాదు.

దేశాన్ని లౌకికవాద భావనలకు దూరంగా తీసుకెళ్ళడం (డీ సెక్యులరైజ్‌)తో పాటూ సమాఖ్యవాదంపై, రాష్ట్రాల హక్కులపై దాడులు కూడా ఈ ఏడాదిలో ఉధృతమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వచ్చే విషయాల్లో జోక్యం చేసుకోవడానికి బీజేపీ యేతర పాలిత రాష్ట్రాల గవర్నర్లను దారుణంగా ఉపయోగించుకున్నారు. వైస్ ఛాన్సలర్లుగా తమకు ఇష్టమైన వారిని నియమించుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ పదవిని ఉపయోగించుకున్నారు. నిధులను రుణంగా తీసుకునే హక్కులో తమ వాటా వనరులు రాష్ట్రాలకు రాకుండా చేయడానికి కేంద్రం కొత్త మార్గాలను రూపొందించింది.

ఎన్నికల కమిషన్‌ను, ఇతర సంస్థలను మచ్చిక చేసుకున్న తర్వాత... 2022లో చివరి రెండు మాసాలు ఉన్నత న్యాయ వ్యవస్థ సంఘటిత దాడులను చవిచూసింది. స్వయాన మంత్రే ఈ దాడులకు పాల్పడటం గమనార్హం. వ్యక్తిగత స్వేచ్ఛలను, పౌరుల హక్కులను కాపాడుతూ సుప్రీంకోర్టు తీసుకున్న వైఖరి నిరంకుశ పాలకులకు ఆగ్రహం తెప్పించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా అసమ్మతి వెలిబుచ్చిన వారి లేదా హిందూత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారి పౌర స్వేచ్ఛలను, ప్రజాస్వామిక హక్కులను నియంతృత్వ పాలకులు కాలరాస్తూనే వచ్చారు.

ఏడు రాష్ట్రాల (ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్) అసెంబ్లీలకు ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. మొత్తంగా ఏడు రాష్ట్రాల అసెంబ్లీలకు గానూ ఐదింటిలో బీజేపీ గెలుపొందింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో పరాజయాన్ని చవి చూసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఓటమిని మూటగట్టుకుంది. ఉత్తరప్రదేశ్, గుజరాత్ ఎన్నికలు ఒక హెచ్చరికను చేశాయి. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, దారిద్ర్యంతో ప్రజల్లో తీవ్రంగా అసమ్మతి నెలకొన్నప్పటికీ, ఎన్నికల పరంగా బీజేపీ ఈ సమస్యలన్నింటినీ అధిగమించడానికి... తీవ్రంగా పదును తేలుతున్న మతోన్మాద ధోరణులు, పాన్ హిందూ ఏకీకరణ ప్రయత్నాలు దోహదపడుతున్నాయి.

ప్రజల జీవనోపాధుల రక్షణ కోసం సాగే పోరాటాలు, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సాగే పోరాటాలు, కార్మిక వ్యతిరేక విధానాలు, రైతాంగ వ్యతిరేక విధానాలు, హిందూత్వ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సాగే సంఘటిత ప్రచారాలు వీటన్నింటినీ మిళితం చేసి పోరాడాల్సిన ఆవశ్యకతను ఇది నొక్కి చెబుతోంది. కార్మికవర్గం, ఇతర వర్గాల ప్రజల నుండి పెరిగిన ప్రతిఘటనను ఈ ఏడాది చవి చూసింది. మార్చి 28-29 తేదీల్లో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన రెండు రోజుల సార్వత్రిక సమ్మె ఘన విజయాన్ని సాధించింది. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా (సి2 ప్లస్ 50శాతం) ప్రాతిపదికన చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కోసం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) తన పోరాటాన్ని కొనసాగిస్తోంది. విద్యా రంగంపై ఇతర దాడులకు, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సుదీర్ఘమైన పోరాటానికి సమాయత్తమవుతున్నారు. దేశవ్యాప్తంగా సాగే పోరాటాలకు సంబంధించిన కీలక సమస్యల్లో విద్యుత్ (సవరణ) బిల్లు ఒకటి. ఈ బిల్లును ఆమోదించినట్లైతే... రైతులతో సహా సామాన్యులకు, లక్షలాది మంది కార్మికులకు, విద్యుత్ రంగంలోని ఇంజనీర్లకు పెద్ద సమస్యగా మారుతుంది.

లోక్‌సభ ఎన్నికలు 2024లో జరగనున్నందున 2023 సంవత్సరం చాలా కీలకమైనది. ఈ సంవత్సరం ప్రజా సమస్యలపై పోరాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికవాద శక్తులు తమ వనరులన్నింటినీ సమీకరించుకుని, హిందూత్వ-కార్పొరేట్ ప్రభుత్వ రాజకీయ, సైద్ధాంతిక దాడులను సమైక్యంగా ఎదుర్కొనాల్సిన సంవత్సరంగా ఉండాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సవాళ్లు, కుట్రల మధ్య లూలా ప్రమాణస్వీకారం!



ఎం. కోటేశ్వరరావు

లాటిన్ అమెరికా వామపక్షశక్తుల్లో కొత్త ఉత్సాహం నింపిన, మితవాద, సామ్రాజ్యవాద శక్తులకు పెద్ద సవాలు విసిన బ్రెజిల్ వర్కర్స్ పార్టీ నేత లూలా డిసిల్వా మూడవసారి ఆదివారంనాడు బ్రెజిల్ అధ్యక్ష పదవిని స్వీకరించారు. ఇలా మూడు సార్లు అధికారంలోకి రావటం ఒక రికార్డు. పచ్చిమితవాది, నియంత్వ పోకడలకు తెరలేపిన అధ్యక్షుడు జైర్ బోల్సనారో మీద అక్టోబరు 30న జరిగిన తుది విడత పోరులో లూలా స్వల్ప మెజారిటీతో గెలిచారు. లూలాకు 50.9శాతం రాగా బోల్సనారోకు 49.1శాతం వచ్చాయి. దేశంలో అణగారిన తరగతులు- ధనికులుగా, మితవాదులు - పురోగామి వాదులుగా చీలిన రెండు వర్గాల మధ్య సమీకరణలు ఎంత తీవ్రంగా ఉన్నదీ స్పష్టం. ఓటమిని అంగీకరించేందుకు మొరాయించిన బోల్సనారో చివరి వరకు ఎన్నికలను వమ్ము చేసేందుకు, మిలిటరీ తిరుగుబాటును రెచ్చగొట్టేందుకు చూశాడు. మొత్తం మీద మిలిటరీ అందుకు సిద్ధం గాకపోవటంతో విధిలేక అధికార మార్పిడికి అంగీకరించాడు. ఆ తతంగానికి హాజరు కాకుండా రెండు రోజుల ముందే తన పరివారంతో సహా అమెరికా వెళ్లాడు. జనవరి 30వ తేదీ వరకు అక్కడ ఉంటారని చెబుతున్నప్పటికీ గడువులోగా తిరిగి స్వదేశానికి వస్తాడా రాడా అన్నది చూడాల్సి ఉంది. తనకు జైలు, చావు లేదా తిరిగి అధికారానికి రావటం రాసిపెట్టి ఉందంటూ మద్దతుదార్లను రెచ్చగొట్టాడు.

ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడినప్పటి నుంచి రెండు నెలలుగా బోల్సనారో మద్దతుదారులు రాజధానిలో కీలక కేంద్రాలు, మిలిటరీ కేంద్రాల సమీపంలో తిష్టవేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో అక్రమం జరిగిందని, లూలా ఎన్నికను అంగీకరించరాదని, మిలిటరీ జోక్యం



> లాటిన్ అమెరికాలో అతి పెద్ద దేశమైన బ్రెజిల్ జనాభా 22కోట్లు. అమెరికా మద్దతుతో 1964లో మిలిటరీ తిరుగుబాటు చేసి అధికారాన్ని చేజిక్కించుకొని 21సంవత్సరాల పాటు ఉక్కుపాదాలతో కార్మికులు, రైతులను అణచివేసింది. దానికి వ్యతిరేకంగా పోరు సాగించిన వారిలో ఒకరైన లూలా తదితరులు 1980లో వర్కర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. తమది డెమోక్రటిక్ సోషలిస్టు సిద్ధాంతం అని ప్రకటించారు. 1982లో పార్టీకి గుర్తింపు లభించింది.2002 ఎన్నికలు, తరువాత 2006 ఎన్నికల్లో లూలా గెలిచాడు. ఇప్పుడు మూడవ సారి గెలిచిన లూలా నాలుగేండ్లు అధికారంలో ఉంటారు. లక్షలాది మంది అభిమానుల హర్షధ్వానాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించిన లూలాకు పార్లమెంటులో మెజారిటీగా ఉన్న మితవాదులు ఎంత మేరకు సహకరించేదీ చూడాల్సి ఉంది.

చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తనకు వ్యతిరేకంగా మీడియా-ఎన్నికల సంఘం కుట్ర చేసిందని లేకుంటే తాను తొలి దఫా ఎన్నికల్లోనే గెలిచి ఉండేవాడినని, 60లక్షల ఓట్లు తనకు పడకుండా చేశారని బోల్సనారో ఆరోపించాడు. దేశంలో శాంతి భద్రతల సమస్యల సృష్టికి చేయని కుట్ర, దుండగాలు లేవు. అనేక మంది నేరగాళ్లకు అధ్యక్ష, ఇతర అధికార భవనాల్లో రక్షణ కల్పించాడు. డిసెంబరు 12న రాజధానిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంపై దాడి చేసేందుకు చూశారు. ఈ ఉదంతం అనేక అనుమానాలకు దారి తీసింది. అదే రోజు విమానాశ్రయంలో దాడికి బాంబులు తీసుకు వెళుతున్న ఒకడిని పట్టుకున్నారు. ఆ ఉదంతాన్ని డిసెంబరు 30న అమెరికా వెళ్లే ముందు మాత్రమే బోల్సనారో సామాజిక మాధ్యమంలో ఖండించాడు. జనవరి 1న లూలా ప్రమాణ స్వీకారం చేసేంత వరకు దేశంలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఏదో జరగనుందనే వాతావరణం నెలకొన్నది. శుక్రవారం అర్థరాత్రి విమానమెక్కి అమెరికా వెళ్లేందుకు బోల్సనారో బ్రెజిల్ సరిహద్దులు దాటిన తరువాత మాత్రమే మద్దతుదార్లు ద్రోహి, పిరికి పంద, వంచించాడని తిట్టుకుంటూ తిష్టవేసిన ప్రాంతాల నుంచి వెనుదిరిగినట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతానికి పరిస్థితి సాఫీగా ఉన్నట్లు కనిపించినా ఎప్పుడేం జరిగేదీ చెప్పలేని స్థితి.

లక్షలాది మంది అభిమానుల హర్షధ్వానాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించిన లూలాకు పార్లమెంటులో మెజారిటీగా ఉన్న మితవాదులు ఎంత మేరకు సహకరించేదీ చూడాల్సి ఉంది. మరో లాటిన్ అమెరికా దేశమైన పెరూ పార్లమెంటులో మెజారిటీగా ఉన్న మితవాదులు అక్కడి వామపక్ష నేత కాస్టిలోను అధ్యక్ష పదవి నుంచి తొలగించి అరెస్టు చేసి జైల్లో ఉంచిన సంగతి తెలిసిందే. అంతెందుకు బ్రెజిల్లో కూడా గతంలో లూలా తరువాత అధికారానికి వచ్చిన వామపక్ష నేత దిల్మా రౌసెఫ్‌ను కూడా తప్పుడు కారణాలు చూపి అభిశంసన ద్వారా పదవి నుంచి తొలగించటం, తప్పుడు కేసులు పెట్టి 2018 ఎన్నికల్లో లూలాను జైలుకు పంపి అడ్డుకున్న సంగతి తెలిసిందే.

లాటిన్ అమెరికాలో అతి పెద్ద దేశమైన బ్రెజిల్ జనాభా 22కోట్లు. అమెరికా మద్దతుతో 1964లో మిలిటరీ తిరుగుబాటు చేసి అధికారాన్ని చేజిక్కించుకొని 21సంవత్సరాల పాటు ఉక్కుపాదాలతో కార్మికులు, రైతులను అణచివేసింది. దానికి వ్యతిరేకంగా పోరు సాగించిన వారిలో ఒకరైన లూలా తదితరులు 1980లో వర్కర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. తమది డెమోక్రటిక్ సోషలిస్టు సిద్ధాంతం అని ప్రకటించారు. 1982లో పార్టీకి గుర్తింపు లభించింది. 1988 స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక ప్రముఖ పట్టణాల్లో ప్రజాదరణ, విజయాలను సొంతం చేసుకుంది. తరువాత జరిగిన మూడు ఎన్నికలలో లూలా అధ్యక్ష పదవికి పోటీ చేశాడు. 2002 ఎన్నికలు, తరువాత 2006 ఎన్నికల్లో గెలిచాడు. తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో వర్కర్స్ పార్టీ నాయకురాలు దిల్మా రౌసెఫ్ గెలిచారు. రెండవ సారి ఆమె పదవిలో ఉండగా 2016లో మితవాద శక్తులు కుట్రచేసి తప్పుడు ఆరోపణలతో పార్లమెంటులో తమకున్న మెజారిటీని ఆసరాచేసుకొని ఆమెను అభిశంసించి పదవి నుంచి తొలగించారు. మూడవ సారి గెలిచిన లూలా నాలుగేండ్లు అధికారంలో ఉంటారు. ఒక లోహపరిశ్రమ కార్మికుడిగా పని చేసిన లూలా అంతకు ముందు బూట్లకు పాలిష్ కూడా చేశారు.

పదవీ స్వీకారం తరువాత లూలా మాట్లాడుతూ తమకు ఎవరి మీదా ప్రతీకారం తీర్చుకోవాలని లేదని, అంత మాత్రాన తప్పు చేసిన వారిని వదిలేది లేదని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన పద్ధతుల్లోనే తాము చేసిన తప్పిదాలకు సమాధానం చెప్పుకోవాలన్నారు. వైరి పక్షాల సమీకరణలు తీవ్రంగా ఉన్నందున మూడవసారి పాలనా పగ్గాలు చేపట్టిన లూలాకు గతంలో మాదిరి పాలన సజావుగా సాగే అవకాశాలు లేవని అనేక మంది పరిశీలకులు చెబుతున్నారు. తొలిసారి అధికారం చేపట్టినప్పుడు ఉన్న ఆర్థిక పరిస్థితులకు ఇప్పటికీ ఎంతో తేడా ఉంది. ప్రపంచమంతటా వస్తువులకు పెరిగిన డిమాండ్ కారణంగా గతంలో లూలా అనేక సంక్షేమ పథకాలను అమలు జరిపి కోట్లాది మంది జీవితాలను మెరుగుపరిచారు. ఆ కారణంగానే లూలా అధికారం నుంచి తప్పుకున్న నాటికి జనంలో 83శాతం మద్దతు ఉంది. ఇప్పుడు అంతలేదని ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. ఇప్పుడు అమలు జరపనున్న విధానాలను బట్టి జనం స్పందిస్తారు. ఇటీవలి కాలంలో బ్రెజిల్ రెండుసార్లు తీవ్ర ఆర్థిక వడిదుడుకులను ఎదుర్కొన్నది. ఈ ఏడాది ప్రపంచంలోని అనేక దేశాల్లో తీవ్ర మాంద్యం తలెత్తనుందని అందరూ చెబుతున్నారు. అందువలన ఎగుమతులపై ఆధారపడిన బ్రెజిల్‌ను కూడా అది వదలి పెట్టదు. దిల్మా రౌసెఫ్ పాలనా కాలంలో తలెత్తిన ఆర్థిక సమస్యల కారణంగా జనంలో తలెత్తిన అసంతృప్తిని మితవాదులు సొమ్ము చేసుకున్నారు. కరోనా మహమ్మారి పట్ల బోల్సనారో అనుసరించిన బాధ్యతా రహిత వైఖరి కారణంగా జనం మరోసారి ఇబ్బంది పడ్డారు. ఈ పరిణామాలతో జనం మరోసారి దారిద్ర్యం బారిన పడ్డారు. అందుకే తన ప్రాధాన్యతల్లో దారిద్ర్య నిర్మూలన, విద్య, వైద్య రంగాలపై ఖర్చుకు ప్రాధాన్యత ఇస్తానని, అమెజాన్ అడవులను అక్రమంగా ధ్వంసం చేస్తున్నవారిని అరికడతానని లూలా ప్రకటించారు. గత ప్రభుత్వం జారీ చేసిన అనేక ఉత్తర్వులు, నిర్ణయాలను రద్దు చేస్తూ తొలి రోజే సంతకాలు చేశారు. నెల రోజుల్లో గత నాలుగు సంవత్సరాల్లో జరిగిన అనేక అంశాలను తనకు నివేదించాలని కోరారు. స్కూలు పిల్లలకు సరిపడా పుస్తకాలను ముద్రించలేదు. ఉచిత వైద్యానికి, కరోనా వాక్సిన్లకు నిధులు లేవు, ఉన్నత విద్యాసంస్థలు నిధుల్లేక మూతపడే దశలో ఉన్నాయి. ఇలాంటి వాటన్నింటికీ మరోసారి మూల్యం చెల్లించాల్సింది ఎవరు? బ్రెజిల్ పౌరులే కదా! అని లూలా ప్రశ్నించగానే ఎవడినీ క్షమించ వద్దు ఎవరినీ క్షమించవద్దు ఎవరినీ క్షమించవద్దు అంటూ జనం స్పందించారు. గతంలో ఎన్నడూలేని విధంగా 37మందితో కూడిన మంత్రివర్గంలో పదకొండు మంది మహిళలను లూలా నియమించటం గమనించాల్సిన పరిణామం.

బోల్సనారో ఓడినా బలుపు తగ్గలేదు. అమెరికా వెళ్లే ముందు తన అనుచరులతో మాట్లాడుతూ "ఆశాభంగం చెందామంటున్నారు మీరు, ప్రత్యామ్నాయాల గురించి రెండు నెలల పాటు నోరు మూసుకొని ఉండటం ఎంత కష్టం, నా స్థానంలో ఉండి మీరు ఆలోచించండి, ఈ దేశానికి నాజీవితాన్ని ఇచ్చాను అన్నాడు, బాంబుదాడులను ఖండిస్తున్నానని చెబుతూనే దాడులకు ఇది తరుణం కాదు, దాని బదులు వచ్చే సర్కారుకు వ్యతిరేకంగా జనాన్ని సమీకరించండి. ఒక రంగంలో ఓడాం తప్ప మొత్తం యుద్ధంలో ఓడిపోలేదు. జనవరి 1వ తేదీతో ప్రపంచం అంతం కాదు" అన్నాడు.


సంక్షోభంలో ఉన్న జనానికి సంక్షేమ చర్యలతో ఉపశమనం కల్పించటం తప్పుకాదు, తప్పని సరి. కానీ అవే వారి విముక్తికి మార్గం కాదు. వాటిని అమలు జరిపిన వామపక్ష దిల్మారౌసెఫ్ ప్రభుత్వాన్ని కూల్చివేసిన కుట్రకు నిరసనగా లబ్దిపొందిన జనం అంతా వీధుల్లోకి రాలేదన్నది వాస్తవం. అదే విధంగా జన జీవితాలను దిగజార్చిన విధానాల పునాదులను కూల్చి కొత్త వాటిని నిర్మించకుండా జనానికి సాధికారత కల్పించకుండా కేవలం సంక్షేమ విధానాలతోనే గడిపితే కుదరదనే చర్చ కూడా ప్రస్తుతం బ్రెజిల్, ఇతర లాటిన్ అమెరికా దేశాల్లో నడుస్తున్నది. మితవాదులు, వారికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఐరోపా ధనిక దేశాలు కూడా గతంలో మాదిరి మొరటు పద్ధతులకు బదులు పార్లమెంట్లలో వామపక్షాలకు బలం తక్కువగా ఉండటాన్ని ఆసరా చేసుకొని ఆటంకాలు కలిగించి జనంలో అసంతృప్తిని రెచ్చగొట్టేందుకు, ఆ పేరుతో ప్రభుత్వాలను కూల్చివేసేందుకు చూస్తున్నారు. తాజాగా పెరూలో జరిగింది అదే.

> లూలా పాలనా కాలంలో 2003-2009 కాలంలో బ్రెజిల్ మధ్యతరగతి కుటుంబాలు 50శాతం పెరిగాయి. గత ఆరు సంవత్సరాల్లో అనేక మంది తిరిగి వెనుకటి స్థితికి వెళ్లారు. బ్రెజిల్‌తో సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, మాంద్యం, వృద్ధి రేట్లు పడిపోవటం వంటి పరిణామాలు, పర్యవసానాల నేపథ్యంలో గతంలో మాదిరి సంక్షేమ పథకాలను లూలా ఎలా అమలు జరుపుతారన్నది అనేక మందిలో ఉన్న సందేహం. సవాళ్లతో పాటు లాటిన్ అమెరికాలో వామపక్షాల విజయపరంపరలో లూలా గెలుపు కార్మికోద్యమాలకు, అమెరికా పెత్తనాన్ని వ్యతిరేకించే శక్తులకు మరింత బలాన్ని ఇస్తుంది. అయితే మితవాదుల సమీకరణలను కూడా తక్కువ అంచనా వేయరాదు!

బ్రెజిల్, రష్యా, భారత్, దక్షిణాఫ్రికా, చైనాలతో కూడిన బ్రిక్స్ కూటమి గురించి తెలిసిందే. లూలా గెలుపును అభినందిస్తూ ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు కూడా పంపారు. చిత్రం ఏమిటంటే రియో ఒలింపిక్స్ కంటే ఎక్కువ మంది దేశాధి నేతలు, దేశాల ప్రతినిధులు లూలా ప్రమాణ స్వీకారానికి వచ్చారు. భారత్ నుంచి మాత్రం ప్రతినిధి లేకపోవటం గమనించాల్సిన అంశం. లూలాను జైలు పాలు చేసిన కుట్ర వెనుక ఉన్న అమెరికా తదితర దేశాల ప్రతినిధులు వచ్చినప్పటికీ మన ప్రభుత్వం ఎందుకు దూరంగా ఉందన్నది ప్రశ్న. ప్రపంచబాంకు నివేదిక ప్రకారం లూలా పాలనా కాలంలో 2003-2009 కాలంలో బ్రెజిల్ మధ్యతరగతి కుటుంబాలు 50శాతం పెరిగాయి. గత ఆరు సంవత్సరాల్లో అనేక మంది తిరిగి వెనుకటి స్థితికి వెళ్లారు. బ్రెజిల్‌తో సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, మాంద్యం, వృద్ధి రేట్లు పడిపోవటం వంటి పరిణామాలు, పర్యవసానాల నేపథ్యంలో గతంలో మాదిరి సంక్షేమ పథకాలను లూలా ఎలా అమలు జరుపుతారన్నది అనేక మందిలో ఉన్న సందేహం. ఆదాయం పెరిగినకొద్దీ పన్ను రేట్లు పెంచుతామని, ప్రభుత్వ ఖర్చు మీద విధించిన ఆంక్షలను ఎత్తివేస్తానని, కనీసవేతనాల పెంపుదల ద్వారా ఆర్థిక అసమానతల తగ్గింపు, సామాజిక న్యాయం అమలు చేస్తానని వాగ్దానం చేశాడు. సవాళ్లతో పాటు లాటిన్ అమెరికాలో వామపక్షాల విజయపరంపరలో లూలా గెలుపు కార్మికోద్యమాలకు, అమెరికా పెత్తనాన్ని వ్యతిరేకించే శక్తులకు మరింత బలాన్ని ఇస్తుంది. అయితే మితవాదుల సమీకరణలను కూడా తక్కువ అంచనా వేయరాదు!

సెల్: 8331013288

నోట్లరద్దు న్యాయ సమ్మతమేనా?



సంగిశెట్టి హనుమంతరెడ్డి

2016లో కేంద్రం చేసిన నోట్ల రద్దు సక్రమమేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2.1.2023న తీర్పిచ్చింది. అయితే ఐదుగురి ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి బి.వి. నాగరత్న నోట్లరద్దు చట్ట విరుద్ధమని, కేంద్రం పరిధిలోనిది కాదని అసమ్మతి తీర్పిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నోట్లరద్దుపై ఆర్.బి.ఐ.తో 6 నెలల నుండి సంప్రదింపుల్లో ఉండిందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. బహుశా కేంద్రం ఇచ్చిన ధృవీకరణపత్రం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. కాని 2016 సెప్టెంబర్ దాకా ఆర్.బి.ఐ. గవర్నర్‌గా పనిచేసిన రఘురాం రాజన్, నోట్లరద్దు గురించి ప్రభుత్వం తన పదవీ కాలంలో ఆర్.బి.ఐ.ని సంప్రదించ లేదని తన పుస్తకంలో రాశారు.

చైనా అభివృద్ధిని నిలువరించడానికి అమెరికా, భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ వ్యూహంలో అమెరికా అభివృద్ధి సంస్థ (యు.ఎస్.ఎ.ఐ.డి), మన ఆర్థిక మంత్రిత్వశాఖతో అనేక సహకార ఆర్థిక ఒప్పందాలను చేసుకుంది. భారత్‌లో డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం, నగదు తగ్గింపు వాటిలో ఒకటి. భారత నగదురహిత ఆర్థిక వ్యవస్థ అమలులో వాడే డిజిటల్ కార్డులు, కార్యక్రమాలు, యంత్రాల ద్వారా వాటి తయారీదారులైన అమెరికా బహుళజాతి సంస్థలు విపరీతంగా లాభపడతాయి. భారత్‌లో నగదురహిత చెల్లింపులకు 'కాటలిస్ట్' అనే పథకాన్ని ప్రవేశపెట్టినట్లు 14.10.2016న విలేకరుల సమావేశంలో యు.ఎస్.ఎ.ఐ.డి. ప్రకటించింది. దాని కొనసాగింపుగా 8.11.2016న ప్రధాని నోట్లరద్దును ప్రకటించారు. తర్వాత దాన్ని నగదురహితంగా మార్చారు. నోట్లరద్దు తొందరపాటన్నవారిని మోడీయులు దేశ ద్రోహులుగా, పాకిస్థానీయులుగా ముద్రిస్తున్నారని అమర్త్యసేన్ ఆవేదన చెందారు.

"ఆర్థిక వ్యవస్థను, సమాజాన్ని శుద్ధిచేసే కఠిననిర్ణయమే నోట్లరద్దు. నీతి, రణనీతి వేరు వేరు. ఎత్తుకు పైఎత్తు వేయగలను. నా రాజకీయలబ్ధి, ప్రజల ఇబ్బందులు ఒకేసారి ఎలా సాధ్యం? అవినీతిని రాజకీయాలతో ముడివేయడం తప్పు" అని 29.12.2016న 'ఇండియా టుడే' ఇంటర్వ్యూలో మోడీ తాత్వీకరించారు. ఇస్లాం, క్రైస్తవ సమాజాలను శుద్ధిచేసి హిందువులుగా మార్చాలని హిందుత్వవాది దీన్ దయాళ్ ఉపాధ్యాయ బోధించేవారు. అదే మాట మోడీ చెప్పారు. ప్రజాప్రయోజనాలలో రణనీతి ఎందుకు? ఎత్తులు పైఎత్తులేమిటి? రాజకీయుల స్వలాభంలో జననష్టాలుండవా? నోట్లరద్దు రాద్ధాంతంలో అవి ఏకకాలంలో జరిగాయని ప్రపంచ ప్రఖ్యాత ప్రజాపక్ష ఆర్థికవేత్తలంతా ఆక్రోశించారు. అవినీతిలో రాజకీయ అవినీతి ఘనమైనదని ఆర్థికనిపుణులు నివేదించారు.

కేంద్ర ప్రభుత్వం నుండి ద్రవ్య నిర్వహణను స్వాధీన పర్చుకోవడానికి, బ్యాంకింగ్ వ్యాపారాన్ని



కొనసాగించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 అధికరణ 3(1) ప్రకారం 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ఏర్పాటుచేయబడింది. అధికరణ 24(1) ప్రకారం ఆర్.బి.ఐ. సెంట్రల్ బోర్డ్ సిఫారసుతో 10,000 రూపాయల లోపు విలువ గల నోట్లను కేంద్రప్రభుత్వం ముద్రించవచ్చు. రూపాయి నోటు ముద్రణ చట్టసవరణతోనే జరిగింది. ఈ అధికరణలో అనుమతించిన నోట్లలో 2000 నోటులేదు. సెంట్రల్ బోర్డ్ సలహా మేరకు కొన్ని డెనామినేషన్ నోట్లను జారీచేయవద్దని కాని, కొనసాగించవద్దని కాని (రద్దు చేయమని కాదు) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించవచ్చని అధికరణ 24(2) చెపుతుంది. 500, 1000 నోట్ల రద్దుకు గాని, 2000 నోటు ముద్రణకు గాని సెంట్రల్ బోర్డ్ సిఫారసు చేసినట్లు, లేదా అనుమతించినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ తన 8.11.2016 నాటి ఎస్.ఒ. 3408 (ఇ) ప్రకటనలో ప్రస్తావించలేదు. అసలు ఈ సందర్భంలో సెంట్రల్ బోర్డ్ సమావేశమే జరగలేదని రిజర్వ్ బ్యాంక్ కార్యాచరణ తెలుపుతోంది. సెంట్రల్ బోర్డ్ సలహా మేరకు నిర్దిష్ట డెనామినేషన్ నోట్లను ముద్రించవద్దని కాని, ఆపమని కాని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించవచ్చని అధికరణ 24(1) చెపుతుంది. ఏ డెనామినేషన్ నోట్లలోనైనా, ఏ సీరీస్ నైనా, సెంట్రల్ బోర్డ్ సిఫార్స్ మేరకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ అమలును నిలుపుచేయవచ్చని అధికరణ 26(2) వివరిస్తుంది.

ప్రతి డెనామినేషన్‌లో 5డీఆర్, 9బిక్యూ 6విఎస్., 9 పిహెచ్ వగైరా అనేక సీరీస్ నోట్లు జారీ చేయబడుతాయి. రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డుకు ఒకటి లేదా కొన్ని సీరీస్ నోట్లను మాత్రమే రద్దుపరచమని సలహా చెప్పే హక్కుంది. ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు, కేంద్ర ప్రభుత్వ అధికారాలు పరిమితమే. మొత్తం డెనామినేషన్ నోట్లను రద్దుచేయాలంటే పార్లమెంటు చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 లోని 26వ అధికరణానికి సవరణచేయాలి. 1946లో ఆ అధికరణాన్ని సవరించి ప్రభుత్వం 26(ఎ)ను చేర్చింది. 13.1.1946కు ముందు జారీచేసిన 500, 1000, 10000 డెనామినేషన్ల నోట్లను రద్దుపరిచింది. 1978లో కొన్ని డెనామినేషన్ నోట్లను మొత్తంగా రద్దుచేయవలసి వచ్చినప్పుడు, అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్, అధికరణ 26ను సవరించడానికి బదులుగా 'హై డెనామినేషన్ బ్యాంక్ నోట్ (డిమానెటైజేషన్) యాక్ట్, 1978' చట్టాన్ని చేశారు. ఇప్పటి 500, 1000 నోట్ల రద్దుకు కూడా పార్లమెంటు ఆమోదం, ఆర్.బి.ఐ. చట్టం అధికరణ 26 సవరణ అవసరం. కానీ ఇవి జరగలేదు. పైపెచ్చు సెంట్రల్ బోర్డ్ ఇవ్వవలసిన చట్టబద్ధ సలహాను ఇచ్చిన దాఖలాలు లేవు. మొత్తంగా ప్రహసనంలో అనేక విధాన లోపాలతో పాటు చట్ట ఉల్లంఘన జరిగింది. భారత రాజ్యాంగ అధికరణ 343(1) ప్రకారం, అధికారిక కార్యక్రమాలలో భారతీయ అంకెల అంతర్జాతీయ రూపా లను వినియోగించాలి. 2000 నోటు మీద దేవనాగరి అంకెలను, హిందీ స్థానంలో మరాఠీని వాడి రాజ్యాంగాన్ని ధిక్కరించారు.

> 1978లో కొన్ని డెనామినేషన్ నోట్లను మొత్తంగా రద్దుచేయవలసి వచ్చినప్పుడు, అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్, అధికరణ 26ను సవరించడానికి బదులుగా 'హై డెనామినేషన్ బ్యాంక్ నోట్ (డిమానెటైజేషన్) యాక్ట్, 1978' చట్టాన్ని చేశారు. ఇప్పటి 500, 1000 నోట్ల రద్దుకు కూడా పార్లమెంటు ఆమోదం, ఆర్.బి.ఐ. చట్టం అధికరణ 26 సవరణ అవసరం. కానీ ఇవి జరగలేదు. పైపెచ్చు సెంట్రల్ బోర్డ్ ఇవ్వవలసిన చట్టబద్ధ సలహాను ఇచ్చిన దాఖలాలు లేవు. మొత్తంగా ప్రహసనంలో అనేక విధాన లోపాలతో పాటు చట్ట ఉల్లంఘన జరిగింది.

ఆర్.బి.ఐ. సలహాను కేంద్రం పాటించాలి. నోట్లరద్దులో కార్యనిర్వాహక ఆదేశం ద్వారా కేంద్రం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. రూ.500, 1000 నోట్లను రద్దుచేసిన ఈ ప్రభుత్వ చట్టవ్యతిరేక పద్ధతి, విధానంపై న్యాయపరిశీలన జరపకుండా న్యాయస్థానం ఉండలేదని న్యాయమూర్తి నాగరత్న వ్యాఖ్యానించారు.

సెల్: 9490204545

ఆరోగ్యంగా తగ్గాలి



ఇదే చాలామంది కోరుకుంటారు. గత ఏడాది ఎక్కువమంది ఆసక్తి చూపిన వాటిల్లో 'ఏబీసీ జ్యూస్' ఒకటి. తారలూ ప్రయత్నించిన దీని సంగతేంటో మీరూ చూసేయండి.

- ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌లతో చేసింది కనుక దీనికి 'ఏబీసీ' జ్యూస్ అని పేరు. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకొని ఒక గ్లాసు ప్రతిరోజూ ఉదయాన్నే తీసుకోవాలి.
- ఆపిల్‌లో పోషకాలు మెండు. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి గుండెజబ్బులు, కొన్నిరకాల క్యాన్సర్లనీ దరిచేరనీయవు.
- బీట్‌రూట్‌లో ఉండే గుణాలు డీటాక్స్‌పై చేసి శరీరంలోని మలినాలను బయటకు పంపేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉంచుతాయి.
- కెరొటినాయిడ్స్, విటమిన్లు, ఫైబర్.. క్యారెట్ ద్వారా అధిక మోతాదులో అందుతాయి. యాంటీ ఆక్సిడెంట్లూ, మినరల్స్.. శరీరం నుంచి టాక్సిన్లను బయటికి పంపడంలో సాయపడతాయి.

ఈ మూడూ శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తూనే మలినాలను బయటికి పంపేస్తాయి. వీటిల్లోని ఫైబర్ కడుపు నిండిన భావన కలిగించి త్వరగా ఆకలి కలిగించవు. కెలోరీలూ తక్కువే. అయితే రోజంతా దీనిపైనే పూర్తిగా ఆధారపడొద్దు అంటారు నిపుణులు. దీంతోపాటు తక్కువ కార్బొహైడ్రేట్లు, ఫ్యాట్, ప్రొటీన్ ఉండే బ్యాలెన్స్‌డ్ డైట్‌నీ తీసుకోవడం తప్పనిసరట. ప్రయత్నించేయండి మరి!

చెక్ చేసుకోండి



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె సంబంధిత సమస్యలు వస్తున్నాయి. అందుకు కారణం అనారోగ్యకరమైన జీవనశైలే అని చెప్పడంలో సందేహం లేదు. కేవలం మగవారిలోనే కాదు.. ఆడవారిలోనూ ఇలాంటి సమస్యలొస్తున్నాయి. అందుకు మహిళల్లో తలెత్తే పీసీఓఎస్, నెలసరి క్రమంగా రాకపోవడం.. వంటి వివిధ ప్రత్యుత్పత్తి సమస్యలు కూడా ఓ కారణమే అంటున్నారు నిపుణులు.

- ప్రస్తుతం చాలామంది ఆడవారు ఎదుర్కొంటోన్న సమస్యల్లో ఇర్రెగ్యులర్ పిరియడ్స్ కూడా ఒకటి. అనారోగ్యకరమైన ఆహారపుటలవాట్లు, వ్యాయామం చేయకపోవడం, మానసిక ఒత్తిడి-ఆందోళనలు.. వంటివన్నీ ఈ సమస్యకు ప్రధాన కారణాలు. అయితే దీని కారణంగా గర్భం ధరించడంలో సమస్యలు తలెత్తడం, బరువు పెరిగిపోవడం లాంటి సమస్యలు వస్తున్నాయి. దీనికి తోడు సక్రమంగా నెలసరి రాకపోవడం వల్ల దీర్ఘకాలంలో గుండె జబ్బులు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌తో బాధపడే మహిళలు గుండెకు సంబంధించి ఏవైనా సమస్యలు కనిపిస్తే వెంటనే డాక్టర్ దగ్గరికి వెళ్లి చెకప్ చేయించుకోవాలి.
- ఇటీవల పీసీఓఎస్ బారిన పడే మహిళల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. దీని కారణంగా శరీరంలో ఆండ్రోజెన్స్ (పురుష హార్మోన్లు) స్థాయులు పెరిగిపోతాయి. తద్వారా నెలసరి క్రమం తప్పడం, అధిక బరువు, స్థూలకాయం, మధుమేహం, హైపర్‌టెన్షన్.. వంటి సమస్యలన్నీ మహిళల ప్రత్యుత్పత్తి వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇలా ఈ అనారోగ్యాలు క్రమంగా గుండె ఆరోగ్యాన్నీ దెబ్బతీసే అవకాశం ఎక్కువ. కాబట్టి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఈ సమస్యల్ని నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, జీవన శైలి ద్వారా పీసీఓఎస్‌ను అదుపు చేసుకోవడం అత్యవసరం.

"మీరు మీ పని పట్ల ఉత్సాహంగా, మక్కువతో ఉంటే మీరు ఎప్పటికీ అలసిపోరు. ఈ పరిశ్రమలో రెండున్నర దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా డిజైన్ గురించి నేను ఇంకా చాలా ఉత్సాహంగా ఉన్నాను" అంటూ ఆమె తన మాటలు ముగించారు.

వంద రెస్టారెంట్లకు ఆమె డిజైనర్

మిన్నీ భట్ స్నేహితునికి సహాయం చేయడం కోసం రెస్టారెంట్లను రూపొందించడం ప్రారంభించింది. తన వందో రెస్టారెంట్‌ని ఇప్పుడే డిజైన్ చేసి దాన్ని ప్రారంభించిన తర్వాత ఆమె తన ప్రయాణం, డిజైన్ సెన్సిబిలిటీతో పాటు తన పని ప్రక్రియ గురించి మనతో మాట్లాడుతుంది. అవేంటో మనమూ తెలుసుకుందాం...



మిన్నీ భట్ ఇంటీరియర్ డిజైనింగ్ ప్రోగ్రామ్‌లో అప్పుడే తన గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది. ఆ సమయంలో ఆమెకు ముంబైలోని జుహూలో సిల్వర్ బీచ్ కేఫ్‌ని ఏర్పాటు చేయడంలో సహాయం చేసే అవకాశం వచ్చింది. దాంతో విభిన్న ప్రదేశాలను డిజైన్ చేయడంలో తన నైపుణ్యానికి పదును పెట్టింది. "ఇది ఆమె స్నేహితునితో కలిసి చేస్తున్న ప్రాజెక్ట్. అతనికి తెలిసిన డిజైనర్లు ఎవ్వరూ లేరు. అందుకే నేను ఆ ప్రాజెక్ట్‌కు ఒప్పుకున్నాను' అని డిజైన్ వ్యవస్థాపరాలైనా మిన్నీ భట్ అంటున్నారు. "ఇది నా మొదటి కేఫ్ ప్రాజెక్ట్. ఇది బాగా మారింది. ఆ తర్వాత మేము ఒకటి లేదా రెండు ప్రాజెక్ట్‌లను పొందడం ప్రారంభించాం. మిగిలినవి వారు చెప్పినట్టు చరిత్ర. ఈ సంవత్సరం మిన్నీ తన వందో రెస్టారెంట్‌ని డిజైన్ చేసింది. ఆమె చేసిన పని ఆమెను దేశంలోని అన్ని రాష్ట్రాలకే కాదు ఇతర దేశాలకు కూడా తీసుకువెళ్లింది.

సాధించని ఘతన లేదు

"మీరు మీ పని పట్ల ఉత్సాహంగా, మక్కువతో ఉంటే మీరు ఎప్పుడూ అలసిపోరు. ఈ పరిశ్రమలో రెండున్నర దశాబ్దాల తర్వాత నేను ఇప్పటికీ డిజైన్ గురించి చాలా ఉత్సాహంగా ఉన్నాను" అంటున్నారు ఆమె. సైట్‌లో పని చేయడం, ట్రబుల్‌షూట్ చేయడం, ఫ్లోతో వెళ్లడంతో పాటు ఆమె సాధించని ఘనత లేదు. దక్షిణ ముంబైలోని వారసత్వ భవనంలో పెరిగి, చిన్నతనం నుండి ఆర్ట్ డెకో స్టైల్ ఆర్కిటెక్చర్ చూస్తూ ఎదిగిన ఆమె సున్నితత్వం శాశ్వతమైన డిజైన్‌పై మెరుగుపడింది. ఆమె వ్యక్తిత్వం, వారి సొంత ప్రత్యేక పాత్రను కలిగి ఉన్న విభిన్న ప్రదేశాలను సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. దాని కోసం క్లయింట్ సంక్షిప్త సమాచారాన్ని అర్థం చేసుకోవడం చాలా కీలకమని మిన్నీ అభిప్రాయపడ్డారు.



బహుముఖ ప్రజ్ఞ అవసరం

నివాసం ఉండే భవనం అయితే వారి జీవనశైలి, అభిరుచులు, ఇష్టాలు, అయిష్టాలు ముఖ్యం. అదే రెస్టారెంట్ లేదా కమర్షియల్ స్పేస్ అయితే అది బ్రాండ్ దేనికి ప్రాతినిధ్యం వహిస్తుందో, దాని నైతికత, అది వినియోగదారులకు అందించాలనుకునే అనుభవానికి సంబంధించినది. "కాబట్టి నా సొంత వ్యక్తిత్వం కంటే అది యజమాని గురించి మాట్లాడాలి" అని డిజైనర్ వివరిస్తున్నారు. "వాస్తవానికి డిజైన్‌లో బహుముఖ ప్రజ్ఞ అవసరం" అంటారు ఆమె. ఇది ఆమె పని పరిశీలనాత్మకంగా ఉండాలని డిమాండ్ చేస్తుంది. దీన్ని ఆమె కూడా అంగీకరించారు. అయితే ఇది ఎల్లప్పుడూ మినిమాలిస్టిక్‌గా ఉండనవసరం లేదని ఆమె వెంటనే ఎత్తి చూపుతున్నారు. క్లయింట్ కోరుకున్నట్టు వర్క్ చేయడం చాలా అవసరం అంటారు ఆమె.

సౌకర్యంగా లేనపుడు

"నా పని చాలావరకు సహజమైనది. నా ప్రేరణ ఫీల్డ్‌లో నా కండిషనింగ్ నుండి ప్రపంచవ్యాప్తంగా నా ప్రయాణాల నుండి వచ్చింది" మిన్నీ వివరించారు. క్లయింట్, డిజైనర్ వారు కోరుకునే మొత్తం లుక్, వైబ్ పరంగా ఒకే పేజీలో ఉండటం అత్యవసరం కాబట్టి పార్టీల సౌందర్య సున్నితత్వాలు సరిపోనప్పుడు ప్రాజెక్ట్‌ను గౌరవంగా తిరస్కరించడంలో ఆమె సంస్థ వెనుకడుగు వేయలేదు.

పనిని ఆమె ప్రేస్తుంది

కార్మికులు, కాంట్రాక్టర్లతో వ్యవహరించడం, ఆన్-సైట్ పరిశుభ్రత పట్ల వారికి అవగాహన కల్పించడం వంటి ఇతర సవాళ్లు తన పనిలో ఉన్నాయి. కొన్నేళ్లుగా మిన్నీ అన్నింటినీ తన పంథాలో తీసుకోవడం నేర్చుకుంది. ఆమె ప్రారంభించినప్పుడు సైట్‌లో ఇబ్బందికరంగా భావించిన టీనేజర్ ఇప్పుడు దానితో సౌకర్యంగా ఉండటమే కాకుండా వారు మహిళలతో మెరుగ్గా వ్యవహరిస్తారని కూడా భావిస్తారు. మహిళ కావడం ఆమెకు ఒక ప్రయోజనం. ప్రధానంగా ఆమె చేసే పనిని ఆమె ప్రేమిస్తుంది. "మీరు మీ పని పట్ల ఉత్సాహంగా, మక్కువతో ఉంటే మీరు ఎప్పటికీ అలసిపోరు. ఈ పరిశ్రమలో రెండున్నర దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా డిజైన్ గురించి నేను ఇంకా చాలా ఉత్సాహంగా ఉన్నాను" అంటూ ఆమె తన మాటలు ముగించారు.

చురుగ్గా పని చేసుకోవచ్చు



ఆరోగ్యం సహకరిస్తే గర్భిణిగా ఉన్నప్పుడు మహిళలు తమ తమ విధుల్లో కొనసాగడం వల్ల ఇటు తల్లికి, అటు పుట్టబోయే బిడ్డకు మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి

- తొమ్మిది నెలల పాటు చురుగ్గా పని చేయడం వల్ల సుఖ ప్రసవం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయట.
- ఇలా మనం ఎప్పుడూ పనిలో బిజీగా ఉండడం వల్ల లేనిపోని ఆలోచనలు మనసులోకి రాకుండా మానసికంగా దృఢంగా ఉండచ్చు.
- కొంతమంది కాబోయే తల్లులు పనిలోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. అలా వారు ప్రెగ్నెన్సీ అంతా హ్యాపీగా ఉంటే.. పుట్టబోయే బిడ్డ కూడా హ్యాపీగా, యాక్టివ్‌గా ఉండే అవకాశాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

అలాగే ఈ సమయంలో మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు..

- గర్భిణిగా ఉన్నప్పుడు కూడా కొంతమంది వ్యాయామాలు చేస్తుంటారు. అయితే మీ సొంత నిర్ణయం కాకుండా నిపుణుల సలహా మేరకే వాటిని చేయడం మంచిది. అలాగే మీ ఆరోగ్యం సహకరించకపోయినా వ్యాయామం చేసే విషయంలో మీ శరీరాన్ని అస్సలు బలవంత పెట్టద్దు. ఎందుకంటే ఇలా బలవంతంగా మీరు చేసే వ్యాయామాలు మీపై, మీ బిడ్డపై ప్రతికూల ప్రభావం చూపచ్చు.
- నెలలు నిండుతున్న కొద్దీ పెరుగుతున్న పొట్ట వల్ల అసౌకర్యం కలగచ్చు. ఈ క్రమంలో పొట్ట సపోర్ట్ కోసం గైనకాలజిస్ట్ సలహా మేరకు బెల్లీ బ్యాండ్ వాడచ్చు.
- గర్భిణిగా ఉన్నప్పుడు ఇంట్లోనే కాదు.. బయటికి వెళ్లినా సౌకర్యవంతంగా ఉండే దుస్తుల్ని ధరించడానికే మొగ్గు చూపాలి. వదులుగా ఉండే, కాటన్ తరహా దుస్తులు వేసుకుంటే కంఫర్టబుల్‌గా ఉంటుంది. అలాగే హీల్స్‌కు బదులుగా ఫ్లాట్‌గా ఉండే చెప్పులు ఎంచుకుంటే ఎలాంటి అసౌకర్యం ఉండదు.
- ఖాళీ సమయాల్లో మీకు నచ్చిన పనులు చేయడం, మ్యూజిక్ వినడం.. వంటివి చేస్తే మనసుకు, శరీరానికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. అలాగే సరిపడా నిద్ర పోవడం కూడా ముఖ్యమే!
- ఇక పని బిజీలో పడిపోయి నిర్ణీత వ్యవధిలో క్రమం తప్పకుండా డాక్టర్ చేత చెకప్ చేయించుకోవడం మాత్రం అస్సలు మర్చిపోవద్దు.
- ఇలా ఈ చిట్కాలన్నీ పాటిస్తూ గర్భిణిగా ఉన్న సమయంలోనూ హ్యాపీగా తమ తమ పనుల్ని, వృత్తి ఉద్యోగాల్ని కొనసాగించచ్చని చెబుతున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మరీ అలసటగా అనిపించినా, శరీరం సహకరించకపోయినా బలవంతంగా ముందుకెళ్లడం మాత్రం అస్సలు చేయద్దంటున్నారు. దీనివల్ల తల్లీబిడ్డలిద్దరి మీదా దాని ప్రభావం పడుతుందంటజ కాబట్టి ఇది గుర్తుపెట్టుకొని, నిపుణుల సలహా మేరకు మసలుకుంటే అటు ప్రెగ్నెన్సీని ఎంజాయ్ చేయచ్చు.. ఇటు మీ పనుల్నీ పూర్తిచేసుకోవచ్చు.

అదే ధర..అక్కడే ఊగిసలాట!

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఏడాది అన్నదాతలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ప్రకృతి విపత్తుల కారణంగా పంట నష్టపోయి దిగాలుగా ఉన్న అన్నదాతలకు పండిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. మార్కెట్‌లో ఆశించిన ధర లేకపోవడంతో పంటను ఇండ్లల్లోనే నిల్వ చేసుకున్నారు. ఈ ఏడాది దిగుబడులు 50శాతానికి పడిపోవడంతో పండిన ఆ కాస్త పంటనైనా గిట్టుబాటు ధరకు విక్రయించాలని అన్నదాతలు ఆశ పడుతున్నారు. కానీ ప్రభుత్వ మద్దతు ధర రూ.6,380 ఉండగా.. మార్కెట్‌లో ప్రయివేటుగా ప్రస్తుతం రూ.8,080 వరకు ఉంది. సీసీఐ ధర మంగళవారం నాటికి రూ.7,900గా నిర్ణయించారు. సీసీఐ కన్నా ప్రయివేటులోనే రూ.100 ఎక్కువగా ఉంది. ప్రయివేటులో తొలుత రూ.9,010 వరకు పలికిన ధర క్రమంగా దిగజారుతూ రూ.7,300కు పడిపోయింది. తాజాగా రోజు కొంచెం చొప్పున పెరుగుతూ ప్రస్తుతం రూ.8,080కి చేరింది. ఈ ధరకు ఏ మాత్రం గిట్టుబాటుకాని రైతులు పత్తిని విక్రయించేందుకు వెనుకాడుతున్నారు.

సీసీఐ ఉన్నా కనిపించని ప్రయోజనం..!

సీసీఐ (భారత పత్తి సంస్థ) వాణిజ్య పరంగా కొనుగోళ్లు చేపడితే రైతులకు లాభం జరుగుతుందని అందరూ భావించారు. అనుకున్నట్టుగానే సదరు ప్రభుత్వ రంగ సంస్థ పక్షం రోజుల కిందట వాణిజ్య కొనుగోళ్లను ప్రారంభించింది. కానీ ప్రయివేటు కంటే తక్కువగా ధర నిర్ణయించడంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం దక్కడం లేదు. ఇప్పటి వరకు సీసీఐ కనీసం కిలో పత్తి కూడా కొనలేదని అధికారవర్గాలు చెబుతున్నాయి. నామమాత్రంగానే రంగంలో ఉన్నామనే భ్రమలు కల్పిస్తోంది. ప్రయివేటు వ్యాపారస్తులు, సీసీఐ అధికారులు కుమ్మక్కు కావడంతోనే ధర పెంచడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పక్కనున్న మహారాష్ట్రలో సీసీఐ క్వింటాల్‌కు రూ.8300 వరకు చెల్లిస్తున్నట్టు తెలిసింది.

తెలంగాణలో మాత్రం ఆ ధరకు కొనుగోలు చేసేందుకు సిద్ధపడటం లేదని సమాచారం. తెలంగాణలో పన్నులు అధికంగా ఉండటంతోనే ధర అధికంగా చెల్లించడం లేదని తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌ను అనుసరించి ధర నిర్ణయిస్తున్న సీసీఐ రైతుల పరిస్థితిని పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కిందటేడాది ఈ సమయం వరకు మార్కెట్‌లో 5లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు జరగ్గా.. ఈ ఏడాది మాత్రం 2లక్షల క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని అధికారులు చెబుతున్నారు. రైతుల ఇండ్లలోనే అధికంగా నిల్వ ఉంది. కిందటేడాది క్వింటాల్‌కు రూ.10వేలకు పైగా ధర పలకడంతో ఈ ఏడాది కూడా అదే స్థాయికి వస్తుందని అన్నదాతలు గంపెడాశలు పెట్టుకున్నారు. అధికారులు, ప్రయివేటు వ్యాపారులు ఆ దిశగా ఆలోచన చేస్తే అన్నదాతలకు ప్రయోజనం

సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని వాణిజ్య పన్నుల శాఖ మాజీ అడిషనల్ కమిషనర్, ఎక్స్ ఐఓఎఫ్ఎస్, ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి సలహాదారులు, చీఫ్ గార్డెనర్ వై సత్యనారాయణ అన్నారు. ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి ఆరో వార్షికోత్సవ సభ, సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని అకాడమిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. వారి నుంచి ఎన్నో విషయాలను, ఒడిదుడుకులు వచ్చినపుడు ఎలా ఎదుర్కోవాలనే అంశాలను నేర్చుకోవడానికి వీలవుతుందని చెప్పారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు సిలబస్‌కు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలపైనా అవగాహన పెంచుకోవాలని కోరారు. అకాడమి ప్రిన్సిపాల్ కె సురేందర్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అకాడమి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె సతీష్ కుమార్, సిబ్బంది కోట మురళీకృష్ణ, బి రంజిత్ కుమార్, రాజా, రాజేందర్‌తోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణలో భారీగా ఐపీఎస్ ల బదిలీలు

హైదరాబాద్: తెలంగాణలో 29 మంది ఐపీఎస్‌లకు బదిలీలు జరిగాయి. ఇంటెలిజెన్స్ డీఐజీగా కార్తికేయ, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా రాజీవ్ రతన్ సహా. పలువురికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

సంఘర్ష్ యాత్ర షురూ

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతుందన్నారు. పెనాల్టీలు, పనిష్మెంట్లను విపరీతంగా పెంచడం ద్వారా ప్రమాదాలను తగ్గిస్తామని చెప్పడం మరో బూటకమని తెలిపారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు రవాణా రంగంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజల్లో చైతన్యం పెంచాలని, ప్రజా రవాణాను (ఆర్ సీని) మెరుగుపర్చాలన్నారు. రూ. 500ల నుంచి రూ.లక్ష ఫైన్‌తో పాటు, 3 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధిస్తున్నారని తెలిపారు. సిగ్నల్ జంప్, స్టాప్లైన్ దాటితే, తప్పు ఓవర్ టేక్ వంటి వాటికి రూ. 10,000ల వరకు ఫైన్ వేస్తున్నారన్నారు. అన్నిరకాల వాహనాలు ఆథరైజ్డ్ షోరూమ్‌ల్లోనే రిపేర్లు చేయించాలని, ఆ ఒరిజినల్ కంపెనీ వస్తువులనే వాడాలనడం ప్రజలపై భారాలు మోపడమేనని విమర్శించారు. కార్మికులు, ప్రజలకు నష్టం కలిగించే అనేక అంశాల్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పెను ప్రమాదంలోకి నెట్టబడుతున్నదని, దాని రక్షణ కోసం భారత రాజ్యాంగం 1970లో రాజ్యాంగ సవరణ చేసిన ఎం.వి. యాక్ట్ -1988 సెక్షన్ 11కు రక్షణ కల్పించారన్నారు. కానీ 2019 చట్టంలో దాని గురించి ఏమీ మాట్లాడకుండానే, అప్పటివరకు ఉన్న పర్మిట్ విధానంలో మార్పులు చేస్తూ కాంట్రాక్ట్ క్యారేజీ, స్టేజ్ క్యారేజీలుగా ఉన్న పర్మిట్లను నేషనల్ పర్మిట్‌గా మార్పు చేసి, ప్రయివేటు వాహన యజమానులను కూడా ఆర్టీసీ లాగా స్టేజీ క్యారేజులుగా నడుపుకునే అవకాశం కల్పించారని ఆరోపించారు. ఆర్టీసీ యాక్ట్ 1950 ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1:2 రేషియోలో మూలధన పెట్టుబడి పెట్టాలన్నారు. ఆర్టీసీ ఇస్తున్న సబ్సిడీలను కూడా పూర్తిగా తిరిగి చెల్లించడం లేదన్నారు. ప్రజల రవాణాకు అయ్యే ఖర్చు అనేక రెట్లు పెరుగుతుందన్నారు. ఆర్టీసీని పరిరక్షించుకోవలసిన అవసరం ప్రజలందరిపై ఉన్నదన్నారు. ఆర్టీసీ కార్మికోద్యమంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు అగ్రిగేటర్స్ సంస్థల దోపిడీ నుంచి, కేరళ రాష్ట్ర ప్రజలను కాపాడటం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వ "సవారీ" అనే యాప్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నదని, ఒక్క రాష్ట్ర ప్రభుత్వమే కేవలం 8% కమిషన్‌తో నడుపుతుంటే, దేశవ్యాప్తంగా ఇటువంటి వ్యవస్థను తీసుకొస్తే ఆ కమిషన్‌ను కనిష్ట స్థాయికి తగ్గించవచ్చన్నారు.

కాల్వొడ్డు నుంచి డిపో వరకు ర్యాలీ..

ఖమ్మం కాల్వొడ్డు నుంచి వందలాది ఆటోలతో ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో పాల్గొంటున్న నాయకులకు పూలమాలలు వేశారు. అక్కడి నుంచి జూబ్లీక్లబ్, ఓవర్ బ్రిడ్జి, మయూరి సెంటర్ మీదుగా యాత్ర బస్ డిపో వరకు సాగింది. అక్కడ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో పూలు చల్లుతూ నాయకులను స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు ఖమ్మం డిపోలో కలియతిరిగారు. గ్యారేజీ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం యాత్ర పునప్రారంభమైంది. ఖమ్మం నుంచి తిరిగి యాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. రాత్రి బస భద్రాచలంలో ఏర్పాటుచేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్, ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, జిల్లా ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రమ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్, మోహన్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శులు రమ్య, బండారు యాకయ్య, హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీను, ఏరియా నగరపాలక సంస్థ కార్పొరేటర్ వెంకట్రావు, ఆర్టీసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి ఎస్కే పర్వీన్, రాష్ట్ర కార్యదర్శి జె.పద్మావతి, ఖమ్మం డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ జి రామారావు, మాధవరావు, డిపో సహాయ కార్యదర్శి పి.నరసింహారావు, ఖమ్మం, మధిర డిపోల నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఒక్క నెలలో 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

- సింగరేణి ఆల్‌టైం రికార్డు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి సంస్థ రికార్డు సృష్టించింది. గతేడాది డిసెంబర్ నెలలో 67.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది. ఇది సంస్థ చరిత్రలోనే అత్యధికం. గత ఏడాది డిసెంబర్ నెలలో సాధించిన దానికన్నా 19 శాతం అధిక ఉత్పత్తిని సాధించింది. రోజుకు సగటున 2 లక్షల 18 వేల టన్నుల బొగ్గు రవాణా జరిపి మరో ఆల్‌టైం రికార్డు నెలకొల్పింది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బుధవారం ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ సంస్థ డైరెక్టర్లు, ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పై అంశాలను ఆయన వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 80 రోజులు అత్యంత కీలకమనీ, రోజుకు కనీసం 2 లక్షల 30 వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని ఆదేశించారు. ఇది సింగరేణి చరిత్రలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా నమోదు చేస్తుందని తెలిపారు. ఫలితంగా సంస్థ టర్నోవర్ 34 వేల కోట్లకుపైగా చేరి, అత్యధిక లాభాలు ఆర్జించే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మణుగురు, కొత్తగూడెం, రామగుండం రీజియన్, అంద్రియాల ప్రాజెక్టుల నుండి గరిష్ట స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగడంపై సంతోషం వ్యక్తం చేశారు

ప్రాజెక్టులకు తొందరగా అనుమతులివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక్క బ్యాక్ వాటర్ సమస్య మాత్రమే కాదనీ, అక్కడ ఏపీ కొత్త ప్రాజెక్టులను నిర్మించాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానిపై బోర్డు దృష్టి పెట్టాలనీ, ఉన్న పథకాలకు ఇబ్బంది లేకుండా క్లియరెన్స్ ఇస్తే తెలంగాణకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. పోలవరం బ్యాక్ వాటర్‌పై సర్వే చేయాలని మరోసారి కోరనున్నట్టు తెలిపారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానానికి తాము వ్యతిరేకం కాదనీ, ఏ రాష్ట్రానికి ఎంత నీరు అవసరం? ఏ రాష్ట్రంలో నీరెంత అందుబాటులో ఉంది? తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం జరగాలని కోరారు.

'గోదావరిపై శాస్త్రీయ అధ్యయనం అవసరం'

ఏఈ ఈఎన్సీ నారాయణరెడ్డి సైతం మాట్లాడుతూ గోదావరిపై శాస్త్రీయ అధ్యయనం సీబ్ల్యూసీతో చేయించాలని నిర్ణయం జరిగినట్టు చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాకు అభ్యంతరాలు ఉన్నాయని వివరించారు. ఉరి వేసే ముందు ఖైదీకి కూడా చివరి అవకాశం ఇస్తారని గుర్తు చేశారు. నీటి లభ్యత ఉండగా, గూడెం ప్రాజెక్టులో అదనపు ఎత్తిపోతల ఎందుకని ప్రశ్నించారు. పోలవరంపై చర్చించేందుకు గోదావరి బోర్డు సరైన వేదిక కాదని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యలపై ఇప్పటికే చర్చించామనీ, ఇప్పటికే ఆ సమస్యలు పరిష్కారమైనట్టు తెలిపారు.

'త్వరగా ఆధునీకరించాలి'

తెలంగాణ ఈఎన్సీ మురళధర్ మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్టు త్వరగా ఆధునీకరించాలని కోరినట్టు చెప్పారు. మొదటి ప్రాధాన్యంలో ఐదు అంతర్‌రాష్ట్ర సరిహద్దు పాయింట్ల వద్ద టెలిమెట్రీ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని చెప్పారు.

గతం...

కడెం-గూడెం ప్రాజెక్టుపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. కడెం ప్రాజెక్టుకు అవసరమైన నీటి లభ్యత ఉందనీ, గూడెం ఎత్తిపోతల పథకం నిర్మించాల్సిన అవసరం లేదంటూ గత ఆగస్టులో బోర్డుకు ఏపీ లేఖ రాసింది. అయితే కడెం ప్రాజెక్టులో పూడిక చేరడంతో మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందనీ, దీంతో ప్రత్యామ్నాయ ప్రాజెక్టును చేపట్టినట్టు తెలంగాణ అధికారులు స్పష్టం చేశారు. మరో వైపు గోదావరిలో నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం, తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలను ఇప్పటి వరకు నిర్ణయించకపోవడంతో రెండు రాష్ట్రాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతి జారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గోదావరిలో 75శాతం డిపెండబిలిటీ ఆధారంగా 3216 టీఎంసీల జలాల లభ్యత ఉందని, ఏపీకి 1360 టీఎంసీల లభ్యత ఉందని వ్యాప్కోస్ అనే సంస్థ అధ్యయనంలో తేలిందని ఏపీ అంటుండగా, తెలంగాణకు 1480 టీఎంసీల లభ్యత ఉందని, ఏపీకి 1486.55 టీఎంసీల లభ్యత ఉందని తెలంగాణ చెబుతున్నది. ఈ క్రమంలో గోదావరిలో వాస్తవ నీటి లభ్యతపై జాతీయ సంస్థతో అధ్యయనం చేయించాలని గతంలో బోర్డు ప్రతిపాదించింది.

31 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ : జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం నూతన పార్లమెంట్ భవనంలో తొలి రోజు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోపన్యాసం చేస్తారు. ఆమె రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత మొదటిసారిగా పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచనున్నారు. ఆ తరువాత పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. మరుసటి రోజు ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడతలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 10 వరకు, రెండో విడతలో మార్చి 6 నుంచి ఏప్రిల్ 6 వరకు జరగనున్నాయి. తొలి విడతలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, వార్షిక బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది. రెండో విడతలో పలు బిల్లులకు ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ చేయనుంది.

అబద్ధాలతో పాలన గణాంకాలతో గారడీ..

(మొదటిపేజీ తరువాయి)

ఏమంటున్నారంటే, " పే రోల్ డాటా అనేది ఆ నెలలో పెరిగిన చందాదార్ల సంఖ్య మాత్రమే. దీనిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటే వాస్తవ ముఖచిత్రం బయటకు రాదు" అని అన్నారు. ఈపీఎఫ్‌వో తాజా గణాంకాల ప్రకారం, 2021-22 లెక్కలు డిసెంబర్‌లో బయటకు వచ్చాయి. దీని ప్రకారం 2021-22లో ఈపీఎఫ్‌వో చందాదార్ల సంఖ్య 4.63 కోట్లమంది. అంతక్రితం 2020-21తో పోల్చితే సభ్యుల సంఖ్య 6వేలు మాత్రమే పెరిగింది. కరోనాకు ముందు ఏడాది 2019-20లో 4.89 కోట్లుంది. దీంతో పోల్చితే సంఘటితరంగంలో చందాదార్ల సంఖ్యలో తగ్గుదల 5.3శాతం ఉంది. వీరంతా కరోనా తర్వాత ఉద్యోగాలు కోల్పోయినవారే. దీనిని పైకి రానివ్వకుండా 2021-22లో నెలవారీ చందాదార్ల సంఖ్యను చూపుతూ, "చూశారా పే రోల్ సంఖ్య పెరిగింది. కేంద్రం చేపట్టిన చర్యలవల్లే ఉపాధి రంగం కోలుకుంది. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తునా"మని బీజేపీ నాయకులు, పాలకులు ప్రచారం చేస్తున్నారు.

మరోమారు బీజేపీ వస్తే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సమస్యలపై నిరంతరం స్పందించే గొప్ప విధానమే కమ్యూనిజమని కొనియాడారు. దోపిడీ నుంచి విముక్తి చేసే ఆలోచనలకు పదును పెట్టి తీసుకొచ్చిన సిద్ధాంతమే మార్క్సిజమని చెప్పారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కరీంనగర్ జిల్లా మొదటి పార్లమెంట్ సభ్యులు బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. వామపక్ష నాయకులు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య వంటి అనేక మంది పోరాటాల వల్లనే దేశంలోగానీ, ఆయా రాష్ట్రాల్లోగానీ ఆయా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు కారణం కమ్యూనిస్టుల పోరాటాలేనని గుర్తుచేశారు. ప్రజలకు సంక్షేమాలను అందించలేకపోతే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలు ఎక్కడ తిరగబడతారో అన్న అభద్రత ఆయా ప్రభుత్వాల్లో ఉంటుందన్నారు. ఎవరికైనా అధికారం ముఖ్యం కాదని, వ్యవస్థ ధ్వంసం కావొద్దు అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో కుహనా దేశభక్తులు ప్రమాదకరంగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బీజేపీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉన్న దేశంలో కులాలు, మతాల పేరిట విభజించు.. పాలించు పద్ధతిలో కేంద్రంలోని బీజేపీ సర్కారు వ్యవహరిస్తోందని చెప్పారు. దేశంలోని లక్షలాది కోట్ల విలువైన సంపదను సర్వనాశనం చేస్తుందని, ప్రజలకు అన్యాయం చేస్తోందని అన్నారు. దేశ సంపదను అప్పనంగా అంబానీ, ఆదానీలకు అప్పగిస్తుందని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో నయాభారత్ నిర్మాణం కోసం అడుగులు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ప్రజా గాయకురాలు విమలక్క తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో యువజనోత్సవాలు



నవతెలంగాణ-సరూర్‌నగర్

రంగారెడ్డి జిల్లా యువజనోత్సవాలు సరూర్‌గర్ ఇండోర్ స్టేడియంలో మంగవారం ఘనంగా జరిగాయి. వివిధ మండలాలలోని కళాకారులు పాల్గొని జానపద సంగీతం, జానపద నృత్యాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని సర్టిఫికెట్స్, మెమోంటోలతో సత్కరించారు. ఇందులో ప్రథమ బహుమతి పొందినవారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్ రావు, జడ్జిలు జ్వాలాముఖి, రాధికా, ఉద్యోగులు పాల్గొన్నారు.

కారును ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు

ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ట్రావెల్ బస్సు కారును ఢీకొడంతో ముగ్గురికి గాయాలైన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళరం జరిగింది. సీఐ వాసవి స్వామి తెలిపిన వివరాల ప్రకారం అనిల్, శ్రీధర్, నవీన్ కుమార్ అనే ముగ్గురు స్నేహితులు తమ కియో సేల్డోస్ కారు (టీఎస్10ఇ డబ్ల్యూ1069)లో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వస్తున్నారు. అబ్దుల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 65పైకి చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన ఆరెంజ్ ట్రావెల్ బస్సు (ఏ ఆర్ 02, 4197) అతివేగంగా కారును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్‌ఎఫ్

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేదలకు అపన్నహస్తంగా మారిందని విద్యాశాఖ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మమ్మిడిపల్లి గ్రామానికి చెందిన కె. నరసింహ యాదవ్ తండ్రి చెన్నయ్య యాదవ్ అనారోగ్య కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందులతో కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్‌ను సంప్రదించారు. ఆయన విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థించగా చికిత్స నిమిత్తం ముందస్తు ఎల్వోసీ రూ.1.50 లక్ష మంజూరు చేయించి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే సీఎం సహాయ నిధి పథకం అమలు చేస్తుందన్నారు. అనంతరం చెక్కును స్వీకరించిన బాధితులు నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులు కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ కలిసి మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15,16వ డివిజన్లలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అధిక పన్నులు వసూలు చేస్తున్నారని, దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పక్కన ఉన్న జీహెచ్ఎంసీలో సైతం ఇంతగా ఇంటి పన్నులు, వ్యాపార పన్నులు లేవని చెప్పారు. పన్నులు తగ్గించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా కవిత బాల్ రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షులు గంగమ్మ, మాజీ వార్డు మెంబర్ కీసర యాది రెడ్డి, ఐతే భాస్కర్, బిచ్చా నాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, రామకృష్ణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లోని ప్రముఖ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొ. ఎన్వీ రమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవీఎస్ఆర్ వంటి కళాశాలలో ఎంతో అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని, విద్యార్థులు మంచిర్యాంకు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దానికి కావాల్సిన డేటామీద ప్రొఫెసర్లకు అవగాహన కల్పించారు. అనంతరం మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ఎం. కృష్ణకుమార్, ప్రిన్సిపాల్ ప్రొ.కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్జీఎస్ మూర్తి, ప్రొ.ఎన్వీ రమణారావును పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీన్, సీఎస్సీ హెచ్ఓడీ ప్రొ. ప్రసన్నకుమార్, డీన్, ఐటీ హెచ్ఓడీ ప్రొ.వేణుగోపాల్ రావు, హెచ్ఓడీలు ప్రొ. కామేశ్వరరావు, ప్రొ. సూర్యనారాయణ, ప్రొ.మాధవి, ప్రొ. సీవీ గోపాలకృష్ణ, ప్రొ. శ్రీనివాస శర్మ, ప్రొ. సుబ్రహ్మణ్యం, ప్రొ స్రవంతి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్లమ్ ఏరియాపై దృష్టి కేంద్రీకరించండి

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, కార్పొరేటర్ లక్ష్మణ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

స్లమ్ ఏరియాపై దృష్టి కేంద్రీకరించాలని పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, కార్పొరేటర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ పరిధిలో అనేక కాలనీలు అభివృద్ధి నోచుకోక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, అలాంటి వాటిని గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు పేదల చెంతకు'



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల చెంతకు చేరుతుండటంతో ప్రజల్లో సంతోషం ఉప్పొంగుతుందని లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సురమైగూడ చెందిన అల్లం రాధికకు రూ.60 వేలు, ఇనాంగూడ చెందిన దేశారం వేణుగోపాల్ గౌడ్‌కు రూ.31 వేలు, అంతటి అవినాష్ లకు రూ. 26 వేలు చొప్పున లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావడంతో ప్రజల్లో ఆనందం వెలువెత్తుతున్నాయన్నారు. వివిధ కారణాల దృష్ట్యా అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాతి ప్రదీప్, సుర్వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా.. అవయవదానమే మిన్న

- జీవన్ మృతుల అవయవాలతో బాధితులకు కొత్త జీవితం
- 'బీ ద చేంజ్ ఫౌండేషన్' చైర్మెన్ రామ్ కల్యాణ్ చల్లా



నవతెలంగాణ-హయత్‌నగర్

మానవ తప్పిదాలు, ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని సంఘటనలు, ప్రమాదాలు జరిగినప్పుడు ఆయా సందర్భాల్లో కోల్పోయిన అవయవాలను, తిరిగి క్షతగాత్రులకు అమర్చడానికి ప్రజలంతా అవయవ దాతలుగా ముందుకు రావాలని 'బీ ద చేంజ్ ఫౌండేషన్' చైర్మెన్, ప్రవాస భారతీయుడు రామ్ కల్యాణ్ చల్లా పిలుపునిచ్చారు. అన్ని దానాల కన్నా. అవయవదానమే ఎంతో ప్రధానమైనదని, దీని ద్వారా అనేక మంది క్షతగాత్రులకు కొత్త జీవితాలను అందించవచ్చని సూచించారు. 2017 నుంచి అవయవ దానం ఆవశ్యకత పట్ల తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జీవన్ మృతుల అవయవాలను దానం చేయడానికి ఆయా కుటుంబాల సభ్యులు ముందుకు రావాలని కోరారు. జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా 2022లో 680 అవయవ మార్పిడి చికిత్సలు జరిగాయన్నారు. అవయవ మార్పిడి చేయించుకున్న కొంతమంది బాధితులకు తమ సంస్థ ద్వారా మందులు, ఇతర సహాయ, సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. 2023 జనవరి ఒకటో తేదీన జనార్ధన్, జయ చంద్రారెడ్డి చారిటబుల్ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన అవగాహన సదస్సులో దాదాపు 250 మంది అవయవ దాతలుగా తమ సమ్మతిని తెలియజేశారని చెప్పారు. రానున్న రోజుల్లో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రవాస భారతీయుల సహాయ సహకారాలతో పెద్దఎత్తున అవయవ దాన కార్యక్రమ ఆవశ్యకతను వివరించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తామన్నారు. రాం కల్యాణ్ తండ్రి చల్లా.రాధాకృష్ణ పోలీస్ శాఖలో డీఎస్పీగా రిటైర్ అయిన తర్వాత 2015లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మరణించారని గుర్తుచేశారు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితులు మరెవరికి రాకూడదని తమ కుటుంబం అనుభవించిన కష్టాలను, మరెవరూ అనుభవించకూడదనే ఉద్దేశంతో 'బీ ద చేంజ్' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి తన తండ్రి స్మారకార్థం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఘట్‌కేసర్

తరతరాల చీకటిని విద్య ద్వారా తరిమేసిన భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్ సబిత అన్నారు. ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్పలో ఐద్వా, సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేశంలో మెజార్టీ ప్రజలను మనుస్మృతి తప్పుడు అధర్మ శాస్త్రాలు చదువుకు దూరం ఉంచితే సావిత్రిబాయి శూద్రులకు, మహిళలకు చదువు నేర్పిందన్నారు. ఆమె జన్మదినాన్ని దేశ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జి నాగమణి, ఉపాధ్యక్షులు కె. అలివేలు, బి. సునీత, కె. శోభ, సీఐటీయూ నాయకులు, శాంతమ్మ శ్రావణి, జంగమ్మ ఐలమ్మ కె. రాణి, ఎం. లక్ష్మి, ఏ. అరుణ, జె. ప్రమీల, ఎస్ కుమారి, కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మి, డి. జ్యోతి, ఎం. రాజేశ్వరి, భాగ్య, అలివేలు, విజయ తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్పలో

అక్బర్‌బాగ్ చౌరస్తాలో



ఎల్బీనగర్: భారత్ దేశ తొలి మహిళా ఉపాధ్యాయులు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అక్బర్ బాగ్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా ప్రతినిధి లింగాల హరి గౌడ్, మలక్‌పేట్ కన్వీనర్ బాసుపల్లి నవీన్ రెడ్డి, కొత్తకాపు రవీందర్ రెడ్డి, బొక్క మధుసూదన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింహ, చందు ప్రదీప్, ఓబీసీ మోర్చా కన్వీనర్ గంగిశెట్టి రాజేష్, అక్బర్‌బాగ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వై.సతీష్, చంద్రకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు గీతారెడ్డి, బ్రహ్మం, శ్రీనివాసులు, రాఘవాచారి, బీజేపీ నాయకులు, కాలనీవాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో..



నాగోల్: భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయులు, రచయిత్రి సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి కుల, మత, భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సాయినగర్ కాలనీలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..



అబ్దుల్లాపూర్‌మెట్: బీఎస్పీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను లష్కర్ గూడ, అనాజీ పూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం జ్ఞాన సమాజం వైపు పేద ప్రజలను నడిపిన వెలుగు దీపం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయి కుమార్ గౌడ్, సర్పంచ్ ఏసూరి పారిజాత శేఖర్, బీఎస్పీ మండల జనరల్ సెక్రెటరీ పచ్చగల జంగయ్య కోశాధికారి చిత్రం కృష్ణ, గ్యార రాజు, బాబు, వెంకటేశ్, బాల్‌రాజ్, శంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్‌లో..

సరూర్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను సరూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్య సమితి ప్రెసిడెంట్ ఆకుల అరవింద్ కుమార్, బబ్బురి ఆనంద్, యాంద్ర లోకేష్, కల్పనా, కబీర్‌దాస్, రవీందర్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

హయత్‌నగర్, మన్సూరాబాద్‌లలో



హయత్‌నగర్: హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్‌లలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవానం ఘనంగా నిర్వహించారు. హయత్‌నగర్‌కు చెందిన పారంద స్వామి, ఎర్ర రవీందర్, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విగ్రహాల దాత బాబు యాదవ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, బండారి భాస్కర్, ఏర్పుల నర్సింహ, బర్రె రాజ్ కుమార్, ఏర్పుల నరసింహ, ఆవుల సురేందర్, ఎత్తరి భీమయ్య, గజ్జి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

తుర్కయాంజల్: సావిత్రిబాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీసీ మహిళ సంఘం వేదవతిని ఘనంగా సన్మానించారు.



రవీంద్రభారతిలో వేదవతికి సన్మానం

ప్రమాదవశాత్తు జారిపడి కూలి మృతి

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రమాదవశాత్తు ఓ భవన నిర్మాణంపై నుంచి జారిపడి దినసరి కూలి మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సాకు చెందిన దుశాసన పరిడా(44) దినసరి కూలి ఎల్బీనగర్‌లోని గ్రీన్ లీవీస్ నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. పనిచేసే క్రమంలో మంగళవారం భవనం 8వ అంతస్తుపై నుంచి జారిపడిపోయాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



ప్రముఖ కళాకారులు, రచయిత, సోషల్ వర్కర్ డా.పెండెం కృష్ణ కుమార్ తెలంగాణ స్టేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు డీజీపీ అంజనీ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యావరణ రక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరుతూ క్లాత్ సంచులను డీజీపీకి అందజేశారు.

-నవతెలంగాణ, హయత్‌నగర్



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, సభ్యులు వేణుగోపాల్, రాజేందర్ రెడ్డి, నాగరాజు, విద్యాసాగర్, కాలనీవాసులు కోటేశ్వరయ్య, రామ్మోహన్, రామిరెడ్డి, ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-హస్తినాపురం

ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి తొలగించాలి

- గ్రీన్‌పార్క్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి
- కలెక్టర్ అమోయ్‌కుమార్‌ని కలిసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

గ్రీన్‌పార్క్ కాలనీని ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి తొలగించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఎఫ్‌టీఎల్ సమస్యపై లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, గ్రీన్‌పార్క్ కాలనీవాసులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ప్రతిక్ జైన్‌ని మంగళవారం కలిశారు. ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌పార్క్ కాలనీ చెరువు వాటర్ బెల్ట్ అని 2008లో జీఓ తీసుకువచ్చారని, దీనివల్ల ఎఫ్‌టీఎల్ పరిధి బఫర్ జోన్ పరిధిలో ఉన్నవి, బఫర్ జోన్ బయట ఉన్న వాటికి అనుమతులు రావడం లేదన్నారు. 2014లో ఆర్‌వీ సొల్యూషన్, జీహెచ్ఎంసీ, ఎఫ్‌టీఎల్ సర్వే చేయడం కోసం వచ్చారని, తదనంతరం ఆర్‌వీ సొల్యూషన్ వారు కాలనీ మొత్తం ఎఫ్‌టీఎల్‌లోకి చేర్చారని గుర్తుచేశారు. దీనివల్ల దాదాపు 800 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, రీ సర్వే చేసి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే యూఎల్‌సీ సమస్యలు కూడా పరిష్కారం చేయాలని సూచించారు. కలెక్టర్ స్పందిస్తూ గ్రీన్‌పార్క్ కాలనీవాసులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వెంటనే రీ సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో హెచ్ఎండీఏ అధికారులు, జీహెచ్ఎంసీ లేక్ అధికారులు, రెవెన్యూ అధికారులు, నాయకులు, గ్రీన్‌పార్క్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కమలేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, తిలక్, సభ్యులు రామయ్య, మహిపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం

- ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్
- బస్తీ దవాఖాన పరిశీలన



వతెలంగాణ-ఘట్‌కేసర్

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో బస్తీ దవాఖానాను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రణీందర్ రెడ్డి, యువ నాయకుడు సారా శ్రీనివాస్ గౌడ్, పిట్ల విజయ్ ముదిరాజ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు తప్పవని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ అమలుచేస్తున్నారా? లేదా? అని అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు వాడిపోయిన కూరగాయలు, నాసిరకం బియ్యం భోజనం అందజేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. పిల్లలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, లేకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాపి రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రహీమ్, బీఆర్ఎస్ నాయకులు కందకట్ల మాధవ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మల్కాజిగిరి
బుధవారం 04 డిసెంబర్ 2022

మంత్రి సత్యవతి రాథోడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) మంగళవారం గిరిజన సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి డాక్టర్ ముజీబ్ పుచ్చగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 6న నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో జరిగే టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరు కావాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ ముఖీమ్ ఖురేషీ, మొహమ్మద్ పాల్గొన్నారు.

బోర్డు సీఈవోను కలిసిన మాజీ సభ్యులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

నూతన సంవత్సరం పురస్కరించుకొని బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్‌ను కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యులు మంగళవారం కలిశారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మాజీ సభ్యులు పాండు యాదవ్ ప్రభాకర్, లోకనాథం తదితరులు సీఈఓను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి పలు విషయాలను సిఈఓ దష్టికి తీసుకువెళ్లారు.

'మన ఊరు-మన బడి' పనులు పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య
- జిల్లా విద్యాశాఖ అధికారిణితో కలిసి పాఠశాలల సందర్శన



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడికి సంబంధించిన పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వంద శాతం పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. మంగళవారం మన ఊరు-మన బడి పనుల పురోగతిపై జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారితో అదనపు కలెక్టర్ జిల్లాలోని కీసర మండలం చీర్యాల, తిమ్మాయి పల్లి, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా పాఠశాలల ఆవరణలో జరుగుతున్న పనులను ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, డీఈఈలు, ఏఈలతో కలిసి పరిశీలించారు. జిల్లాలోని పాఠశాలల్లో పనులను వేగవంతం చేసి వంద శాతం పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత పాఠశాలలో చేపట్టిన పనులు, వాటికి కేటాయించిన బడ్జెట్ కేటాయింపులతో పాటు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించారు. ప్రతీ మండలంలో ఎంపిక చేసిన రెండు పాఠశాలల్లో చేపట్టిన పనులు వంద శాతం పూర్తి కావాలని, ప్రారంభోత్సవానికి సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఏఈ జగపతి బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకష్ణ, చీర్యాల గ్రామ సర్పంచ్ టి.ధర్మేందర్, ఉప సర్పంచ్ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామ కూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మంత్రి ఛాంబర్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్చాలతో మంత్రి, కలెక్టర్‌ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్నారు. ఈ విషయంలో తన సహాయ, సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ హరీశ్‌తో పాటు అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యా నాయక్, ఆర్డీవో రవి, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సొంత నిధులతో టాయిలెట్‌ల నిర్మాణం చేపడుతున్న శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం మూడో వార్డు మడ్ ఫోర్టు అంబేద్కర్ హట్స్ ప్రాంతంలో శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ గణేష్ సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు మంగళవారం శ్రీ గణేష్ అంబేద్కర్ హట్స్ ప్రాంతంలో పర్యటించి టాయిలెట్ల పనులను పరిశీలించారు. స్థానిక మహిళల సమస్య తెలుసుకొని వారికి టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నందుకు శ్రీ గణేష్ కు స్థానికులు ధన్యవాదాలు చెప్పారు శ్రీ గణేష్ మాట్లాడుతూ ఇతర నాయకులు కూడా దృష్టి సారిస్తే మడ్ ఫోర్ట్, గుడిసెవా సులకు కనీస వసతులు కలుగుతా యన్నారు. కంటోన్మెంట్ మాజీ సభ్యుడు ప్రభాకర్, కాంగ్రెస్, బీజేపీ నాయకుల ఇక్కడకు వచ్చారని... హామీలిచ్చి వెళ్లారని ఒక్కరూ వారి బాధలు పట్టించుకోలేదని అన్నారు. తాను ఒక్కడినే ముందుకు వచ్చి టాయిలెట్ల నిర్మాణ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే సాయ న్న, బోర్డ్ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్‌లు ముం దుకు వచ్చి గుడిసెవాసుల సమస్య పరిష్కరించాలని కోరారు. డ్రయినేజీ, వాటర్ లైన్ వేసేందుకు చర్యలు తీసు కుంటామని హామీచ్చారు. సమస్యలు పరిష్క రిస్తున్న గణేష్ కు మహిళలు అండగా ఉంటామన్నారు. అనంతరం గణేష్‌కు మహిళలు తిలకం దిద్ది శాలువాతో సత్కరించారు. బస్తి సంఘం అధ్యక్షుడు ఉత్తరయ్య, రంగన్న, సోములా, పార్వతి, సునీత, సుజాత, చిట్టెమ్మ, వెంకట్ రాములు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉపయోగపడేలా 'టీఎంవీఐఏ' డైరీ

- రవాణాశాఖ అభివృద్ధికి పాపారావు చేస్తున్న సేవలు అభినందనీయం
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్(టీఎంవీఐఏ) డైరీ, క్యాలెండర్ ఉద్యోగులందరి రోజువారి విధులకు ఉపయోగపడే విధంగా అద్భుతంగా రూపొందించారని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. టీఎంవీఐఏ అధ్యక్షులు డాక్టర్ కె.పాపారావు తన సంఘం సభ్యులకు చేస్తున్న సేవలను కొనియాడుతూ, రవాణాశాఖ అభివృద్ధి కోసం ఎంతో దోహదపడుతున్నారన్నారు. మంగళవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కేంద్ర కార్యాలయంలోని సమావేశ మందిరంలో టీఎంవీఐఏ డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. తెలంగాణ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, రవాణా కమిషనర్ బుద్ధ ప్రకాష్, సంయుక్త కమిషనర్‌లు సి.రమేష్, జె.పాండురంగ నాయక్, సి.మమతా ప్రసాద్ పాల్గొన్నారు. టీఎంవీఐఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, జోనల్ అధ్యక్షులు రాంచందర్, జయచందర్, ఆర్టీవోలు, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అనంతరం టీఎంవీఐఏ అధ్యక్షులు డాక్టర్ కె.పాపారావు మాట్లాడుతూ తమ సభ్యుల సమస్యలపై మంత్రి స్పందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అలాగే రవాణా శాఖ కార్యదర్శి, కమిషనర్ తమ సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



దమ్మాయిగూడా మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి

- చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దమ్మాయిగూడా మున్సిపాల్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని 4వ వార్డు ఇస్తారి కాలనీలో రూ. 20 లక్షల మున్సిపల్ నిధులతో భూగర్భ మురికి కాల్వ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలక వర్గం కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాధిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్వామి, 4వ వార్డు కౌన్సిలర్ మంగల్ పురి వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్, హరి గౌడ్, కొత్త శ్రీనివాస్ గౌడ్, కాజామీయా, వినయ్, బాకర్,మణికంఠ, కనకయ్యా తదితరులు పాల్గొన్నారు.

భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సావిత్రిబాయి పూలే

- పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు
- సావిత్రిబాయి పూలే జయంతి



కీసరలో.. (మేడ్చల్ కలెక్టరేట్)

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సావిత్రిబాయి పూలే అని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కీసర మండల కేంద్రంలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే మహిళా అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పీఆర్‌టీయూటీఎస్ తరపున సన్మానించారు. , పీఆర్‌టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీఆర్‌టీయూటీఎస్‌లో మహిళా ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం , పీఆర్‌టీయూటీఎస్‌తోనే సాధ్యమన్నారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుర్రం చెన్నకేశవరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్రెడ్డి, కీసర మండల ఉపాధ్యక్షులు జలాల్పురం సత్తిరెడ్డి, బోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వై రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, టీజీ పేట రాష్ట్ర కోశాధికారి నాగరాజు, కీసర మండల అధ్యక్షులు పాండురంగ విట్టల్, ప్రధాన కార్యదర్శి చీర యాదగిరి, కాప్రా అధ్యక్షులు వాస కష్ణ, మూడు చింతలపల్లి ప్రధాన కార్యదర్శి బిక్షపతి, మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర బాధ్యులు వేదవతి తదితరులు పాల్గొన్నారు.



చక్రిపురం క్రాస్ రోడ్డులో..(కాప్రా)

కాప్రా : కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చక్రిపురం క్రాస్ రోడ్డులో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లాలాపేట్ లల్లు ముదిరాజ్, కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఆడపిల్లల చదువు, వాళ్ళ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రి బాయి పూలే అన్నారు. బాలికల కోసం పూణేలో మొట్ట మొదటి పాఠశాలను ఆమె ప్రారంభించి చదువు చెప్పిందని తెలిపారు. సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డల పాండు, యువత అధ్యక్ష కార్యదర్శులు చింతల శేఖర్ ముదిరాజ్, చాగంటి రవీందర్ ముదిరాజ్, నాయకులు ప్రేమ ముదిరాజ్, కొలిపాక కనకయ్య ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, గంజి రాములు ముదిరాజ్, వినోద్ ముదిరాజ్, లడ్డు ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, చైతన్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



రవీంద్ర భారతిలో.. (కాప్రా)

రవీంద్ర భారతిలో జాతీయ బీసీ మహిళ సంఘం వారి ఆధ్వర్యంలో సేవా, రాజకీయ రంగంలో విశేష ప్రతిభ కనబర్చినందుకు గాను చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను సావిత్రిబాయి పూలే అవార్డుతో మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణం కష్ణ మోహన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బీసీ వెల్ఫేర్ శాఖ ప్రినిపాల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్, శుభప్రద్ పటేల్, ఉపేందర్, బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, మహిళ సంఘం అధ్యక్షురాలు మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-కాప్రా



సీఐటీయూ రాష్ట్ర కార్యాలయ నిర్మాణం కోసం చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని గండూర్ ఫుడ్స్ కార్మికులు రూ. 1,27,000 సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరావు, యూనియన్ నాయకులు ఎం శ్రీనివాసరావుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గండూరి ఫుడ్స్ కార్మికులకు సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు ఆంజనేయులు, ఆఫీస్ బేరర్స్ హాజరయ్యారు.

అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తాం

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.



మంగళవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు శ్రీపురం కాలనీ, ఎల్మోట్ కాలనీలో రూ. 13 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు చైర్మెన్ శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ చింతల సరిత రమేశ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

- జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహేజాది



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టి అమలు చేస్తోన్న కార్యక్రమాలను అర్హులైన వారిందరికీ అందేలా చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో మైనారిటీల సంక్షేమం, అభివద్ధికి సంబంధించిన కార్యక్రమాలు వంద శాతం అమలు చేయాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహేజాది అన్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో పాటు ఆయా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ షాహేజాది మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి మైనారిటీలకు సంబంధించి పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, అప్పుడే పురోగతి ఎంత వరకు వచ్చింది ఏఏ స్థాయిలో ఉన్నాయనే వివరాలు తెలుస్తాయన్నారు. షీ-టీమ్స్ వివరాలను ఆయా కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, యువతులతో పాటు మహిళలకు తెలియజేయాలని అందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు వంద శాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు అంకితభావంతో, సమర్థవంతంగా పని చేస్తే ఎంతో మంది జీవితాలలో మార్పు వస్తుందని, ప్రభుత్వాల లక్ష్యం కూడా నెరవేరుతుందని స్పష్టం చేశారు. అనంతరం ప్రభుత్వం అందించే పథకాలు తదితర అంశాలతో పాటు ప్రధాన మంత్రి పదిహేను సూత్రాల పథకం అమలు తీరుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహేజా అడిగి తెలుసుకొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ లెవల్ కోఆర్డినేటర్, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, జిల్లా విద్యా శాఖ అధికారి విజయకుమారి, జిల్లా సంక్షేమాధికారిణి పావని, జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి శాఖ అధికారిణి ఝాన్సీ రాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ కిశోర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, ఏసీపీ రామలింగరాజు, కీసర ఆర్డీవో రవి, బలరాం, యువజన క్రీడల అధికారి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు 29,501

పురుషులు 15,425 మహిళలు 14,074

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించి నియోజకవర్గంలోని ఓటర్ల సంఖ్య లెక్క తేల్చారు. హైదరాబాద్-ఉమ్మడి మహబూబ్‌నగర్-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో టీచర్ ఓటర్లు 29,501మంది ఉన్నారు. పాత మూడు జిల్లాలు ప్రస్తుతం 9 జిల్లాల్లో విస్తరించి ఉంది. మొత్తం ఓటర్లలో పురుషులు 15,425 మంది, మహిళలు 14,074, ఇతరులు ఇద్దరు ఓటర్లు ఉన్నారు. 9 జిల్లాల్లో 126 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 8,687 మంది, అత్యల్పంగా నారాయణ్‌పేట్ జిల్లాలో 688 మంది ఓటర్లు ఉన్నారు. మహబూబ్‌నగర్‌లో 3,567, నాగర్‌కర్నూల్‌లో 1804, వనపర్తిలో 1399, జోగులాంబ-గద్వాల్‌లో 873, నారాయణ్‌పేట్‌లో 688, రంగారెడ్డిలో 8687, వికారాబాద్‌లో 1937, మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 6771, హైదరాబాద్ జిల్లాలో 3775 మంది ఓటర్లు ఉన్నారు.

డిప్యూటీ మేయర్ శ్రీలతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ



జీహెచ్‌ఎంసీ పరిధిలోని సరూర్ నగర్, హయత్ నగర్‌కు చెందిన డిప్యూటీ కమిషనర్ శ్రీ కృష్ణయ్య, దివాకర్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను తార్నాకలోని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఫూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి







నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సావిత్రిబాయి ఫూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ కార్యదర్శి శ్యామ్ డిమాండ్ చేశారు. ఫూలే 192 వ జయంతి సందర్భంగా సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో కోఠి మహిళా కళాశాలలో ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్, ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా నాయకులు దేవేందర్, రమ్య, మానస, ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ : ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సావిత్రిబాయి ఫూలే 192వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఆర్ మూర్తి మాట్లాడారు. ఫూలే జయంతి సందర్భంగా కేవలం పూలమాలలు వేసి నమస్కరించడం కాకుండా ఆమె గురించి ప్రతి మహిళా, ప్రతి ఒక్కరూ యాధిలో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు సాయికిరణ్, శ్రీను, పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు శరణ్య, అక్షయ, మధుమతి, జ్యోతి, గణేష్, శ్రీధర్, పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : ఫూలే 192వ జయంతిని సీఐటీయూ వెంగళరావు నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చంద్రశేఖర రావు ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాపర్తి అశోక్, జి.భిక్షపతి, ఎండి ఆసిఫ్, మహబూబ్, రహీం, పి.లింగయ్య ఎం.లక్ష్మణ్, డేవిడ్, అజ్జు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : సావిత్రి బాయిఫూలే జయంతిని "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం"గా జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగ రాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి సునీల్ అధ్యక్షతన బోరబండ బాలికల గురుకులంలో ఫూలే 192వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరా జు మాట్లడుతూ దేశంలో మహిళలకు విద్యను అందించాలని అనేక అవమానాలు ఎదుర్కొని పాఠశాలలు నెలకొల్పి చదువును చెప్పిన నట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్‌రెడ్డి మాట్ల డుతూ సతి సహగమనం లాంటి సాంఘిక దురాచారం పోవాలని పోరాడిన పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభరాణి, ఎస్ఎఫ్ఐ బోరబండ కార్యదర్శి సునీల్, నగర నాయకులు నాగేందర్, శివ ఎ పాల్గొన్నారు.



అంతరించిపోతున్న దేశ కళలను భవిష్యత్ తరాలకు అందించాలి



రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అంతరించిపోతున్న దేశ కళలను భావిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్ అన్నారు. ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం కోఠిలోని ఎస్బీఐ బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓయూవెరే పేరిట ఏర్పాటు చేసిన ఆర్ట్ క్యాంపును బ్యాంక్ సీజీఎం అమిత్ జింగ్రాన్‌తో కలిసి జయేష్ రంజన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ఎస్బీఐ ఈ ఆర్ట్ క్యాంపును నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపులో రాష్ట్రంలోని 27 మంది ప్రముఖ చిత్రకారులు నేతృత్వంలో ఐదు రోజుల పాటు వివిధ చిత్రాలు వేయనున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి గల చిత్రకారులు వారి సలహాలతో క్యాంప్‌లో పాల్గొని వారి సృజనాత్మకతను ప్రదర్శించవచ్చు అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా సేవలందిస్తున్న ఎస్బీఐ ఆర్థిక లావాదేవీలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందని ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్ అన్నారు. అందులో భాగంగానే 20 ఏండ్లుగా ఈ ఆర్ట్ క్యాంపును నిర్వహిస్తూ చిత్రకారులను సన్మానిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు ఈ ఆర్ట్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్యం అలరించింది. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్, అధికారులు, హైదరాబాద్ సర్కిల్ ఎస్బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్ జింగ్రాన్, ఆర్ట్ గ్యాలరీ కో-ఆర్డినేటర్ ఆశా రాధిక, లేడీస్ క్లబ్ మహిళా ప్రతినిధులు, చిత్రకారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీన యాదగిరిగుట్టలో నిర్వహించనున్న బీసీ విద్యుత్ ఉద్యోగుల 17వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కాచిగూడలోని అభినందన్ హోటల్లో నిర్వహించిన సమావేశంలో విద్యుత్ ఉద్యోగుల అధ్యక్షులు కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బ్రహ్మేందర్ రావుతో కలిసి మాట్లాడారు. విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. బీసీ ఉద్యోగుల్లో క్రిమిలేయరును వెంటనే రద్దు చేయాలనీ, విద్యుత్ బీసీ ఉద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయనీ, వారికి కావాల్సిన ప్రమోషన్లు, ఇతర సౌకర్యాలను కల్పించకపోగా.. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదన్నారు. బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయనీ, 16 రాష్ట్రాల నుంచి పార్లమెంట్‌లో బీసీ ప్రాతినిధ్యం లేదన్నారు. 2009 నుంచి నేరుగా నియమించబడిన ఉద్యోగులను సీనియార్టీని ప్రతిపాదికాదన అర్హులైన వారందరికీ ప్రమోషన్లు కల్పించాలనీ, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను షరతులతో కూడిన ప్రమోషన్లను వెంటనే నిలిపివేయాలనీ, హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలనీ, విద్యుత్ కంపెనీల యజమానుల ఆగడాలపై ప్రభుత్వలపై సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం విద్యుత్ ఉద్యోగుల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, అశోక్ కుమార్, నరేందర్ విజయ్ కుమార్ డాక్టర్ చంద్రుడు, నీలం వెంకటేష్, కిషోర్ కుమార్, ఇతర నాయఽకులు, తదితరులు పాల్గొన్నారు.

46,340 మంది ఉద్యోగులకు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు

టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్
ఆర్టీసీ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ

నెల రోజుల్లోనే ఆర్టీసీలోని 46,340 మంది ఉద్యోగులకు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. గ్రాండ్ హెల్త్ చాలెంజ్ పేరుతో నిర్వహించిన ఈ పరీక్షల్లో భాగంగా తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న దాదాపు 300 మంది ఉద్యోగుల ప్రాణాలను కాపాడామన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిలో చల్లా చారిటబుల్ ట్రస్ట్‌తో కలిసి నెలకొల్పిన బ్లడ్ బ్యాంకును మంగళవారం సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం గ్రాండ్ హెల్త్ చాలెంజ్, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యం, నైపుణ్య శిక్షణపై దృష్టి సారించామని తెలిపారు. గతంలో రెండు నెలల్లో విడతల వారీగా 50 వేల మంది సిబ్బందికి నైపుణ్య శిక్షణ అందించామన్నారు. గత నవంబర్‌లో నిర్వహించిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో సేకరించిన సిబ్బంది ఆరోగ్య సంబంధిత డేటా ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే ప్రతి డిపోలో హెల్త్ వాలంటీర్లను నియమించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్టీసీ సిబ్బంది, ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని దానాల్లోకెల్లా రక్త దానం గొప్పదన్నారు. అనంతరం ఆస్పత్రిలో నూతనంగా నెలకొల్పిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషీన్‌ను ఆయన ప్రారంచించి, ఆర్టీసీ భవన విస్తరణ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి, రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అడ్వైజర్ సైదిరెడ్డి, సీపీఎం కృష్ణకాంత్, సీఎఫ్ఎం విజయపుష్ప, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ, మెడికల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షల్లేకుండా రూ.3వేల జీవన భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-ఓయూ



బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షల్లేకుండా జీవన భృతి రూ.3వేలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలనీ, జీవో 41 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. మంగళవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా నవయుగ బీడీ కార్మిక సంఘం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అనురాధ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది బీడీ కార్మికులు కనీస వేతనాల్లేక వారి జీవన స్థితిగతులు దెబ్బతిన్నాయన్నారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా దాని కనుగుణంగా వీరి వేతనాలు పెరగకపోవడంతో కనీసం జీవించే స్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులందరికీ రూ.3వేల జీవన భృతి ఇస్తామని హామీనిచ్చి నేడు పట్టించుకోవడంలేదన్నారు. జీవన భృతి ఇవ్వడానికి అనేక ఆంక్షలు పెడుతూ బీడీ కార్మికులను శారీరకంగా మానసికంగా హింసకు గురి చేస్తున్నట్టు తెలిపారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి వారి జీవితాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ సొంత ఇల్లు లేని వారనీ, వీరందరికీ యుద్ధ ప్రాతిపదికన డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కి మెమోరండం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పద్మారావుగౌడ్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నవయుగ బీడీ కార్మిక సంఘం నాయకులు మల్లేశ్, మణెమ్మ, భులక్ష్మి, పద్మ రాజమణి, లక్ష్మి, కళావతి, వనజ, భవాని పాల్గొన్నారు.

ఆటో స్క్రాప్‌ను వెంటనే పునరుద్ధరించాలి

వేలాది మంది ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం
రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నెల రోజుల నుంచి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆర్టీఏ ఆఫీసులలో ఆటో డ్రైవర్ల సేవలు, పనులు ఆగిపోయాయనీ, పాత ఆటోలు స్క్రాప్ కొత్త ఆటోలు కొనుగోలు చేసుకోవడానికి అవకాశం ఉన్న స్క్రాప్ విధానంను నిలిపేయడం వల్ల వేలాది మంది ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం జరుగుతుందనీ, వెంటనే ఆటో స్క్రాప్ పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు బి.వెంకటేశం (ఏఐటీయూసీ), అమానుల్లా ఖాన్ (తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్), వి.కిరణ్ (ఐ.ఎఫ్.టి.యు), వి.మారయ్య (తెరాసకెవి), కృష్ణ (సిఐటియు) జి.మల్లేష్ (ఐ.ఎన్.టి.యు.సి) ఎంఏ.సలీం (కెసిఆర్ సేవా దళ్) మీర్జా రఫాత్ బేగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్) కోరారు. మంగళవారం హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎవరైనా ఆటో డ్రైవర్ కొత్త ఆటో కొనుక్కోవాలంటే పాత ఆటోను స్క్రాప్ చేసి కొత్త ఆటోను కొనుక్కునే అవకాశం ఉన్నదన్నారు. స్క్రాప్‌ను తాత్కాలికంగా ఆపటం వల్ల ఆటో ధరలు విపరీతంగా పెరిగి బ్లాక్ మార్కెట్ జరుగుతుందనీ, దీని వల్ల వేలాది మంది ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఆటో ఫిట్, పర్మిట్, రెన్యువల్, కొత్త ఆటోల రిజిస్ట్రేషన్ల పనులు జరగకపోవటం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారనీ, కొంత మంది ఆర్టీఏ ఏజెంట్లు యూనియన్ ముసుగులో ఉండి ఆర్టీఏ అధికారులపై స్క్రాప్ విధానంపై అనేకమైన ఆరోపణలు చేసి పనులు జరగకుండా సామాన్య ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఏజెంట్లపై యూనియన్ల పేర్లు చెప్పి ఆర్టీయేలలో బ్రోకర్ పని చేసే కొంత మంది అవినీతి నాయకులు ఆర్టీయే అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు కలిగితున్నారన్నారు. ఇలాంటి మోసపూరితమైన ఏజెంటు నాయకులపై కఠిన చర్యలు తీసుకుని, ఏదైనా ఆర్టీఏ ఆఫీసులలో అవకతవకలు జరిగితే వాటిని సరిదిద్ది రానున్న రోజుల్లో ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇప్పటికే ఆర్టీఏ ఆఫీసులలో పనులు నిలిచిపోవటం వల్ల స్క్రాప్ విధానం ఆగిపోవటం వల్ల ఆటో ధరలు విపరీతంగా పెరిగి బడుగు, బలహీన వర్గాల మైనార్టీ డ్రైవర్ల నడ్డివిరిచినట్టు అవుతున్నదనీ, రాష్ట్ర రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆర్టీఏ ఆఫీసులలో సేవలు, పనులను, ఆటో స్క్రాప్ పునరుద్ధరించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో తమ డిమాండ్లు, సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర నేతలు ఆర్.మల్లేష్, సిహెచ్.జంగయ్య, జె.శ్యామ్ నాయక్, కొమురెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెలికి తీయడంలో పత్రికలు కీలకం

నవతెలంగాణ-ధూల్ పేట్



ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పత్రికలు కీలకమని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్ అన్నారు. నవతెలంగాణ - 2023 సౌత్ జోన్ క్యాలెండర్‌ను జోన్ ఇన్‌చార్జి వెంకట స్వామితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ప్రజలకు, ప్రతినిధులకు వారధిగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల కష్టాలు మర్చిపోయారా..?

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ఉద్యమంలో కేంద్ర బిందువైన కార్మికుల కష్టాలు మరిచిపోయారా అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. మంగళవారం నిమ్స్ హాస్పటల్ కార్మిక సంఘం అధ్యక్షులు కొండపల్లి శివకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా జెండాను ఎగరేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన కార్మికులను మర్చి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. 35 ఏండ్లుగా తక్కువ వేతనంతో పని చేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన లేబర్ కమిషన్ ఆదేశాలు అమలు చేసిన కరువు భత్యం, మరణించిన కార్మికులకు ప్రత్యేక ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు యాదగిరి, బీమమ్మ, ఎం.ఆనంద్, వెంకన్న నాయకులు నరసింహరావు, భూవారి గణేష్, మమేష్, విజయ్, బొప్పారం, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ శ్రీనివాసచారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గ్రంథాలయ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అయోధ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీ రమేష్, కార్యదర్శి బి.మహేందర్, కోశాధికారి శంకర్ వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి సుభేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మేధావులను ప్రపంచానికి అందించిన చరిత్ర ఓయూది

నవతెలంగాణ-ఓయూ



ప్రతిభ గల ఎంతో మంది వివిధ రంగాల్లో మేధావు లను ప్రపంచానికి అందించిన గొప్ప చరిత్ర ఓయూకు ఉందని రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డాక్టర్ సతీశ్ రెడ్డి అన్నారు. వందేండ్లకుపైగా చరిత్ర గల ఉస్మానియా ప్రస్తుతం పరివర్తన చెందుతోందన్న ఆయన ఓయూ కేంద్రంగా ఎన్నో అంకుర సంస్థలు ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో వీసీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఐఐటీలు సహా ఉన్నత విద్యా సంస్థల్లో చదివిన 75శాతం మంది మేధావులు గతంలో విదేశాలకు వలస వెళ్లేవారన్నారు. ప్రస్తుతం 75శాతం మంది తిరిగి భారత్ వస్తున్నారని తెలిపారు. ఉస్మానియాతో తనకున్న 35 ఏండ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సతీష్ రెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో పూర్వ విద్యార్థులు ఉస్మానియా పురోభివృద్ధికి వెన్నెముకగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ అల్యూమినీ మీట్ ద్వారా ఓయూ వీసీ గ్లోబల్ మైండ్స్‌ను ఒక్కచోటకు చేర్చినందుకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.బీజే రావు అభినందించారు. కంటెంట్ కన్నా ఆలోచనలు ముఖ్యమైనవని అనీ, ఈ విషయంలో ఉస్మానియా వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పరిమిత వనరుల ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా పని చేయాలని తెలిపారు. హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్, కేంబ్రిడ్జ్ సహా ఇతర సంస్థలతో పోల్చుకోకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలకు ఓయూ ఏ మాత్రం తీసిపోదని టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని మెటాస్టాసిస్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొ. రఘు కల్లూరి అన్నారు. ప్రపంచానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ నాయకత్వం వహిస్తుందని వివరించారు. 21 పాయింట్ అజెండా ద్వారా ఓయూ పురోభివృద్ధికి కృషి చేస్తున్నామని ఓయూ వీసీ ప్రొ.రవిందర్ అన్నారు. మరిన్ని ఉత్తమ పరిశోధనలు చేయటంతో పాటు పరిశోధకులను ప్రోత్సహించేందుకు ఉపకులపతి అవార్డు ఏర్పాటు చేసినట్టు వివరించారు. విద్యావేత్తలు, పరిశోధనలలో ఉపాధ్యాయుల సహకారాన్ని గుర్తించాల్సిన అవసరాన్ని చెప్పారు. దేశానికి చదువుల మార్గం చూపిన సావిత్రీభా యి పూలే జయంతి కూడా ఇవాళే రావటం ఆనందంగా ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి అన్నారు. అనంతరం డాక్టర్ సతీశ్ రెడ్డి, బీజేరావు చేతుల మీదుగా ఉత్తమ పరిశోధనా అవార్డులను అందజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొ.ఎ.రామకృష్ణ, ఓయూ సైన్స్ కళశాల కెమిస్ట్రీ విభాగం ప్రొ.పి.మురళీధర్‌రెడ్డి, ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీరింగ్ నుంచి ప్రొ.శశికాంత్, కెమిస్ట్రీ నుంచి డాక్టర్ పి.మురళీధర్ రెడ్డి, ప్రత్యేక విభాగంలో డాక్టర్ టి.జ్యోతి, మెకానికల్ ఇంజినీరింగ్ నుంచి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొ.అశోక్ కుమార్, అనుబంధ కళాశాలల విభాగంలో సీబీఐటీ అసో సియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సుధాకర్ బాబు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్. పి.లక్ష్మీ నారాయణ, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, ప్రొఫె సర్ మంగు, ప్రొ.సయ్యదా ఉన్నీసా, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఎస్ఐ, కానిస్టేబుల్' సమస్యల పరిష్కారానికి జైలుకైనా సిద్ధం



కొలువుల జాతర కాదు కొలువుల దందా
సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నర్సింహా

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్ఐ, కానిస్టేబుల్ సమస్యల పరిష్కారానికి జైలుకైనా సిద్ధమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నర్సింహా అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్ లోని సత్య నారాయణరెడ్డి భవన్‌లో "ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు కేవలం ప్రకటనల వరకే పరిమితం అయ్యాయనీ, నిరుద్యోగులకు నష్టం చేసే విధి విధానాలను అమలు చేస్తూ యువతకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్నది కొలువుల జాతర కాదనీ, కొలువుల దందా అన్నారు. అశాస్త్రీయ విధానాలతో పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ వ్యవహరిస్తుందనీ, దీని కారణంగానే అభ్యర్థులు పోరాటం చేస్తున్నారనీ, కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా సమీక్ష చేసి సమస్యను పరిష్కరించాల్సిన గురుతర బాధ్యతను మరచి, చోద్యం చూడటం సిగ్గుచేటన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఉపాధ్యక్షులు నేర్లకంటి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఉపాధ్యక్షులు రెహమాన్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత భరోసా

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్ మెట్

ముఖ్యమంత్రి సహాయ నధి పేదలకు కొండంత భరోసా అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ముఠా పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు ఆరోగ్య సమస్యలు వచ్చినా అధైర్యపడొద్దనీ, ముఖ్యమంత్రి సహాయనిధి వారికి కొండంత భరోసానిస్తుందని తెలిపారు. పేదలు ఈ సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ల అధ్యక్షులు రాకేష్ కుమార్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ మొజేస్, మచ్చ కుర్తి ప్రభాకర్, సోమ సుందర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అంబర్‌ఫేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌లో స్థానిక అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నెహ్రూ నగర్‌కు నూతన డ్రయినేజీ పైప్ లైన్ మంజూరైందనీ, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం బస్తీ వాసులు కాలనీలో విద్యుత్ వైర్లను సరిచేయించాలనీ, పలు చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయాలనీ, పారిశుధ్య సిబ్బంది సరిగ్గా రావడం లేదనీ, దోమల నివారణ చర్యలు చేపట్టాలనీ, పలు ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసురు కాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నెహ్రూ నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్వరలోనే టైల్స్ వేయించడం, షెడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ షాకీర్, జీహెచ్‌ఎంసీ ఈఈ శంకర్, డీఈ దుర్గాప్రసాద్, ఇర్స్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, సూపర్వైజర్ తిరుపతి, ఎలక్ట్రికల్ డీఈ వెంకటరమణ, ఏఈ అంజన్, నాయకులు భరత్, కాలేరు రాము, బాలరాజు, సంతోష్, కాలేరు రాజు, లక్ష్మి, మహేష్, ఇసుబ్, వెంకట్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మేడ్చల్

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీసీ జాతీయ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య కాచిగూడలోని హోటల్ అభినందన గ్రాండ్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్, నాయకులు సంగం నాయుడు, ఎలిగేటి నాగరాజు, రాంచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-మేడ్చల్

ప్రముఖ సంఘసంస్కర్త, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పారిశ్రామికవాడలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్క నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల హరి పాల్గొన్నారు.

జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.శంకర్

నవతెలంగాణ-కెపిహెచ్‌బి

జనవరి 3వ తేదిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా జెఎన్‌టీయూ ప్రగతినగర్ ఆటో స్టాండ్ వద్ద సీపీఐ(ఎం) సీఐటీయూ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు సీఐటీయూ ఆటో స్టాండ్ అధ్యక్షులు బాబునాయక్, మాజీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సింగాటి ప్రభుదాస్, కార్యదర్శి వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు. 3వేల ఏండ్లుగా శూద్రులకు మహిళలకు చదువును నిషేధించిన మనస్మృతిని ఛేదించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలో నయాగావ్‌లో సావిత్రిబాయి పూలే జన్మించారని, తన 9వ ఏట మహాత్మ జ్యోతిరావు పూలేని వివాహమాడిందని అన్నారు. తన భర్త వద్దనే అక్షరజ్ఞానం నేర్చుకొని ఉపాధ్యాయురాలుగా ఎదిగి శూద్రులకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు చదువులు చెప్పిందని అన్నారు. ఎన్నో విక్షేతలు, అవమానాలు, దాడులను సైతం ఎదుర్కొని సొంతంగా పాఠశాల ఏర్పాటు చేసి చదువులు చెప్పిన మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందారని కీర్తించారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తిరిగి మనస్మృతిని తీసుకురావాలనే ప్రయత్నం కుట్రలు చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్లో నూతన విద్యా విధానం 2020 బిల్లును అమలు చేసుకుని 300 ఏళ్ల కిందట మెజార్టీ ప్రజలకు చదువును ఎలాగైతే దూరం చేశారో, మళ్లీ ఆ కుట్రలు మొదలుపెట్టిందని అన్నారు. విద్యారంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందని అన్నారు. నిరుపేదలు, దళితులు చదువుకొనలేక ఉన్నత విద్యకు దూరం కావడం తప్ప ఈ బిల్లు వల్ల ఒరిగేదేమీ లేదని చెప్పారు. నూతన విద్యా విధానం అమలు చేయడం ద్వారా ప్రైవేటీకరణ కార్పొరేటీ కరణ, కేంద్రీకరణ వంటి లక్ష్యాలు సాధించాలని భావిస్తుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే కరువు కాటకాలలో ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు అక్కడ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, చివరకు ఆ ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న ఆమె కన్నుమూశారని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం, సమాజం కోసం సేవ చేసినటువంటి సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవం జనవరి 3ను మొదటి భారతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, బాలు, శ్రీను, దుర్గేష్, రమేష్, నర్సింహులు, నరసింహ, జ్ఞానేశ్వర్, రజని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు





కేపీహెచ్‌బి 3వ ఫేజ్లో ... నిమ్న వర్గాల అభ్యున్నతికి మహాత్మా సావిత్రిబాయి పూలే కృషి చేశారని, మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కట్టా నరసింగరావు అన్నారు. మంగళవారం భారతీయ సంఘ సంస్కర్త మహాత్మా సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో 3వ ఫేస్ కట్టా వారి సేవా కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, శ్రీరామ్ దాస్ రఘురామ్, కామని నరసింహారెడ్డి, పుసునూరు నాగేశ్వరరావు, అతోట శివరామకుమార్, వడ్లమూడి శ్రీనివాసరావు, పాతూరి మద్దిరామయ్య, రామసహాయం బుచ్చిరెడ్డి, యలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్యాంకుమార్, నరహరి, దొరబాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చరిత్రలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలు నెరవేరాలంటే దేశవ్యాప్తంగా అక్షరాస్యతను పెంచాలని గుర్తుచేశారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, డీవైఎఫ్ఐ, ఐద్వా, అంజయ్య, స్వాతి, ప్రజాసంఘాల పోరాటవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మేడ్చల్

2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రిని కలసినవారిలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, మున్సి పాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్ బత్తుల శివకుమార్ యాదవ్, గిర్మాపూర్ మాజీ సర్పంచ్ బాల్లప్ప, నాయకులు వంగేటి హన్మంత్‌రెడ్డి, ఆనంద్, రాజిరెడ్డి, ఒగ్గు శంకర్ తదితరులు ఉన్నారు.

మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు

2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సంత్కరించి, పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, జాకట దేవరాజ్, తుడుం గణేష్, పెంజర్ల స్వామి యాదవ్, జంగా హరికృష్ణ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల మధుకర్ యాదవ్, నారెడ్డి రవీందర్‌రెడ్డి, సాటే నరేందర్ వంజరి, నడికొప్పు నాగరాజు ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య
- ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన అభిషేక్ అగస్త్య
- మన బస్తి-మన బడి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-శామీర్‌పేట

కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు వసతుల కల్పన కోసం మన బస్తి మన బడి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభేషేక్ అగస్త్య అన్నారు.

తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో మన బస్తి మన బడి కింద ఎంపికైన ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం మేడ్చల్ అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య డీఈఓ విజయ కుమారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మన బస్తి - మన బడి కింద జరుగుతున్న ఎలక్ట్రిఫికేషన్, ప్రహరీగోడ, టాయిలెట్స్ నిర్మాణం, తాగునీరు సౌకర్యం, మేజర్, మైనర్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పొలమొల్ల పాండు, మున్సిపల్ డీఈ సునీత, ఏఈ రాజశేఖర్, ఎంపఓ.రవీంద్రరాజు, స్కూల్ చైర్మెన్ కృష్ణ, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, కట్టెల రవీందర్, ప్రధానోపాధ్యాయులు కుమార్, ఉపాధ్యాయులు సత్యం, స్నేహలత, రాజు, రాధ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డి ఇలాకాలో బీఆర్ఎస్‌లో విభేదాలు..?

- బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల వ్యవహారం మంత్రి మల్లారెడ్డికి తలనొప్పిగా మారిందా?
- అధికార బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల విమర్శలతో ఇతర పార్టీ నాయకుల రాజకీయ ఎత్తుగడ

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ ఒకవైపు కౌన్సిలర్లు మరోవైపు ఉండడంతో రోజురోజుకు రాజకీయ పరిణామాలు మారుతున్నాయని పురపాలక సంఘం సహా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారనే గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదే అదనుగా చూసుకున్న పలు ఇతర రాజకీయ పార్టీల నాయకులు అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. దాంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డికి సొంత పార్టీ నాయకులే తలనొప్పిగా మారే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

ఫ్లెక్సీ లొల్లి : మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రధాన చౌరస్తాపై నూతన సంవత్సర, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక కౌన్సిలర్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అందులో చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి రెడ్డి ఫోటో లేకపోవడంతో పట్టణ ప్రజలతోపాటు మండల ప్రజలను షాక్‌కు గురిచేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం సన్నగిల్లుతుందనే మాటలు వినిపిస్తున్నాయి. ఇందుకు మూల కారణం అధికార పార్టీ కౌన్సిలర్లేనని పట్టణ ప్రజలు అంటున్నారు.



మంత్రి మల్లారెడ్డికి తలనొప్పిగా మారిన మేడ్చల్ కౌన్సిలర్లు..!

మేడ్చల్ పురపాలిక సంఘంను అభివృద్ధి చేయాల్సింది పోయి అధికార పార్టీ కౌన్సిలర్లు ఒక వర్గంగా ఏర్పడి వారు ఎన్నుకున్న చైర్‌పర్సన్‌నే విస్మరిస్తున్నారని స్థానిక ప్రజలు వారిపై మండిపడుతున్నారు. అభివృద్ధిని ఎక్కడికక్కడ వదిలేసి పదవుల కోసం కొట్లాడే కౌన్సిలర్లను ఎందుకు ఎన్నుకున్నాం రా నాయనా అనే అభిప్రాయాలు ప్రజల నోటి నుంచి వినబడుతున్నాయి.



రాబోయే కాలానికి ముందస్తు ప్రణాళిక

- రూ.3866.41 కోట్ల వ్యయంతో 31 ఎస్టీపీల నిర్మాణం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగరంలో వంద శాతం మురుగు నీటి శుద్ధి లక్ష్యంగా జలమండలి మూడు ప్యాకేజీల్లో రూ.3866.41కోట్ల వ్యయంతో నిర్మిస్తోన్న 31 ఎస్టీపీల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ అర్బన్ అగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజు 1950 మిలియన్ గ్యాలన్ల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ఇందులో జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 మిలియన్ గ్యాలన్లు ఉత్పత్తి అవుతుంది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం ఉన్న 25 సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా 772 మిలియన్ గ్యాలన్లు మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. మిగతా 878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రం చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం మొదటి దశలో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పత్తయ్యే మురుగును శుద్ధి చేసేందుకు వీటిని నిర్మిస్తున్నారు. ఇందులో 978 ఎంఎల్డీల సామర్థ్యం గల ఎస్టీపీలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసి జీహెచ్ఎంసీ పరిధిలో వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు. మిగిలిన ప్రాంతాల్లోని ఎస్టీపీలను నవంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారు.



త్వరలో అందుబాటులోకి ఎస్టీపీ

దుర్గం చెరువు వద్ద జలమండలి నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్టీపీ) నెల రోజుల్లో అందుబాటులోకి తేనున్నట్టు ఎండీ దానకిశోర్ తెలిపారు. దుర్గం చెరువు, కోకాపేట్, అత్తాపూర్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఎస్టీపీలను మంగళవారం ఎండీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ 7 ఎంఎల్డీల సామర్థ్యం, సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో నిర్మిస్తున్న దుర్గం చెరువు ఎస్టీపీ సివిల్ పనులు 95 శాతం పూర్తయ్యాయని, తొందర్లోనే మిగతా వాటిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ తొందరగా పూర్తిచేయాలన్నారు. పనులు జరిగే ప్రాంతంలో, కార్మికులు తగిన భద్రతా చర్యలు పాటించేలా చూడాలని ఆదేశించారు. అన్ని ఎస్టీపీల ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం, పచ్చదనం కోసం గార్డెనింగ్, అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌బాబు, ఎస్టీపీ సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

400 లీటర్ల హాష్ ఆయిల్ స్వాధీనం

నలుగురు అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హాష్ ఆయిల్‌ను సప్లరు చేస్తున్న ప్రధాన నిందితుడితో పాటు అతని ముగ్గురు అనుచరులను హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-ఎన్ఇడబ్ల్యూ), చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 60బాటిళ్లలోని 400లీటర్ల హాష్ ఆయిల్‌తోపాటు మూడు సెల్‌ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ జి.చక్రవర్తి తెలిపిన వివరాల మేరకు కుత్బుల్లాపూర్‌కు చెందిన ఎన్.ప్రవీణ్‌కుమార్ వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి నగరంలో విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో సులువుగా డబ్బులు వస్తుండడంతో హాష్ ఆయిల్‌పై దృష్టి సారించాడు. ఇందులో భాగంగా పటాన్‌చెరుకు చెందిన పి.మోహన్ యాదవ్, కూకట్‌పల్లికి చెందిన పి.కల్యాణ్, బి.సురేష్‌తో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొస్తున్న నిందితులు హాష్ ఆయిల్‌ను తయారు చేస్తున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగుళూర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు హాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు. పెద్దఎత్తున ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా దేశవ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి, హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్సుమెంట్ బృందం, చిక్కడపల్లి పోలీసులతో కలిసి నిందితులను అరెస్టు చేశారు. డ్రగ్స్‌కు, గంజాయికి యువకులు దూరంగా ఉండాలని డీసీపీ కోరారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో సంజేయ్‌కుమార్, ఎస్ఐ సి.వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM-XII M.M.CYBERABAD AT: RAJENDRANAGAR
O. S. No. 581 of 2022

Between:
Mr. Sheik Ansar Basha and others ...Plaintiffs
And
All Concerned and (2) others .....Defendants

To.
All Concerned

Please take Summons that the above said suit has been filed by the Plaintiffs praying the Hon'ble Court to pass a Judgment and Decree in favour of the Plaintiffs and against the Defendants by declaring them that Plaintiffs are lawful legal heirs of late Smt Azmath W/o Sheik Ansar Basha and consequently declare them absolute owners in respect of Suit Schedule Property. The Hon'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter to 30-01-2023 at 10-30 a.m. for your appearance.

Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XII M.M CYBERABAD AT: RAJENDRANAGAR)
K. Shyam Sander Rao
Advocate T.S/878/99
At. H.No.23-182/2, Road No.11, Madhuranagar Colony. Shamshabad Village and Mandal, R.R.District - 501218 (M) 98482 71069

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT : AT HYDERABAD
O.P. No. : 1069 of 2021

Between:-
Khaja Bee @ Khaja Begurn ....Petitioner
A N D
TSRTC and others ...Respondents

To,
V.Naveen Kumar, Sto,, V.Sudharshan; Aged. 51 years, occ. Driver, R/o.17-2-626, Saidabad, Hyderabad.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for death of by name Mohd Abbumiya @ Mohd Barkat Ali, in a motor vehicle accident which occurred on 18-02-2021 under the limits of P.S.Kandukur. The above case is posted to 03-02-2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided expa te.

(BY ORDER OF THE COURT)
K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioner
Flat No.212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-36.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT. AT. HYDERABAD.
O.S. No. 3073 of 2020.

Between:
Bank of Baroda, Charminar Branch, Hyderabad. .....Plaintiff.
And
Smt. S. Sunitha .....Defendants.

To,
Smt. S. Sunitha, W/o. S. Gopal, Aged abiut: 35 years, Occ: Not knows to Plaintiff, R/o H. No. 18-7-614/20/A, Hanuman Nagar, Uppuguda, Hyderabad.

NOTICE

Please take notice that the Plaintiff filed above suit against you for recovery of money. The Hon'ble Court posted the matter on 09-01-2023 for your appearance.

Therefore you are hereby required to appear before the Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through an advocate. Otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
SUDINI YADAGIRI REDDY
SONAILA SATYANARAYANA
Advocates
Plot No.1, H.No. 8-1-9/3/4/1, Kranthi Nagar, Karmanghat, R.R.Dist, Hyd. Mobile Nos.9849117626/8179350818.

IN THE COURT OF THE HON'BLE III Addl. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURT AT: L B NAGAR
O S NO. 2032 OF 2017

Between:-
Canara Bank, Vanasthalipuram Branch, Hyderabad. .....PLAINTIFF
AND
Mr. Koyyada Prabhakar & ANOTHER .....DEFENDANTS

To,
Mr. Bommagoni Bikshamaiah, S/o A. Laxmaiah, R/o H. No.11-14-147/2, L B Nagar, Hyderabad ......DEFENDANT No.2

Please Take Notice that the above Suit is filed against you for recovery of amount of RS. 3,49,684.24 Ps the Hon'ble court posted above case on 09/01/2023 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
CASE POSTED TO 09/01/2023
K.V.L.Narasimha Rao & B L S R Rajeswari, Advocates,
R/o H. No.1-6-169, Flat No.G-2, Sri Seshkamala Arcade, Phanigiri Colony, Chaitanyapuri, Dilsukh Nagar

---

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII M.M CYBERABAD AT: RAJENDRANAGAR
O.S. No. 560 of 2022

Between:
Sri Basani Kurdu Marreddy and another .....Plaintiffs
And
All Concerned and (2) others ....Defendants

To.
All Concerned

Please take Summons that the above said suit has been filed by the Plaintiffs praying the Hon'ble Court to pass a Judgment and Decree in favour of the Plaintiffis and against the Defendants by declaring them that Plaintiffs are lawful legal heirs of late Smt Basani Maryalamma W/o Arogya Reddy and consequently declare them absolute owners in respect of Suit Schedule Property. The Hon 'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter to 30-01-2023 at 10-30 a.m. for your appearance.

Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XII M.M CYBERABAD AT: RAJENDRANAGAR)
K. Shyam Sunder Rao
Advocate T.S/878/99
At. H.No.23-182/2, Road No.11, Madhuranagar Colony, Shamshabad Village and Mandal, R.R.District 501218 (M) 98482 71069

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O S NO. 1202 OF 2019

Between:-
Union Bank of India, Kamalapuri Colony Branch, Srinagar colony, Hyderabad .....PLAINTIFF
AND
M/s Orange Enterprises, rep by Prop. Smt. S. Padma .....DEFENDANT

To,
M/s. Orange Enterprises, rep by Prop. Smt. S. Padma, W/o S. Panduranga Rao, H. No.8-3-98, Phase III, Kamalapuri Colony, Srinagar Colony, Hyderabad-500 073. .....SOLE DEFENDANT

Please Take Notice that the above Suit is filed against you for recovery of amount of Rs9,41,870/-., the Hon'ble court posted above case on 24/01/2023 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
K.V.L.Narasimha Rao & B L S R Rajeswari, Advocates,
R/o H. No.1-6-169, Flat No.G-2, Sri Seshkamala Arcade, Phanigiri Colony, Chaitanyapuri, Dilsukh Nagar, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE VIII ADDL DISTRICT JUDGE R.R.DISTRICT COURT AT: L.B.NAGAR
E P NO. 1621 OF 2019 IN ARB. NO. 221 OF 2018

Between:
M/s SHRIRAM CITY UNION FINANCE LTD. (KUSHAIGUDA) .....DECREE HOLDER
AND
J.SRINIVAS & OTHERS .....JUDGMENT DEBTORS

To
J. Srinivas, S/o J.Venkaiah, R/o H.No. 8-6-869, Plor No. 234, Christian Colony, Vanastalipuram, Hayathnagar (M), R.R. District- 500 070. ....JDR NO. 01

TO WHOMSOFVER IT MAY BE CONCERN

In the above mentioned EP, the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.83,91,489/- Auction going to be held on 20/01/2023 AT COURT PREMISES AT 10.30 A.M.

Therefore whoever is interested in purchasing the property can attend and participate in the bid which is opened to everyone.

SCHEDULING PROPERTY OF JDR No. 01 J.SRINIVAS

Details of the Property Notice & sale against jdr.No.1 mentioned below.

All that the House. No.8-6-869,Plot No. 234, Sy.No. 57/G, admeasuring 150 SqYards situated at Christian Colony, Karmanghat, Saroornagar, R.R.Dist S.R.O, L.B.Nagar, and bounded By:- NORTH: 20 feet Wide Road, SOUTH: Plot No. 259, EAST: Plot No. 235, WEST: Plot No. 233

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said court.

(BY ORDER OF THE CoURT)
A.S.N. SURESH
Advocate
(Counsel for the Decree Holder)
Hyderabad.
Cell.No: 9110707277, 9848453022

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S.NO. 4984 OF 2022

Between:
Smt. Tallapragada Rajeshwari and others .....PLAINTIFFS
A N D
All concerned and another ...DEFENDENTS

To
All concerned

Take notice that the above named plaintiffs have instituted the above suit against you for Declaration to declare the Plaintiffs are the only surviving legal heirs of Late Sri TALLAPRAGADA SURYANARAYANA MURTHY, died intestate on 23-11-2018 and to declare the Plaintiffs are the owners of suit schedule property i.e., Apartment bearing No. F2 in first Floor D.No.2-1-339/A, situated at Nallakunta, Hyderabad, in the premises known as "VIJAY APARTMENTS " with a super built up area 790 Sq. Feet with 1/20th share of land in the above premises admeasuring 32.5 sq. Yards out of 650 sq. yards and more particularly described in the site plan enclosed here with which also contains the specifications and amenities in the said premises and bounded by North: Open Sky, South: 4 feet wide Passage, East: Flat No.4, West: Flat No.1, being the legal heirs of deceased Late Sri TALLAPRAGADA SURYANARAYANA MURTHY by way of intestate succession. You are hereby summoned to appear before this Hon'ble court in person on the 01.02.2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By order of the Court//
P.VENU GOPAL
ADVOCATE
H.NO. 5-7-68, Plot No.207-209/B, B.N.REDDY NAGAR, Vanasthalipuram, Hyderabad
Cell:9849367961, 8885414354

విజయంతో ఆరంభం

● తొలి టీ20లో భారత్ గెలుపు ● రాణించిన దీపక్ హుడా, శివం మావి

కొత్త ఏడాదిని భారత్ విజయంతో మొదలుపెట్టింది. వాంఖడెలో శ్రీలంకతో తొలి టీ20లో భారత్ సాధికారిక విజయం నమోదు చేసింది. దీపక్ హుడా (41 నాటౌట్), అక్షర్ పటేల్ (31 నాటౌట్), ఇషాన్ కిషన్ (37) బ్యాట్‌తో మెరువగా.. అరంగేట్ర పేసర్ శివం మావి (4/22) బంతితో నిప్పులు చెరిగాడు. 162 పరుగులు చేసిన భారత్.. ఛేదనలో శ్రీలంకను 160 పరుగులకు కట్టడి చేసింది. 2 పరుగుల తేడాతో తొలి టీ20లో గెలుపొందింది.

నవతెలంగాణ-ముంబయి

ఉత్కంఠ మ్యాచ్‌లో భారత్ 2 పరుగుల తేడాతో గెలుపొందింది. 163 పరుగుల ఛేదనలో శ్రీలంక 160 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లో 13 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు 10 పరుగులే చేసింది. కెప్టెన్ శనక (45, 27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), కరుణరత్నె (23 నాటౌట్, 16 బంతుల్లో 2 సిక్స్‌లు) మెరిసినా శ్రీలంకకు పరాజయం తప్పలేదు. భారత యువ పేసర్ శివం మావి (4/22) నాలుగు వికెట్లతో మెరిశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 162 పరుగులు చేసింది. దీపక్ హుడా (41 నాటౌట్, 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (31 నాటౌట్, 20 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), ఇషాన్ కిషన్ (37, 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. భారత్ 1-0 ఆధిక్యంలో నిలువగా, దీపక్ హుడా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అందుకున్నాడు. రెండో టీ20 గురువారం పుణెలో జరుగనుంది.

మావి మెరుపుల్ : 163 పరుగుల ఛేదనలో శ్రీలంకకు ఆశించిన ఆరంభం దక్కలేదు. అరంగేట్ర పేసర్ శివం మావి వరుస బౌండరీల అనంతరం నిశాంక (1)ను క్లీన్‌బౌల్డ్ చేయగా.. తర్వాతి ఓవర్లో డిసిల్వ (8) సైతం రెండు ఫోర్లు బాది మావికి వికెట్ కోల్పోయాడు. పవర్‌ప్లేలో రెండు వికెట్లు కోల్పోయిన శ్రీలంక 35 పరుగులు చేసింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ (28) ఫర్వాలేదనిపించాడు. ఉమ్రాన్, హర్షల్ సైతం మెరువటంతో అసలంక (12), రాజపక్స (10), మెండిస్‌లు డగౌట్‌కు చేరారు. 68 పరుగులకు 5 వికెట్లు కోల్పోయిన శ్రీలంక కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో హసరంగ (21) దూకుడుగా ఆడాడు. కెప్టెన్ శనకతో కలిసి 40 పరుగులు జోడించాడు. ఈ జోడీ క్రీజులో ఉండగా శ్రీలంక మళ్లీ రేసులోకి వచ్చింది. మావి మరోసారి బ్రేక్ ఇవ్వగా.. హసరంగ వెనుదిరిగాడు. అప్పటికి శ్రీలంక స్కోరు 108/6. కెప్టెన్ శనక మూడేసి ఫోర్లు, సిక్సర్లతో భారత్‌ను భయపెట్టాడు. మాలిక్ ఓవర్లో సిక్సర్ బాదినా.. చాహల్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. శనక వికెట్‌తో లంకేయుల ఆశలు ఆవిరయ్యాయి!.


దీపక్ హుడా (41 నాటౌట్)


శివం మావి (4/22)

తడబడినా.. నిలబడ్డారు : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ధనాధన్ ఆరంభం లభించింది. కానీ శ్రీలంక బౌలర్లు వేగంగా పుంజుకున్నారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే 6, 4, 4తో 17 పరుగులు పిండుకున్న ఇషాన్ కిషన్ (37) ధనాధన్‌తో మొదలెట్టాడు. అరంగేట్ర బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (7) తొలి బంతినే బౌండరీగా బాదాడు. కానీ వరుస ఓవర్లలో గిల్, సూర్య, శాంసన్ వికెట్లతో భారత్ ఒత్తిడిలో పడింది. తీక్షణకు గిల్ దొరికిపోగా.. సూర్య స్కూప్ షాట్ తిప్పికొట్టింది!. శాంసన్ (5) సులువైన క్యాచ్ ఇచ్చేశాడు. 46/3తో భారత్ కష్టాల్లో పడింది. కెప్టెన్ హార్దిక్ పాండ్య (29)తో కలిసి ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. హార్దిక్ పాండ్య వరుస బౌండరీలతో అలరించాడు. కిషన్ సైతం దూకుడు పెంచాడు. అయినా, ఈ ఇద్దరి నిష్క్రమణతో భారత్ 94/5తో గడ్డు పరిస్థితుల్లోనే నిలిచింది. స్వల్ప స్కోరుతో సరిపెట్టుకునే తరుణంలో దీపక్ హుడా (41 నాటౌట్), అక్షర్ పటేల్ (31 నాటౌట్) భాగస్వామ్యం భారత్‌ను రేసులో నిలిపింది. ఇన్నింగ్స్ చివరి 36 బంతుల్లో 68 పరుగులు జోడించిన ఈ జోడీ భారత్‌కు మెరుగైన స్కోరు అందించింది. నాలుగు సిక్సర్లతో దీపక్ హుడా దండెత్తగా.. అక్షర్ పటేల్ మూడు ఫోర్లతో మెరిశాడు. శ్రీలంక బౌలర్లు హసరంగ, తీక్షణ మాయ చేసినా.. ఈ జోడీ ఎదురుదాడి ఆపలేదు. భారత్ 162/5 పరుగుల మంచి స్కోరు నమోదు చేసింది.

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : కిషన్ (సి) డిసిల్వ (బి) హసరంగ 37, గిల్ (ఎల్బీ) తీక్షణ 7, సూర్య (సి) రాజపక్స (బి) కరుణరత్నె 7, శాంసన్ (సి) మధుశంక (బి) డిసిల్వ 5, పాండ్య (సి) కుశాల్ (బి) మధుశంక 29, దీపక్ నాటౌట్ 41, అక్షర్ నాటౌట్ 31, ఎక్స్‌ట్రాలు : 5, **మొత్తం :(20 ఓవర్లలో 5 వికెట్లకు) 162.**

వికెట్ల పతనం : 1-27, 2-38, 3-46, 4-77, 5-94.

బౌలింగ్ : రజిత 4-0-47-0, మధుశంక 4-0-35-1, తీక్షణ 4-0-29-1, కరుణరత్నె 3-0-22-1, డిసిల్వ 1-0-6-1, హసరంగ 4-0-22-1.

శ్రీలంక ఇన్నింగ్స్ : నిశాంక (బి) మావి 1, కుశాల్ (సి) శాంసన్ (బి) హర్షల్ 28, డిసిల్వ (సి) శాంసన్ (బి) మావి 8, అసలంక (సి) కిషన్ (బి) మాలిక్ 12, రాజపక్స (సి) పాండ్య (బి) హర్షల్ 7, శనక (సి) చాహల్ (బి) మాలిక్ 45, హసరంగ (సి) పాండ్య (బి) మావి 21, కరుణరత్నె నాటౌట్ 23, తీక్షణ (సి) సూర్య (బి) మావి 1, రజిత (రనౌట్) 5, మధుశంక రనౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 6, **మొత్తం : (20 ఓవర్లలో 10 వికెట్లకు) 160.**

వికెట్ల పతనం : 1-12, 2-24, 3-47, 4-51, 5-68, 6-108, 7-129, 8-132, 9-159, 10-160.

బౌలింగ్ : హార్దిక్ 3-0-12-0, మావి 4-0-22-4, మాలిక్ 4-0-27-2, చాహల్ 2-0-26-0, హర్షల్ 4-0-41-2, అక్షర్ 3-0-21-0.

క్రికెట్ డైరెక్టర్‌గా సౌరవ్ గంగూలీ

● ఢిల్లీ క్యాపిటల్స్ యోచన



న్యూఢిల్లీ : భారత మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌లోకి అడుగు పెట్టనున్నాడు. అక్టోబర్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న సౌరవ్ గంగూలీ.. క్రికెట్ పరిపాలనలో రాష్ట్ర స్థాయిలోనూ ఏ పదవి తీసుకోలేదు. గతంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెంటార్‌గా పని చేసిన గంగూలీని ఆ జట్టు యాజమాన్యం గ్లోబల్ క్రికెట్ డైరెక్టర్‌గా నియమించేందుకు సిద్ధ మవుతోంది. ఐపీఎల్‌తో పాటు ఐఎల్‌టీ20, ఎస్ఏటీ20 లీగ్‌ల్లోనూ ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం జట్లను కొనుగోలు చేసింది. మూడు ఫ్రాంచైజీల క్రికెట్ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతల కోసం గంగూలీనీ క్యాపిటల్స్ యాజమాన్యం సంప్రదించి నట్టు తెలుస్తోంది. 'అవును, ఈ ఏడాది ఢిల్లీ క్యాపిటల్స్ గ్రూప్‌తో కలిసి గంగూలీ పని చేయనున్నాడు. అందుకు సంబంధించిన ప్రక్రియ ముగిసింది. గతంలో డీసీ ఫ్రాంచైజీతో కలిసి పని చేసిన అనుభవం దాదాకు ఉంది. యాజమా న్యంతో దాదా సౌకర్యంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో ఏ జట్టుతోనైనా గంగూలీ పని చేయాల్సి వస్తే అది ఢిల్లీ క్యాపిటల్స్‌తోనే' అని ఓ ఐపీఎల్ అధికారి తెలిపారు. స్వీకరించే అవకాశం ఉంది.

రవితేజ విజృంభణ

● మరోసారి ఐదు వికెట్ల ప్రదర్శన ● ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ 135/10


పాంచ్ పటాకా : హైదరాబాద్ పేసర్ టి. రవితేజ (5/34)

విజయనగరం : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ ఆల్‌రౌండర్ టి. రవితేజ (5/34) మరోసారి నిప్పులు చెరిగాడు. సొంతగడ్డపై అస్సాంపై ఐదు వికెట్లు పడగొట్టిన రవితేజ.. ఆంధ్ర జట్టుపై అదే ప్రదర్శన పునరావృతం చేశాడు. రవితేజకు యువ పేసర్ కార్తికేయ కక్ (3/31) తోడవటంతో రంజీ ట్రోఫీ నాల్గో రౌండ్‌లో ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 135 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు అభిషేక్ రెడ్డి (81, 145 బంతుల్లో 15 ఫోర్లు) ఓ ఎండ్‌లో సమయోచిత ఇన్నింగ్స్‌తో మెరిసినా.. సహచర బ్యాటర్లు ఎవరూ సహకరించలేదు. తొలి వికెట్‌కు జ్ఞానేశ్వర్ (9)తో కలిసి 16 ఓవర్లలో 36 పరుగులు జోడించిన అభిషేక్ రెడ్డి ఆంధ్రకు శుభారంభం అందించాడు. జ్ఞానేశ్వర్ వికెట్‌తో ఆంధ్ర పతనం మొదలెట్టిన రవితేజ.. క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ హనుమ విహారి (2) నిరాశపరచగా, సీనియర్ బ్యాటర్ రికీ భుయ్ (6) అజయ్ దేవ్ గౌడ్ మెరుపు ఫీల్డింగ్‌తో రనౌట్‌గా నిష్క్రమించాడు. కె.ఎస్ భరత్ (5), కరణ్ షిండె (3), తపస్వి (4), నితీశ్ కుమార్ రెడ్డి (13), శశికాంత్ (1), షోయబ్ (0)లు విఫలమయ్యారు. అభిషేక్ రెడ్డి అర్థ సెంచరీతో ఆంధ్ర మూడంకెల స్కోరు అందుకుంది. టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ ఎంచుకున్న హైదరాబాద్ తొలి రోజు ఆటలో 51.1 ఓవర్లలో ఆంధ్రను ఆలౌట్ చేసింది.

అగర్వాల్ అవుట్ : తొలి రోజు చివరి సెషన్లో బ్యాటింగ్‌కు వచ్చిన హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 79/3తో ఆడుతోంది. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌కు మరో 56 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్, కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ (35, 59 బంతుల్లో 4 ఫోర్లు) మెరుగ్గా ఆడినా.. వికెట్ నిలుపుకోలేదు. ప్రజ్ఞయ్ రెడ్డి (17)తో కలిసి తొలి వికెట్‌కు 53 పరుగులు జోడించిన తన్మయ్ హైదరాబాద్‌ను దూకుడుగా నడిపించాడు. స్వల్ప విరామంలో ప్రజ్ఞయ్ రెడ్డి, రోహిత్ రాయుడు (6) సహా తన్మయ్ వికెట్ కోల్పోయిన హైదరాబాద్ తొలి రోజును సంతృప్తిగానే ముగించింది. అలంకృతి అగర్వాల్ (10 నాటౌట్), భవేశ్ సేత్ (4 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు.

స్కోరు వివరాలు :

ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ : అభిషేక్ (బి) రవితేజ 81, జ్ఞానేశ్వర్ (సి) భవేశ్ (బి) రవితేజ 9, విహారి (సి) సహాని (బి) రవితేజ 2, రికీ భుయ్ (రనౌట్) 6, శ్రీకర్ భరత్ (బి) కార్తికేయ 5, షిండే (సి) భవేశ్ (బి) రవితేజ 3, తపస్వి (సి) భవేశ్ (బి) రక్షణ్ 4, శశికాంత్ (సి) రోహిత్ (బి) కార్తికేయ 1, నితీశ్ కుమార్ (సి) సహాని (బి) కార్తికేయ 13, షోయబ్ (బి) రవితేజ 0, సుదర్శన్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 10, **మొత్తం:(51.1 ఓవర్లలో ఆలౌట్) 135.**

వికెట్ల పతనం : 1-36, 2-48, 3-62, 4-67, 5-81, 6-100, 7-111, 8-122, 9-122, 10-135.

బౌలింగ్ : రవితేజ 16-7-34-5, రక్షణ్ రెడ్డి 14-5-30-1, కార్తికేయ 13.1-4-31-3, శశాంక్ 8-2-30-0.

హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ : తన్మయ్ (సి) జ్ఞానేశ్వర్ (బి) సుదర్శన్ 35, ప్రజ్ఞయ్ (సి) రషీద్ (బి) శశికాంత్ 17, రోహిత్ (బి) నితీశ్ 6, అలంకృత్ నాటౌట్ 10, భవేశ్ నాటౌట్ 4, ఎక్స్‌ట్రాలు : 7, మొత్తం : (30 ఓవర్లలో 3 వికెట్లకు) 79.

వికెట్ల పతనం : 1-53, 2-60, 3-74.

బౌలింగ్ : శశికాంత్ 9-3-19-1, సుదర్శన్ 9-1-26-1, నితీశ్ 9-2-26-2, తపస్వి 3-1-2-0.

శ్రీలంకతో వన్డేలకు బుమ్రా

● ఫిట్‌నెస్ సాధించిన పేస్ దళపతి



ముంబయి : భారత స్టార్ క్రికెటర్, పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ సాధించాడు. శ్రీలంకతో వన్డే సిరీస్‌తో పునరాగమనం చేయనున్నాడు. స్ట్రెస్‌ఫ్రాక్చర్ గాయంతో నిరుడు సెప్టెంబర్‌లో జట్టుకు దూరమైన బుమ్రా.. మూడు నెలల విరామం అనంతరం జాతీయ జట్టులోకి రానున్నాడు. ' రిహాబిలిటేషన్‌లో ఉన్న బుమ్రా ఫిట్‌నెస్ సాధించినట్టు ఎన్‌సీఏ ధృవీకరించింది. శ్రీలంకతో వన్డే సిరీస్ జట్టుతో బుమ్రా త్వరలోనే చేరతాడని' బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. శ్రీలంకతో సిరీస్‌కు జట్లను డిసెంబర్ 27న ప్రకటించారు. ఆ సమయానికి బుమ్రా ఫిట్‌నెస్ సాధించినా.. ముందు జాగ్రత్తగా బుమ్రా పేరును సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. తాజాగా వారం రోజుల పాటు బౌలింగ్ సాధన చేస్తున్న బుమ్రా మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించినట్టు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ప్రకటించింది. జనవరి 10న గువహటిలో భారత్, శ్రీలంక తొలి వన్డేతో బుమ్రా రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు.

మహిళల ఐపీఎల్ ఐటీటీ విడుదల

ముంబయి : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహిళల ఐపీఎల్ ఆరంభ సీజన్ ప్రక్రియ మొదలైంది. ఈ ఏడాది మార్చి లో ఆరంభ సీజన్ నిర్వ హణకు ప్రణాళికలు రచించిన బీసీసీఐ.. అందులో భాగంగా కీలక అడుగు వేసింది. మహిళల ఐపీఎల్‌లో జట్లను కొనుగోలు చేసేందుకు ఇన్విటేషన్ టు టెండరు (ఐటీటీ) విడుదల చేసింది. మహిళల ఐపీఎల్‌లో జట్ల కొనుగోలు, నిర్వహణకు టెండర్లను ఆహ్వానించింది. ఈ నెల 21 వరకు ఐటీటీ కొనుగోలుకు గడువు నిర్దేశించింది. రూ.5 లక్షల రుసుంతో ఐటీటీ కొనుగోలు చేసి, సమర్పించిన సంస్థల అర్హతలను పరిశీలించి తుది బిడ్లకు అర్హత సాధించిన కంపెనీలను బీసీసీఐ ఎంపిక చేయనుంది. జనవరి నెలాఖర్లో మహిళల ఐపీఎల్ జట్ల వేలం నిర్వహించే అవకాశం కనిపిస్తోంది.

ఉనద్కత్ హ్యాట్రిక్

ఢిల్లీ తొలి ఇన్నింగ్స్ 133 ఆలౌట్


జైదేవ్ ఉనద్కత్ (8/39)

రాజ్‌కోట్ : సౌరాష్ట్ర కెప్టెన్, స్టార్ పేసర్ జైదేవ్ ఉనద్కత్ దేశవాళీ క్రికెట్‌లో మరో రికార్డు సాధించాడు. రంజీ ట్రోఫీలో తొలి ఓవర్లోనే హ్యాట్రిక్ వికెట్లు కూల్చిన ఘనత దక్కించుకున్నాడు. రంజీ ట్రోఫీలో ఢిల్లీపై ఉనద్కత్ రెచ్చి పోయాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీకి తొలి రెండు ఓవర్లలోనే ఉనద్కత్ కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ వరుస బంతుల్లో (3-5) ధృవ్ శోరె (0), వైభవ్ రావల్ (0), యశ్ ధుల్ (0)లను అవుట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఆయుశ్ బదాని (0) చిరాగ్ జాని ఓవర్లో నిష్క్రమించగా.. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ఉనద్కత్ మళ్లీ రెచ్చి పోయాడు. జాంటీ సిద్ధు (4), లలిత్ యాదవ్ (0) వికెట్లతో ఐదు వికెట్ల ప్రదర్శన పూర్తి చేశాడు. 8/39 గణాం కాలు నమోదు చేసిన ఉనద్కత్ కెరీర్ ఉత్తమ ప్రదర్శన చేశాడు. ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లలో 133 పరుగులకు కుప్పకూలింది. టెయిలెండర్లు హృతిక్ (68 నాటౌట్), శివాంక్ (38) రాణించటంతో ఢిల్లీ 100 పరుగుల మార్క్ దాటగలిగింది. సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 184/1తో దూసుకెళ్తోంది. ఓపెనర్ హర్విక్ దేశాయ్ (104 నాటౌట్) అజేయ శతకంతో కదం తొక్కాడు. జై గోహిల్ (34), చిరాగ్ జాని (44 నాటౌట్) రాణించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 51 పరుగుల ముందంజలో కొనసాగుతోంది.

పండక్కి పండగలాంటి సినిమా


శ్రీకాంత్

విజయ్, వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ చిత్రం 'వారసుడు' (తమిళంలో వారిసు). సంక్రాంతి కానుకగా జనవరి 12న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. విజయ్ సరసన రష్మిక మందన్న కథానాయిక నటిస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో హీరో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

నా తొలి తమిళ సినిమా

నా కెరీర్‌లో తమిళ సినిమా చేయడం ఇదే తొలిసారి. ఇందులో విజయ్‌కి బ్రదర్‌గా కనిపిస్తా. చాలా కీలకమైన పాత్ర ఇది. ఇదొక అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అద్భుతమైన హ్యూమన్ ఎమోషన్స్ ఉంటాయి. సినిమాలో విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. తెలుగు, తమిళ భాషల్లో చేసినప్పటికీ రష్మిక, జయసుధ, నేను, కిక్ శ్యామ్, శరత్ కుమార్, సంగీత, ప్రభు.. ఇలా అందరం ఉండటంతో ఇది పూర్తి తెలుగు నేటివిటీ ఉన్న సినిమాలానే ఉంటుంది. సంక్రాంతి అంటేనే సినిమాల పండగ. అన్ని సినిమాలని ప్రేక్షకులు ఆదరిస్తారు. ఇది ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. పండక్కి పండగ లాంటి సినిమా.

అన్నదమ్ముల ఎమోషన్స్ అద్భుతం

బ్రదర్స్ మధ్య జరిగే ఎమోషన్స్ ఇందులో ఉంటాయి. బ్రదర్స్ మధ్య ఎలాంటి పరిస్థితులు ఉంటాయో .. అన్నీ చక్కగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లా ఉంటుంది. వంశీ పైడిపల్లి సినిమాల్లో గ్రేట్ ఎమోషన్స్ ఉంటాయి. ఈ మధ్య కాలంలో విజయ్ కూడా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ చేయలేదు. ఇందులో నా పాత్ర మొదటి నుండి చివరి వరకూ వుంటుంది. విజయ్ లాంటి స్టార్ సినిమాతో తమిళంలో అడుగుపెట్టినందుకు చాలా ఆనందంగా ఉంది.

మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

విజయ్‌తో కలిసి పని చేయడం ఇదే తొలిసారి. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. ఎక్కువగా మాట్లాడరు. క్యారవాన్ వాడరు. సెల్ ఫోన్ దగ్గర ఉండదు. ఒకసారి సెట్‌లో అడుగు పెడితే ప్యాకప్ చెప్పినంతవరకూ అక్కడ నుండి కదలరు. చాలా అంకితభావంతో పని చేస్తారు. ఇక వంశీ పైడిపల్లి చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. ఇక తమన్ మ్యూజిక్ గురించి చెప్పాలంటే, ఇప్పటికే రంజితమే, అమ్మ పాట, శింబు పాడిన పాటలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. రీరికార్డింగ్ అద్భుతంగా చేశాడు. ఇన్నాళ్ళు ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ దిల్ రాజు ప్రొడక్షన్‌లో చేయడం ఇదే తొలిసారి. అలాగే శంకర్‌గారి సినిమాలో కూడా చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను.

స్వచ్ఛమైన ప్రేమకథ


రామచంద్ర, శ్రావణిరెడ్డి

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'లవ్ రెడ్డి'. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఆంధ్ర, కర్ణాటక బోర్డర్‌లో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. హేమలత రెడ్డి, మదన్ గోపాల్ రెడ్డి, ప్రభంజనం రెడ్డి, నాగరాజు బీరప్ప ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్ర గ్లింప్స్‌ను దర్శకుడు ప్రశాంత్ వర్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ చిత్ర గ్లింప్స్ చాలా ఫ్రెష్‌గా ఉంది. ఈ గ్లిమ్స్ చూస్తుంటే, నాకు కూడా ఒక లవ్ స్టోరీ చేయాలని అనిపిస్తుంది. యంగ్ టీమ్ చేసున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి' అని చెప్పారు.

'అన్ని సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమా ఉంటుంది. త్వరలో టీజర్, ట్రైలర్ విడుదల చేస్తాం. మా సినిమాకు సపోర్ట్ చేసున్న నిర్మాతలకు, ఇతర టెక్నీషియన్స్‌కు ముఖ్యంగా హీరో అంజన్ రామచంద్రకు కృతజ్ఞతలు' అని డైరెక్టర్ స్మరన్ అన్నారు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ,'ఈ చిత్ర టైటిల్ లోగోను బాలకృష్ణ లాంచ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్‌ను ప్రశాంత్ వర్మ విడుదల చేయడం సంతోషంగా ఉంది. సినిమా చాలా బాగా వచ్చింది. దర్శకుడు స్మరన్ కథను నడిపిన విధానం బాగుంది. ఒక మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది' అని తెలిపారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: హేమలత రెడ్డి, నాగరాజు బీరప్ప, నవీన్ రెడ్డి, సుష్మిత రెడ్డి, హరీష్, బాబు, రవికిరణ్, జకరియా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రవీంద్ర రెడ్డి, సంగీతం: ప్రిన్స్ హెన్రి, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు.

నవచిత్రం

థ్రిల్ చేసే భిన్న పాయింట్


శివ కందుకూరి, రాశిసింగ్

పురుషోత్తం రాజ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై నిర్మించిన చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'. శివ కందుకూరి, రాశి సింగ్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు.

రీసెంట్‌గా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ విడుదల చేశారు. ఓం నమశ్శివాయ అనే అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో స్టార్ట్ అయిన ఈ మోషన్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక కుర్చీలో ఒక స్త్రీని కట్టివేయడం, ఆమెకు తల లేకుండా కేవలం మొండెం మాత్రమే చూపించడం ఈ సినిమాపై అందర్నీ ఎటెన్షన్‌ని రాబట్టింది. ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం ఎడిటింగ్ పనులను జరుపుకుంటుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, ట్రైలర్, సాంగ్స్ విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

అరుణ్, దేవీప్రసాద్, వర్షిణి, శివకుమార్, షఫీ, శివన్నారాయణ, కల్పలత, రూపలక్ష్మి, అంబటి శ్రీను, చైతన్య, వెంకటేశ్ కాకుమాను, ప్రణవి, దివిజ, ప్రభాకర్, కమల్, గురురాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: పురుషోత్తం రాజ్, నిర్మాతలు: స్నేహల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముడుంబై, సంగీతం: శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: గౌతమ్ జి, ఎడిటర్: గ్యారీ బిహెచ్, ప్రొడక్షన్ డిజైనర్: రోషన్ కుమార్, స్టంట్స్: అంజిబాబు.

గీత రచయిత పెద్దాడ మూర్తి కన్నుమూత


పెద్దాడ మూర్తి

సినీ పాత్రికేయుడిగా, గీత రచయితగా తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న పెద్దాడ మూర్తి (51) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సంధ్య, పిల్లలు సుగాత్రి, అభిజిత్ ఉన్నారు.

కొంతకాలం పాటు సినీ పాత్రికేయుడిగా పని చేసిన పెద్దాడ మూర్తి సినీ గీత రచయితగా తన ప్రయాణం మొదలుపెట్టారు.

చిరంజీవి నటించిన 'స్టాలిన్', పూరీ జగన్నాథ్, రవితేజ కాంబినేషన్‌లో సంచలన విజయం సాధించిన 'అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి', కృష్ణవంశీ 'చందమామ' వంటి తదితర చిత్రాలకు పెద్దాడ మూర్తి రాసిన పాటలు విశేష ఆదరణ పొందాయి.అలాగే ధారావాహికల కోసం కూడా ఆయన కొన్ని పాటలు రాశారు. చివరిగా ఆయన 'నాగలి' అనే సినిమాకి మాటలు, పాటల రచయితగా పని చేశారు. ఆ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పెద్దాడమూర్తి ఆకస్మిక మృతిపట్ల పలువురు పాత్రికేయ మిత్రులు, సినీ ప్రముఖులు ప్రగాఢ సంతాపం తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఈఎస్ఐ శ్మశానవాటికలో పెద్దాడమూర్తి అంత్యక్రియల్ని నిర్వహించనున్నారు.


మెప్పించే మన్మధరాజా


ఆర్.కె.గౌడ్‌తో 'మన్మధరాజా' చిత్ర బృందం

మూక్ కింగ్స్ క్రియేషన్స్ పతాకంపై రోషన్, పూజ డే, అమీక్ష పవర్ హీరో, హీరోయిన్స్‌గా యం.డి.అబిద్ దర్శకత్వంలో యం.డి.అహ్మద్ ఖాన్ నిర్మించిన చిత్రం 'మన్మధరాజా'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నగేష్, అడిషనల్ డి.యస్.పి లక్ష్మణ్ రావ్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్, యస్.యం.యస్. ఇంటర్నేషనల్ డైరెక్టర్ దుబాయ్ వాజీద్, డైరెక్టర్ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత యం.డి.అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ,'నాకు సినిమా అంటేనే ఫ్యాషన్. మా అబ్బాయిని హీరోగా పెట్టి తీసిన 'ఓ మధు' సినిమా 30 రోజులు ఆడేలా చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. 'ఉత్తమవిలన్' తరువాత చేసిన ఈ సినిమా కూడా చాలా బాగా వచ్చింది. చూసిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుంది. అలాగే నేను చేయబోయే రెండు సినిమాల్లోనూ మా అబ్బాయి హీరోగా నటిస్తున్నాడు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాను అందరూ ఆదరించాలి' అని తెలిపారు.

'మా ట్రైలర్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలకు ధన్యవాదాలు. నన్ను నమ్మి ఇలాంటి మంచి సినిమా చేసే ఛాన్స్ ఇచ్చిన నిర్మాత యం.డి. అహ్మద్ ఖాన్‌కి కృతజ్ఞతలు' అని దర్శకుడు అబిద్ చెప్పారు.

తెలుగుతెరకు సరికొత్త యంగ్ విలన్


ప్రీత్ షేర్ గిల్

సినిమా పరిధి ఇప్పుడు బాగా పెరిగిపోయింది. తెలుగు సినిమా.. ఇప్పుడు ఇండియన్ సినిమాగా ఎదిగింది. దీంతో పలు భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకుల అభిమానం పొందాలని, మంచి పేరు తెచ్చుకోవాలని ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు.

ఆ కోవలో తెలుగు సినిమాల్లో నటుడుగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వచ్చాడు పంజాబీ కుర్రాడు ప్రీత్ షేర్ గిల్. పంజాబ్ యూనివర్సిటీ నుండి థియేటర్ ఆర్ట్స్‌లో ఎంఏ పట్టా పుచ్చుకున్న ప్రీత్ షేర్ గిల్ 'వార్నింగ్, ఎక్కో మీక్కే, నిడర్, ఖిడారి' అనే నాలుగు పంజాబీ సినిమాల్లో యంగ్ విలన్‌గా నటించాడు. అంతేకాక రంగస్థలం మీద 25 పంజాబీ నాటికలు, నాటకాల్లో నటించి మంచి నటుడుగా పేరు తెచ్చుకున్నాడు. మిక్స్ మార్షల్ ఆర్ట్స్‌లో జాతీయ స్థాయిలో రెండు మెడల్స్ సంపాదించిన ఈ చండీఘడ్ చిన్నోడికి కరాటేలో కూడా ప్రవేశం ఉంది. ఇలా నటనలో, ఫైట్స్‌లోనూ చక్కని శిక్షణ పొంది, తనకు లభించిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు.

ప్రస్తుతం 'మదర్ ల్యాండ్' అనే వెబ్ సిరీస్‌లో, ఒక హిందీ సినిమాలో నటిస్తున్న ప్రీత్ గిల్ తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు తెలుగు సినిమా రంగానికి వచ్చి ప్రయత్నాలు ఆరంభించాడు.

నటనలో, ఫైట్స్‌లో శిక్షణ పొంది చక్కని రూపంతో, నిర్మాతల బడ్జెట్‌కి అందుబాటులో ఉండటంతో పలువురు దర్శక, నిర్మాతలు ప్రీత్ గిల్ కి తమ సినిమాలలో మంచి పాత్ర ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి తర్వాత ప్రారంభమయ్యే కొన్ని సినిమాల్లో ప్రీత్ గిల్ చక్కని పాత్రలు చేయబోతున్నారు.

తెలుగు సినిమా రంగంలోని దర్శక, నిర్మాతలందరికీ తనకు మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించవలసిందిగా ప్రీత్ విజ్ఞప్తి చేస్తున్నాడు. ఇచ్చిన పాత్రకు తన నటనతో పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇస్తున్నాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

భావప్రకటన స్వేచ్ఛపై పరిమితులా..!

సమాన్య పౌరులతో సమానంగా ప్రజాప్రతినిధులకు వాక్ స్వాతంత్య్రం

- నేతల విద్వేష పూరిత వ్యాఖ్యలపై మార్గదర్శకాలు జారీ చేయలేం
- ఈ సమస్యకు పార్లమెంటే పరిష్కారం చూపాలి
- సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజార్టీతో తీర్పు





న్యూఢిల్లీ : ప్రజా ప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెల్లడించింది. వాక్ స్వాతంత్ర్య హక్కు రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానమేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రజా ప్రతినిధులు చేసే వ్యాఖ్యలు రాజ్యాంగ హింసగా పరిగణించబడవని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై అదనపు పరిమితులు విధించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 4:1 తేడాతో తీర్పును వెల్లడించింది.

2016 జులైలో తన భార్య, కుమార్తె సామూహిక లైంగికదాడికి గురయ్యారనీ, ఈ కేసుపై విచారణను ఢిల్లీకి బదిలీ చేయాలని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆ బాధితురాలిపై ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అప్పటి మంత్రి ఆజం ఖాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోరారు. దీనిని తొలుత త్రిసభ్య విచారించగా, 2017 అక్టోబర్‌లో రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార సు చేసింది. జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వి రామ సుబ్రమణియన్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 15న విచారణ పూర్తి చేసి, మంగళవారం తీర్పు వెలువరించింది. మెజార్టీ సభ్యుల అభిప్రాయాలతో కూడిన తీర్పును జస్టిస్ బిఆర్ గవాయి చదివి వినిపించారు. ధర్మాసనంలో మెజారిటీ తీర్పుతో జస్టిస్ బివి నాగరత్న విభేదిం చారు. ప్రజా ప్రతినిధులు వాక్ స్వాతంత్రంపై ఆంక్ష లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం నిర్దేశిం చిన దానికంటే ఎక్కువగా ఉండరాదని పేర్కొన్నారు. పౌరులందరికీ వర్తిస్తుం ది. మంత్రులు, పార్లమెంటు సభ్యులు (ఎంపీలు), శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యే లు) సభ్యులకు కూడా సామాన్య ప్రజానీకంతో సమా నంగా ఈ హక్కు ఉంటుందని తెలిపారు. అలాంటి ప్రజా ప్రతినిధులు మాట్లాడే ప్రాథమిక హక్కుపై అదనపు ఆంక్షలు విధించబడదని స్పష్టం చేశారు. వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కులకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిరక్షణ ప్రయివేటు వ్యక్తులకు, ప్రభుత్వేతర శక్తులకు కూడా వర్తిస్తుందని చెప్పారు.

అయితే, ప్రజల ప్రాథమిక హక్కులను ప్రయివేటు వ్యక్తులు ఉల్లంఘించినప్ప టికీ, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంద న్నారు. పౌర హక్కులకు విరుద్ధంగా మంత్రి చేసిన ప్రకటనలను ప్రభుత్వానికి ఆపాదించలేమని పేర్కొ న్నారు. వారి ప్రకటనలు ఒక వ్యక్తి రాజ్యాంగ హక్కు లను ఉల్లంఘించే చర్యలు, లేదా ఇతర వ్యక్తుల నుంచి లోపాలకు దారితీసి నట్లయితే వారు వ్యక్తి గతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు చేసే వ్యాఖ్యలు రాజ్యాంగ హింస కిందకు రావని, కానీ అది ఒక ప్రజా ప్రతినిధిని తప్పించడం, నేరం చేయడానికి దారితీస్తే అది రాజ్యాంగ హింస అని న్యాయస్థానం వ్యాఖ్యా నించారు. ప్రభుత్వ పదవులను నిర్వహించే వారు సొంతంగా తమపై ఆంక్షలు విధించు కోవాలనీ, ఇది లిఖితపూర్వకంగా లేనటువంటి నిబంధన అని పేర్కొన్నారు. చులకనతో కూడిన వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్త వహించాలనీ, ఇది రాజకీయ, సామాజిక జీవనంలో ఉండాలని స్పష్టం చేశారు.

జస్టిస్ బివి నాగరత్న అభిప్రాయం

జస్టిస్ బివి నాగరత్న తన అభిప్రాయంతో కూడిన తీర్పు చదివారు. భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం ప్రజలకు చాలా అవసరమనీ, ప్రజలకు పరిపాలన గురించి సమాచారం బాగా తెలియాలనీ, పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, దీని కోసం ఈ హక్కులు అవసరమని తెలిపారు. అయితే ఇది విద్వేష ప్రసంగంగా మారకూడదన్నారు. నేతల విద్వేష పూరిత వ్యాఖ్యలపై మార్గదర్శకాలు జారీ చేయలేమని పేర్కొన్నారు. పార్లమెంటు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. పౌరులపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయకుండా ప్రజాప్రతినిధులను నిరోధించేందుకు పార్లమెంటు తప్పనిసరిగా చట్టాన్ని రూపొందించాలని అన్నారు. రాజకీయ పార్టీలు తమ సభ్యుల చర్యలు, వ్యాఖ్యలను నియంత్రించడానికి ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. విద్వేషపూరిత వ్యాఖ్యల వల్ల పౌరులు ఇబ్బంది పడితే సివిల్ కోర్టులను ఆశ్రయించవచ్చని, నేతల విద్వేషపూరిత ప్రసంగాలు రాజ్యాంగంలోని సోదర భావం, స్వేచ్ఛ, సమానత్వానికి పెద్ద దెబ్బ అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మరొక పౌరుడిపై ఉంటుందని, ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యానికి భావ ప్రకటన స్వేచ్ఛ ముఖ్యమని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలను ప్రచారంచేయాలి

- రాజమౌళి పిలుపు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాల కులు బి రాజమౌళి పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాంతాలు, దేవాలయాలను సందర్శిం చుకునే ఉద్దేశ్యంతో జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (65) చేపట్టిన సైకిల్ యాత్రను సమాచార భవన్ నుంచి ఆయన ప్రారంభించారు. ఆల్వాల్‌కు చెందిన జర్నలిస్టు గౌరీశంకర్ బ్రహ్మచారి. ఆరోగ్యం, పర్యావరణం, పచ్చదనం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2000 సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్నట్టు గౌరిశంకర్ తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మాట్లాడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రోజుకు 60 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేయనున్నట్టు వివరించారు. 60 రోజుల పాటు కొనసాగే ఈసైకిల్ యాత్ర ప్రారంభో త్సవంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లీ, సంయుక్త సంచాలకులు డీ యస్ జగన్, డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత మార్పిడీలన్ని చట్టవిరుద్ధం కాదు

- హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వలేం.. సుప్రీం కోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ : మత మార్పిడీలన్ని చట్ట విరుద్ధం కాదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మత మార్పిడి సమయంలో తప్పనిసరిగా జిల్లా మెజిస్ట్రేట్ (డీఎం) ముందు డిక్లరేషన్ చేయాలని ఇటీవలి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన మత స్వేచ్ఛ చట్టం తప్పనిసరి అవసరాన్ని కొట్టివేస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పుపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను మంగళవారం సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవి కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. "అన్ని మార్పిడీలు చట్టవిరుద్ధమని చెప్పలేం. నోటీసు జారీ చేయడంతో పాటు మధ్యంతర ఉపశమనం ఇస్తాం. ఫిబ్రవరి 7న విచారిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కౌంటర్ ఉంటే దాఖలు చేయండి" అని ధర్మాసనం పేర్కొంది. విచారణ సందర్భంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం తరపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ "వివాహం లేదా మత మార్పిడిపై ఎలాంటి నిషేధం లేదు. జిల్లా మేజిస్ట్రేట్‌కు మాత్రమే సమాచారం ఇవ్వాలి. హైకోర్టు తీర్పుపై స్టే విధించాలి" అని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ, దీనిని తాము స్వీకరించలేమనీ, రాష్ట్రం వద్ద ఏదైనా కౌంటర్ ఉంటే తదుపరి విచారణ తేదీన సమర్పించ వచ్చని పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 7కి వాయిదా వేసింది. అయితే చట్టంలోని సెక్షన్ 10 (మత మార్పిడికి ముందు ప్రకటన)ను ఉల్లంఘించే ఏ వ్యక్తిపైనా బలవంతపు చర్య తీసుకోవద్దని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ ప్రకాష్ చంద్ర గుప్తాలతో కూడిన ధర్మాసనం 2022 నవంబర్ 14న ఇచ్చిన ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. "పరి వర్తనను కోరుకునే పౌరుడు జిల్లా మేజిస్ట్రేట్‌కు ఈ విషయంలో డిక్లరేషన్ ఇవ్వడాన్ని సెక్షన్ 10 తప్పని సరి చేస్తుంది. ఇది మా అభిప్రాయం ప్రకారం రాజ్యాంగ విరుద్ధం. వయోజన పౌరులు వారి స్వంత ఇష్టానుసారం వివాహం చేసుకుంటే, చట్టంలోని సెక్షన్ 10ని ఉల్లం ఘించినందుకు బలవంతపు చర్య తీసుకో కూడదు "అని ఆర్డర్ పేర్కొంది. ఈ చట్టం రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తున్న సమయంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

టీఆర్టీకి అనుమతి ఇచ్చాకే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం టీఆర్టీకి అనుమతి ఇచ్చాకే బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్టీ కోసం నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మాత్రం ఇదేమీ పట్టనట్టు కేవలం టెట్ నిర్వహించి చేతులు దులుపేసుకుందని విమర్శించారు.

అబద్ధాలకు కేసీఆర్ అంబాసిడర్

- మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ అబద్ధాలకు బ్రాండ్ అంంబాసిడరని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ప్రజలను నిలువునా మోసం చేయడంలో ఆయన దిట్ట అని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు చామల కిరణ్‌రెడ్డి, ప్రీతమ్, నీలిమాతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నికల్లో దళితులను సీఎం చేస్తామనీ, ఇంటికో ఉద్యోగం, గిరిజన రిజర్వేషన్లు, నిరుద్యోగ భృతి, హుజురాబాద్ ఉపఎన్నికల కోసం దళిత బంధు, మునుగోడు ఉప ఎన్నిక కోసం గొర్ల పంపిణీ చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. గొర్లకు బదులు వారి అకౌంట్లలో డబ్బులు జమ చేసి, ఆ తర్వాత అకౌంట్లు ఫ్రీజ్ చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఎన్నికలు అయ్యే వరకు ఓ మాట, తర్వాత మరో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతురుణమాఫీ, ఉచిత ఎరువులు విషయంలో మోసం చేశారని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు తాయిలాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ డైరెక్షన్ మేరకే బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని ఆరోపించారు.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన సంస్థ

- ఇప్పటి వరకు ఉన్న రికార్డులు డిజిటలైజేషన్
- సంస్థ కార్యాకాలాపాల్లో పేపర్ వినియోగం తగ్గింపు
- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ ఫుడ్స్ సంస్థ నడుం బిగించింది. చెట్లను నరికి తయారు చేసే పేపర్ వాడకాన్ని తగ్గించాలని నిర్ణయించినట్టు తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఇప్పటికే సంస్థలో సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామనీ, అలాగే సంస్థ కార్యాకాలాపాలను డిజిటలైజేషన్ చేసేందుకు నిర్ణయించినట్టు వివరించారు. ఇందు కోసం అంతర్జాతీయ ఎన్జీవో (సాల్ట్ లేక్ సిటీ, అమెరికా) ఫ్యామిలీ సెర్చ్ వారి సహకారంతో ఈ డిజిటల్ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఒక్క సారి సంస్థ రికార్డులు డిజిటల్ లోకి మారితే వంద ఏండ్లైనా అది భద్రంగా ఉంటాయని వివరించారు. తెలంగాణ ఫుడ్స్ సంస్థ ప్రారంభమైన 1976 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సంస్థకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్‌ను డిజిటల్ రూపంలోకి మార్చుతారని తెలిపారు. అలాగే ఇకపై చేపట్టే సంస్థ కార్యాకాలాపాలు సైతం పేపర్ రహితంగా ఉంటడాయని వివరించారు. దీని ద్వారా పర్యావరణాన్ని కొంతైనా కాపాడుగలుగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళ, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ కార్యదర్శి దివ్య దేవరాజన్‌కు దీనికి సంబంధించిన ప్రజంటేషన్ ఇచ్చినట్టు తెలిపారు.

అవయవదానంలో రాష్ట్రానిది నాలుగో స్థానం

- జిల్లా ఆస్పత్రుల్లోనూ సేకరణకు సౌకర్యాలు
- అవగాహనా కార్యక్రమాలను ముమ్మరం చేసిన రాష్ట్ర సర్కారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవయవదానాల్లో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానంలో నిలిచింది. 2016 నుంచి 2021 వరకు అందుకు సంబంధించిన గణాంకాలను విశ్లేషిస్తే మొత్తం అవయవాదానాల్లో 53 శాతం నాలుగు రాష్ట్రాల నుంచే వచ్చినట్టు గుర్తించారు. ఆయా లెక్కల ప్రకారం మొదటి స్థానంలో ఢిల్లీ, రెండో స్థానంలో తమిళనాడు, మూడో స్థానంలో మహారాష్ట్ర ఉన్నాయి. మరణించిన వారి నుంచి వచ్చిన అయవాల కన్నా జీవించిన కాలంలో అవయవాల సేకరణ ఎక్కువగా ఉండటం గమనార్హం. అవయవమార్పిడి శస్త్రచికిత్సలు అనేక మందికి ప్రాణం పోస్తున్నాయి. అయితే వాటికున్న డిమాండ్, లభ్యత మధ్య గ్యాప్ ఇప్పటికీ ఎక్కువగా ఉంటున్నది. ఈ సమస్య నుంచి అధిగమించేందుకు పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) విడుదల చేసిన గణాంకాలు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాయి. కరోనా ప్రభావం కారణంగా 2020లో అవయవదానాలు తగ్గగా, 2021లో మునపటి పరిస్థితి వచ్చింది. 2016లో అవయవదానాలు సంఖ్య 9,046 ఉండగా, 2017 నాటికి అది కాస్తా 9,581కు పెరిగింది. ప్రతి ఏటా పెరుగుతూ వచ్చి 2020లో మాత్రం 7,519కుతగ్గింది. అంతకు ముందు ఏడాది అంటే 2019లో 12,746గా నమోదైంది. 2020లో భారీగా తగ్గడానికి కరోనా మహమ్మారి కారణంగా గుర్తించారు. అవయవాలను రెండు రకాలుగా సేకరిస్తారు. జీవించిన వారి నుంచి ఒక మూత్రపిండం, కాలేయ, ఊపిరితిత్తులు, పాంక్రీయాసిస్ లలో భాగాన్ని సేకరిస్తారు. అదే బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి కండ్లు, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రీయాసీస్ తదితర అవయవాలను తీసి ఇతరులకు మార్పిడి చేసి బతికిస్తుంటారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో అవయవాల దానం ఎక్కువగా జరుగుతున్నది. చెన్నై, హైదరాబాద్, ముంబయి, పుణె వంటి నగరాలు మెడికల్ హబ్‌లుగా పేరుగాంచడంతో ఎక్కువగా ఆయా రాష్ట్రాల్లో అవయవదాన మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతన్నట్టు భావిస్తున్నారు. 2016 నుంచి 2021 సంవత్సరం వరకు ఢిల్లీలో 11,181 జరగగా, తమిళనాడులో దాదాపు 10 వేలు ఉండగా, తెలంగాణలో 4,354 అవయవాలను దానం చేశారు. వాటి మార్పిడి కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుండంతో దాతల సంఖ్య కూడా అదే విధంగా పెరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీజీహెచ్ఎస్ సూచించింది.

జిల్లాలకు విస్తరణ

అవయవదానంలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచిన తెలంగాణ, ఆ స్ఫూర్తితో అవయవాల సేకరణ, ఇతర సౌకర్యాలను మెరుగు పరుచుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో దీనికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే జిల్లాల నుంచి వచ్చిన వారికి ఉన్నతాధికారులు, సంబంధిత నిపుణులతో శిక్షణనిప్పించారు.

ఓయూ ఈ2 మెస్ ప్రారంభించాలని విద్యార్థుల ధర్నా

- ఒకవైపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. మరోవైపు ఆందోళన



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలోని ఈ2 హాస్టల్ మెస్ ప్రారంభించాలంటూ విద్యార్థులు మంగళవారం రోడ్డెక్కారు. ఒకవైపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తుండగా.. మరోవైపు విద్యార్థులు మెస్ ప్రారంభించాలని రోడ్డుపై రాస్తారోకో చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు రంగప్రవేశం చేసి విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. తమ హాస్టల్ మెస్‌ను ప్రారంభించాలంటూ రెండు నెలలుగా విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా వేరే హాస్టల్ మెస్ కేటాయించినప్పటికీ, అక్కడ విద్యార్థుల రద్దీతో వారు తిన్న తరువాత తాము తినాల్సి వస్తోందని చెప్పారు. దాంతో తరగతులకు సైతం ఆలస్యమవుతోందని వాపోయారు. అందరు విద్యార్థుల్లా తాము కూడా మెస్ డిపాజిట్ చెల్లించినా ఎందుకు ద్వితీయ శ్రేణి విద్యార్థులుగా చూస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే తమ హాస్టల్ మెస్‌ను ప్రారంభించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ డిపోల్లో హెల్త్ వాలంటీర్లు

- సిబ్బంది ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభించిన ఎమ్‌డీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యానికి యాజమాన్యం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. గతేడాది నవంబర్‌లో 46,340 మంది ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న 300 మంది ఉద్యోగుల ప్రాణాలను కాపాడామని చెప్పారు. హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిలో మంగళవారం గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని ఆయన సమీక్షించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన 'కాల్ హెల్త్' సంస్థ ప్రజెంటేషన్‌ను చూశారు. అనంతరం అక్కడే చల్లా చారిటబుల్ ట్రస్ట్, టీఎస్ఆర్టీసీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నూతన బ్లడ్ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే ప్రతి డిపోలో హెల్త్ వాలంటీర్లను నియమించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించిన కాల్ హెల్త్ సంస్థ సీఈవో హరి, సీవోవో రత్నేష్, తరుణ్ తదితరులను ఆయన సన్మానించారు. అత్యుత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అక్కడే అల్ట్రా సౌండ్ స్కానింగ్ మెషిన్‌ను కూడా ప్రారంభించారు. ఆస్పత్రి భవన విస్తరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ అడ్వయిజర్ సైదిరెడ్డి, సీపీఎం కృష్ణకాంత్, సీఎఫ్ఎం విజయపుష్ప, ఆర్టీసీ ఆస్పత్రి సూపరింటెండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల జీవితాల్లో వెలుగులు : వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మానవతా కోణంలో ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తూ, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కే వాసుదేవ రెడ్డి తెలిపారు. తమ శాఖ బడ్జెట్ రూ.20 కోట్ల నుంచి రూ.83 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. బుధవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా లూయిస్ బ్రెయిలీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్‌గా మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని వికలాంగుల సంక్షేమ భవన్‌లో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అందులో వికలాంగుల సహకార సంస్థ జేఎండీ శైలజ, జీఎం ప్రభంజన్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. అనంతరం వాసుదేవరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.500 ఉన్న పెన్షన్‌ను రూ.3016కు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 5 లక్షల 51 వేల మంది వికలాంగులకు ఏటా రూ.2000 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు. వికలాంగుల సహకార సంస్థ ద్వారా ఉమ్మడి పాలనలో 30 శాతం సబ్సిడీతో మాత్రమే సహాయ ఉపకరణాలు అందేవనీ, ఇపుడు 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అనేక సహాయ ఉపకరణాలను అందిస్తున్నామని తెలిపారు. 2014 నుంచి నేటి వరకు రూ.36 కోట్ల విలువ గల సహాయ ఉపకరణాలను 40,845 లబ్దిదారులకు అందజేశామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో బదిరులకు చెవి మిషన్లు, ఎంపీ3 ప్లేయర్లు మాత్రమే పంపిణీ చేసేవారనీ, మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు వారికి వీడియో కాల్స్ చేసుకునే విధంగా 4జీ స్మార్ట్ ఫోన్‌లను అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యలో నాలుగు శాతం, ఉద్యోగాల్లో ఐదు శాతం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్లను వికలాంగులకు కేటాయిస్తున్నారని తెలిపారు.

తనకు మూడో సారి పదవి రావడానికి సహకరించి వికలాంగులకు సేవ చేసే భాగ్యం కలిగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు వాసుదేవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మెట్రో రైలు వేళల సమయం పెంపు

- అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సేవలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాంపల్లి నుమాయిష్ ఎగ్జిబిషన్ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలు వేళల సమయాన్ని పొడిగించారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైళ్లను నడపనున్నట్టు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం మార్గాల్లో సమయం పొడిగించారు. అర్ధరాత్రి 12 గంటలకు చివరి మెట్రో రైళ్లు ప్రారంభమై గంట లోపు గమ్యస్థానానికి చేరుకోనున్నాయి. ఈ మార్పులు ఫిబ్రవరి 15 అర్ధరాత్రి వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. అలాగే, నుమాయిష్ రద్దీ దృష్ట్యా గాంధీభవన్ మెట్రో స్టేషన్‌లో టికెట్ బుకింగ్ కౌంటర్ల సంఖ్యను పెంచినట్టు పేర్కొన్నారు. సాధారణంగా ఉన్న నాలుగు కౌంటర్లతోపాటు మరో రెండు కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి పలువురి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు, టీజీవో నేతలు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి, టీజీవో అధ్యక్షులు వి మమత, ఎంపీడీవోల సంఘం ప్రతినిధులతోపాటు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్‌రెడ్డి మంత్రి ఎర్రబెల్లిని కలిసి వారిలో ఉన్నారు. టీజీవోల క్యాలెండర్, డైరీని, ఎంపీడీవోల డైరీని మంత్రులు ఆవిష్కరించారు. ములుగులో మరిన్ని గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేయాలన్న విజ్ఞప్తిని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానంటూ మంత్రి హామీ ఇచ్చారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన గుత్తా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సెక్రెటరీ జనరల్ గుంతకండ్ల దామోదర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఇంద్రసింగ్, ప్రధాన కార్యదర్శి సదానందం, కోశాధికారి రామచంద్రరెడ్డి, నల్లగొండ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ తిప్పర్తి, జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీపీటీయూ డైరీని ఆవిష్కరించిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) డైరీ, క్యాలెండర్‌ను ఆర్థికమంత్రి టి హరీశ్‌రావు మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఎం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్, నాయకులు డి వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీఎంఎస్టీఏ డైరీని ఆవిష్కరించిన మంత్రి హరీశ్‌రావు

తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) డైరీని ఆర్థికమంత్రి టి హరీశ్‌రావు మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు భూతం యాకమల్లు, ప్రధాన కార్యదర్శి కొంతం నగేష్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండితులకు పదోన్నతులు కల్పిస్తాం

- ఆర్‌యూపీపీటీఎస్ నేతలకు మంత్రి హరీశ్‌రావు హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భాషాపండితులకు పదోన్నతులతోపాటే ఇతర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామంటూ ఆర్‌యూపీపీటీఎస్ నేతలకు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని ఆర్‌యూపీపీటీఎస్ అధ్యక్షులు సి జగదీశ్ నేతృత్వంలో కలిశారు. భాషాపండితుల అప్‌గ్రెడేషన్‌కు సంబంధించిన కేసులన్నింటినీ ఒకే బెంచ్‌పైకి తెప్పించి స్టేను వెకేట్ చేయించాలని కోరారు.

అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. పండితులకు పదోన్నతులు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. దీనిపై పై విధంగా మంత్రి హరీశ్‌రావు స్పందించారని పేర్కొన్నారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను కలిశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీటీఎస్ ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, నాయకులు మహవీర్‌సింగ్, గురునాథం, శ్రీరాములు, ప్రవీణ్‌కుమార్, ఇజ్రాయేల్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

డొనేషన్ల దోపిడీకి పాల్పడే కాలేజీలపై చర్యలు తీసుకొండి : కేఎన్‌వీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డొనేషన్ల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కుల నిర్మూలన వేదిక (కేఎన్‌వీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు పాపని నాగరాజు, కార్యదర్శి కోట ఆనంద్, నాయకులు బి నాగేందర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రూ.లక్ష నుంచి రూ.18 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు అదనంగా డొనేషన్లు తీసుకుంటున్నాయని తెలిపారు. మాతృశ్రీ, ఎంవీఎస్ఆర్, శ్రీనిధి, ఎంజీఐటీ, సీబీఐటీ, సీవీఆర్, కేశవ్ మెమోరియల్, వర్ధమాన్, గోకరాజు రంగరాజు, నీయిల్‌గోటి, మల్లారెడ్డి, సీఎంఆర్, ఏసీఈ, గురునానక్, శ్రేయాస్, శ్రీదేవి, సెయింట్ మార్టిన్, మర్రి లక్ష్మారెడ్డి, గీతాంజలి కాలేజీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. ఆ కాలేజీలపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బైరి నరేష్‌తో భేటీ వెనుక రహస్యమేంటి?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌తో సమావేశం కావడం వెనుక రహస్యమేంటని బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. దీనిపై సీఎం కేసీఆర్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేవుళ్లపై దూషణలకు పాల్పడుతున్న వారి వెనక ఎవరున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు బలరాంనాయక్, చెరుకు సుధాకర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

నేడు ఆర్టీసీ ఏసీ స్లీపర్ అద్దె బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నాన్ ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. తొలి విడతగా 4 స్లీపర్, మరో 6 స్లీపర్ కమ్ సీటర్ బస్సులను బుధవారం సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభించనున్నారు. హైదరాబాద్-కాకినాడ, హైదరాబాద్-విజయవాడ మార్గాల్లో ఈ బస్సులు తిరుగుతాయి. హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీ బస్టాప్ దగ్గర బుధవారం సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో చైర్మెన్ ఈ బస్సులను ప్రారంభిస్తారు. స్లీపర్ బస్సుల్లో లోయర్ బెర్తులు 15, అప్పర్ బెర్తులు 15 ఉంటాయి. ప్రతి బెర్త్ వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది. సీటర్ కమ్ స్లీపర్ బస్సుల్లో 15 అప్పర్ బెర్తులతో పాటు లోయర్ లెవల్‌లో 33 సీట్ల సామర్థ్యం ఉంటుంది. ప్రతి బస్సుకు ఎయిర్ సస్పెన్షన్‌తో పాటు వైఫై సదుపాయం ఉంటుంది.